
కడపలో గుబాళిస్తున్న గంజాయి

- యువకులే టార్గెట్
- సిగరెట్ల ద్వారా సేవనం
- ధర తక్కువ.. మద్యం కంటే నాలుగు రెట్లు కిక్కు
- బ్యాచ్‌లుగా యువకులతో విక్రయాలు
- గ్యాంగ్ లీడర్లదే కీలకపాత్ర

సమాజానికి దిక్సూచిగా ఉండాల్సిన యువతరం నిషా నీడలో మునిగి తేలుతోంది. గంజాయి మత్తులో భావి భారత పౌరులు చిత్తవుతున్నారు. మద్యం కంటే నాలుగురెట్లు కిక్కు ఎక్కించే గంజాయి ఊబిలో చిక్కుకుపోతున్నారు. బహిరంగంగానే యువత గంజాయి తాగుతూ మత్తులో తేలియాడుతున్నారు. జిల్లాలో ఇటీవల గంజాయి వినియోగం పెరిగినట్లు తెలుస్తోంది. ప్రధానంగా జిల్లా కేంద్రమైన కడపతో పాటు ప్రొద్దుటూరు, పులివెందుల, రాయచోటి, బద్వేల్, జమ్మలమడుగు, మైదుకూరు ప్రాంతాల్లో అధికంగా వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. కొందరు గ్యాంగ్ లీడర్లే యువత ద్వారా గంజాయి విక్రయాలు సాగిస్తున్నట్టు సమాచారం.

మూడేళ్లలో పోలీసులు నమోదు చేసిన కేసులు, అరెస్టులు



ఆంధ్రజ్యోతి, కడప సిటీ ప్రతినిధి కథనం మధ్యపేజీలలో

విద్యార్థులకూ పరిహారం



ఇదీ.. 'గండికోట' రహస్యం

గండికోట ప్రాజెక్టు పరిహారం అక్రమార్కులు పంచుకోవడానికి ఫలహారంగా మారింది. ఇదేమి రహస్యమో కాని పదో తరగతి విద్యార్థులు, ఇంటర్మీడియట్ విద్యార్థులకూ నిర్వాసితుల కింద పరిహారం దక్కింది. ఇప్పటికే పలు రకాల అక్రమాలు వెలుగుచూసినా గండికోట ముంపు పరిహారంపై అధికారులు తోడే కొద్దీ అవినీతి వెలుగు చూస్తోంది.

ఆంధ్రజ్యోతి, కడప ప్రతినిధి కథనం 6 లో

దశ మారనున్న ఏపీ కార్ల్

పశు సంవర్ధక బయో టెక్నాలజీ ఫార్మా క్లస్టర్ ఏర్పాటు

6 లో

ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలకు ఎంపిక

కడప, వినాయకనగర్ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో ఇటీవల కాంట్రాక్టు ప్రాతిపదికిన స్టాఫ్‌నర్సులు, పారా మెడికల్ ఉద్యోగాలు, డాక్టర్లు ఉద్యోగాల కోసం నోటిఫికేసన్ జారీ చేశామని ఈ నోటిఫికేషన్‌కు సంబంధించి కేవలం ప్రతిభ, రోస్టర్, సీనియారిటీ ఆధారంగానే అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మోక్షశ్వరుడు తెలిపారు. మంగళవారం సాయంత్రం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొత్తం 51 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశామని, దరఖాస్తు గడువు ఈనెల 5వ తేదీతో ముగిసిందని, చాలామంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. గైనకాలజి డాక్టర్ల పోస్టులు రెండు, స్టాఫ్‌నర్సులు 22, సీమాంక్ సెంటర్‌లో 16 స్టాఫ్‌నర్సులు, ఒక వంట మనిషి, ఐదు మంది ల్యాబ్‌టెక్నీషియన్స్, ల్యాబ్ సూపర్‌వైజర్ పోస్టు 1, సెక్యూరిటీ గార్డు ముగ్గురు మొత్తం 51 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. ఈ పోస్టులకు సంబంధించి కేవలం ప్రతిభ ఆధారంగానే ఎంపిక చేస్తామన్నారు. అలాగే రిజర్వేషన్ రోస్టర్‌ను ఖచ్చితంగా పాటించడం జరుగుతుందన్నారు. ఒకవేళ రిజర్వేషన్ అభ్యర్థులు లభించని పక్షంలో ఆ పోస్టును ఇతర అభ్యర్థులతో భర్తీ చేయడం జరగదన్నారు. ఈ పోస్టుల భర్తీకి ఎటువంటి ఇంటర్వ్యూ కాని, రాత పరీక్ష కాని ఉండదన్నారు. కేవలం ఇంటర్మీడియేట్ నర్సింగ్‌లో వచ్చిన మార్కులు ఆధారంగానే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ పోస్టులలో 80 శాతం స్థానికులకు, 20 శాతం నాన్‌లోకల్ అభ్యర్థులతో ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ వైద్యవిధాన పరిషత్ ఆధ్వర్యంలో 28 స్టాఫ్‌నర్సులు, 16 మంది డాక్టర్లను కూడా పై విధానంలోనే ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. డాక్టర్ల ఎంపిక కూడా కేవలం ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఇటీవల 19 డాక్టర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయగా 198 దరఖాస్తులు వచ్చాయని వారందరి దరఖాస్తులు పరిశీలించి ప్రతిభ కలిగిన అభ్యర్థులను కలెక్టర్ ఎంపిక చేయడం జరిగిందన్నారు.


డీఎంహెచ్‌వో డాక్టర్ మోక్షేశ్వరుడు

త్వరలోనే మెరిట్ జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. ఉద్యోగాల భర్తీ సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీలో కలెక్టర్ ఛైర్మన్‌గా, డీఎంహెచ్‌వో, డీసీహెచ్‌ఎ్‌స, రిమ్స్ సూపరింటెండెంట్, జెసీ-2 సభ్యులుగా ఉంటారన్నారు. వీరు అన్ని దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి మార్కుల అధారంగా మెరిట్ జాబితా తయారు చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి అభ్యర్థులు ఎవరూ కూడా దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఒకవేళ దళారులు ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రలోభపెడితే తమకు ఫిర్యాదు చేయాలన్నారు. కాబట్టి నిరుద్యోగ అభ్యర్థులు దళారుల నుంచి జాగ్రత్తగా ఉండాలన్నారు.

ఘనంగా రాహుకాల పూజలు


ప్రత్యేక అలంకరణలో విజయదుర్గాదేవి, పూజలో పాల్గొన్న మహిళలు

కడప, మారుతీనగర్: కడప నగరం బిల్టప్ సమీపంలోని విజయదుర్గాదేవి ఆలయంలో మంగళవారం ఘనంగా రాహుకాల పూజలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకుడు దుర్గాప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయదుర్గాదేవి చల్లని చూపు తమ మీద ఉండాలని, ఆ తల్లికి ఇష్టమైన నిమ్మకాయ దీపాలను రాహుకాల సమయంలో వెలిగిస్తే కోరిన కోరికలు తీరి సంతోషంగా ఉండాలని భక్తులు ఆలయానికి వచ్చి ఉదయం నుంచి ఉపవాసదీక్ష చేస్తూ నిమ్మకాయలతో దీపాలను వెలిగించి ఆ చల్లని తల్లిని పూజించారన్నారు. అమ్మవారికి తెల్లవారుజామున పంచామృతాభిషేకం, విశేష అలంకరణ నిర్వహిస్తారన్నారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి 4.30 గంటల వరకు ఆలయ ప్రధాన అర్చకుడు ఫణి భూషణశర్మ భక్తుల చేత రాహుకాల పూజలు చేయించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 12 వరకు ఆలయంలో విశేషంగా సుమంగళిపూజ నిర్వహిస్తామని దుర్గాప్రసాద్ తెలిపారు.

మెరిట్ ప్రాతిపదికనే ఉద్యోగాలు : కలెక్టర్

కడప, వినాయకనగర్ : జిల్లాలో జరిగే ఏ రకమైన ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ అయినా కేవలం ప్రతిభ, రోస్టర్, సీనియారిటీ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తామని కలెక్టర్ బాబూరావునాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రలోభాలు పెట్టినా వాటిని అభ్యర్థులు నమ్మకూడదన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకే రిక్రూట్‌మెంట్ జరుగుతుందన్నారు. ఆగస్టు 4వ తేదీ వైద్య విధాన పరిషత్ ద్వారా గైకనాలజిస్టు, అనస్థిషియా, స్టాఫ్‌నర్సుల రిక్రూట్‌మెంట్‌లకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ఈ రిక్ర్యూట్‌మెంట్ ప్రభుత్వ నిబంధనలకే భర్తీ చేయడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువత ఎవరి ప్రలోభాలకు లొంగకూడదని, అలాగే ఉద్యోగాలు ఇప్పిస్తామని ప్రలోభాలు పెడితే తమ దృష్టికి కాని, 1100 కాని ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. ఎంపికైన అభ్యర్థుల వివరాలు జిల్లా వెబ్‌సైట్‌లో ఉంచి వాటి అభ్యంతరాలను స్వీకరిస్తామన్నారు. అభ్యంతరాలు పరిశీలించిన తరువాతే నియామక ఉత్తర్వులు జారీ చేస్తామన్నారు. కాబట్టి నిరుద్యోగ యువతీ, యువకులు ప్రలోభాలకు లోను కాకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఒంగోలు ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్‌గా బసవరావు



వేంపల్లె: ఒంగోలు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్‌గా కన్నా బసవరావు నియామకమయ్యారు. ఈనెల 9వ తేదీ బుధవారం ఒంగోలు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరిస్తారని పరిపాలన అధికారి మెహబూబ్ జిలానీ తెలిపారు. ప్రస్తుతం ఒంగోలు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న వెలువర్తి విశ్వనాథరెడ్డిని ఒంగోలు ట్రిపుల్ ఐటీ భవన నిర్మాణాలకు జనరల్ మేనేజర్‌గా నియమించారు. ఈ మేరకు వైస్‌ఛాన్సలర్ ఉత్తర్వులు జారీ చేశారని ఏఓ తెలిపారు.

ట్రిపుల్‌ఐటీలకు మరో 800 సీట్లు

- సీఎం చంద్రబాబు నిర్ణయం
- ఈ విద్యాసంవత్సరంలోనే భర్తీకి చర్యలు

వేంపల్లె : రాష్ట్రంలోని రాజీవ్ నాలెడ్జ్ టెక్నాలజీ యూనివర్శిటీ పరిధిలోని నాలుగు ట్రిపుల్ ఐటీలకు మరో 800 సీట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాజీవ్ టెక్నాలజీ నాలెడ్జి యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ రామచంద్రరాజు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును, మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావును కలిసిన సందర్భంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రతి మండలానికి ఓసీ, బీసీ, ఎస్సీ లేదా ఎస్టీ విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలో సీట్లు దక్కేలా తాజాగా తీసుకున్న నిర్ణయంతో అమలు కానుంది. ఈ విద్యాసంవత్సరంలో ఇప్పటి కే కడప జిల్లా ఇడుపులపాయ, నూజివీడు, శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీల్లో నాలుగు వేల సీట్లు భర్తీ చేయగా మండలంలో ఒక్క సీటు కూడా రాని వాటిని గుర్తించి 250 సీట్లను భర్తీ చేశారు. వీటికి అదనంగా కొత్తగా 800 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఆయా మండలాల్లో ఓసీలో కానీ, బీసీలో కానీ, ఎస్సీ, ఎస్టీ కేటగిరీల్లో సీటు దక్కకపోతే ఆ మండలాలకు ఈ సీట్లను కేటాయిస్తామని ట్రిపుల్‌ఐటీ అధికారులు తెలిపారు. ప్రభుత్వం జీఓను విడుదల చేసిన వెంటనే ఈ విద్యాసంవత్సరంలోనే 800 సీట్లను భర్తీ చేస్తామని అధికారులు పేర్కొన్నారు. ఒక్కసీటు లేదా రెండు సీట్లు దక్కిన మండలాలకే ఎక్కువ సీట్లు లభించే అవకాశం ఉంది.

బెల్టుషాపులపై నిరంతరం నిఘా

నిబంధనలు అతిక్రమిస్తే

కఠిన చర్యలు

శ్రీనివాసచారి, కడప ఎక్సైజ్ సూపరింటెండెంట్



ఇంటర్వ్యూ

కడప, సెవెన్‌రోడ్స్

జిల్లాలో మద్యం బెల్టుషాపుల దాఖలాలు దాదాపు కనుమరుగయ్యాయి. ఎక్కడైనా దొంగచాటుగా నిర్వహిస్తుంటే సమాచారం రాగానే దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నాము. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రత్యేక కమిటీల ద్వారా పర్యవేక్షిస్తూ సిబ్బందితో నిరంతరం నిఘా ఏర్పాటు చేశామని కడప ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసచారి తెలిపారు. ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూ వివరాలు..

ప్రశ్న : బెల్టుషాపులు అక్కడక్కడా కొనసాగుతున్నాయని వస్తున్న ఆరోపణలపై మీ కామెంట్ ?

జవాబు : గతంలో 700 నుంచి 800 వరకు బెల్టుషాపులుండేవి. అయితే ముఖ్యమంత్రి, ఎక్సైజ్ కమిషనర్ స్పష్టమైన ఆదేశాల మేర నిరంతరం దాడులు నిర్వహించి తొలగించాం. తమ శాఖతో పాటు పోలీసు శాఖకు కూడా బాధ్యతలు అప్పజెప్పడంతో పూర్తిగా బెల్టుషాపులు నియంత్రణలోకి వచ్చాయి.

ప్రశ్న: బెల్టుషాపులపై దుకాణ యజమానులు స్పందన ఏమిటి ?

జవాబు: గతంలో కొన్ని దుకాణాల యజమానులే బెల్టుషాపులను నిర్వహించే వారు. అయితే ప్రభుత్వ సూచనలు, ఆదేశాలతో వారు ఆ షాపులను తొలగించుకున్నారు. ఇప్పుడు ఎవరైనా నిర్వహిస్తుంటే దుకాణం యజమానులే సమాచారం ఇస్తున్నారు.

ప్రశ్న: అంటే పూర్తిగా నియంత్రణలోకి వచ్చినట్టేనా ?

జవాబు : దాదాపు నియంత్రణలో ఉంది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్‌లో కడపలో బెల్టుషాపుల నియంత్రణ పట్ల సంతృప్తి వ్యక్తం చేయడమే కాక సిబ్బందికి అభినందనలు కూడా తెలిపారు. ప్రస్తుతం బెల్టుషాపుల నియంత్రణలో కడప జిల్లా మొదటి స్థానంలో ఉంది.

ప్రశ్న: నాటుసారా పరిస్థితి ఏమిటి ?

జవాబు : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నవోదయం పథకం కింద నాటుసారా తయారీ, అమ్మకందారులలో అవగాహన కార్యక్రమాలు మంచి ఫలితాలనిచ్చాయి. అమ్మకం, తయారీ వల్ల ఒనగూరే కష్టాలను తెలుసుకుని వారు ఆ వ్యాపారాన్ని దాదాపు మానుకున్నారు.

ప్రశ్న : బెల్టుషాపులు, నాటుసారాపై ప్రత్యేక చర్యలు ఏమైనా ఉన్నాయా ?

జవాబు : గ్రామ స్థాయిలో వీఆర్‌వో కన్వీనర్‌గా, పంచాయతీ సెక్రటరీ, డ్వాక్రా సభ్యులతో, ఎక్సైజ్ ఎస్ఐ, ఎంపీడీవో, తహసీల్దార్, డ్వాక్రా సభ్యులతో మండల స్థాయిలో, కలెక్టర్, ఎస్పీ, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్‌లతో జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ కమిటీలు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉంటాయి. దీంతో బెల్టుషాపులు, నాటుసారా తయారీ అమ్మకం దాదాపు కనుమరుగయ్యాయి.

అమ్మా.. అమ్మా..! చిన్నారి రోదన

లోకాన్ని వదిలేసిన అమ్మ ● కుటుంబాన్ని కాదన్న నాన్న
అనాథగా మారిన చిన్నారి ● ప్రశ్నార్థకమైన బాలిక జీవితం

చిన్న గాయం తగిలినా అమ్మా అంటూ రోదిస్తాం. అంటే ఆసమయంలో అమ్మ వచ్చి గాయం మాన్పుతుందని కాదు. కాసింత ఊరట మాత్రమే. అయితే అలాంటి తల్లి ఇక రాదు, లోకం విడిచి వెళ్లిందని తెలిస్తే పెద్దలకే కంటనీరు ఒలుకుతాయి. అలాంటిది తల్లి చాటు బిడ్డ పరిస్థితి చెప్పనలవికాదు. ఆలనా పాలనా తల్లే చూసుకునే వయసులో తల్లిని బతికించుకునేందుకు పడిన తపన యజ్ఞమే. తండ్రి కుటుంబాన్ని కాదన్నాడు. తల్లి లోకం విడచి పోయింది. ఆమెకు దహన సంస్కారాలను సైతం చేసిన బిడ్డ పరిస్థితి హృదయవిదారకమే...

కడప, రిమ్స్: ఆలించి...లాలించి.. పెంచిన కన్నతల్లి కాటికి చేరింది. అండగా ఉండాల్సిన తండ్రి కుటుంబాన్ని వదిలివెళ్ళిపోయాడు. 11 ఏళ్ళ బాలిక అనాథగా మారింది. అనారోగ్యంతో ఉన్న తల్లికి ఆఖరి రోజుల్లో అండగా నిలిచింది ఆ చిట్టితల్లి. అభం శుభం తెలియని వయసులో తల్లి క్షేమం కోసం తపించింది. అకస్మాత్తుగా అమ్మ మృతి చెందడంతో దిక్కు తోచని స్థితిలో విల విలలాడింది. అమ్మా.. అమ్మా... అంటూ విలపించింది. ఇక దిక్కెవరూ నేను ఏం చాయాలని పెడుతున్న ఆర్థనాదంతో కళ్ళు చెమ్మగిల్లాయి, తల్లి అంత్యక్రియల కోసం ఆ బాలికకు తమ వంతు సాయంగా చేతులు కలిశాయి. బాలిక భవిష్యత్తు ప్రశ్నగా మిగిలింది. ఆమెకు అండ ఎవరంటూ పలువురు ఆవేదన చెందారు. కడప రిమ్స్ ఆస్పత్రిలో చోటు చేసుకున్న సంఘటన వివరాల్లోకెళితే....

రెండేళ్ల కిందట జీవనోపాధి నిమిత్తం చాకలి తిరుపాలయ్య, వెంకటలక్షుమ్మ కడపకు చేరుకున్నారు. రాజారెడ్డి వీధిలో నివసిస్తూ కులవృత్తితో జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు బాలికలు. ఇటీవల పెద్ద కూతురు అకస్మాత్తుగా కనిపించకుండా పోయింది. చాకలి తిరుపాలయ్య కుటుంబాన్ని వీడి వెళ్ళిపోయాడు. నాటి నుంచి వెంకటలక్షుమ్మ, 11 ఏళ్ల చిన్న కూతురు లావణ్యతో కలిసి పని చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. ఈ క్రమంలో వెంకటలక్షుమ్మకు తీవ్ర అనారోగ్యం ఏర్పడింది. నయం కాని వ్యాధితో ఆస్పత్రి చేరింది. దీంతో చిన్న కూతురు లావణ్య అన్నీ తానై అమ్మకు అండగా నిలిచి రిమ్స్‌లో వైద్య సేవలు అందిస్తూ అమ్మ దగ్గరే ఉంది. దీంతో మూడు రోజులుగా అస్వస్థకు గురైన వెంకటలక్షుమ్మ మంగళవారం రిమ్స్ ప్రాంగణంలో మృతి చెందింది.



తల్లి అంత్యక్రియలు చేస్తున్న కుమార్తె లావణ్య, మేము సైతం సభ్యులు

తల్లి మృతిని తట్టుకోలేక లావణ్య తీవ్రంగా విలపిస్తూ ఆర్థనాధాలతో విలపిస్తున్న ఆ ప్రాంగణ హృదారకమైంది. చూసిన వారి కళ్ళు చమర్చాయి. అంత్యక్రియల కోసం సుమారు రూ. 6 వేలు తోచిన సాయాన్ని అందించారు. ఆ బిడ్డకు దిక్కెవరని పలువురు ఆవేదన చెందారు. అనంతరం మృతదేహాన్ని మార్చురీకి తరలించగా అక్కడి ఫోరెన్సిక్ వైద్య నిపుణులు డాక్టర్ ఆనంద్‌కుమార్ సహకారంతో మేము సైతం ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. రజక అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పలువురు ఆ పాపకు అండగా నిలిచి తగు సహాయం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నుంచే ఏదైనా ప్రొత్సాహం ఉంటే బాలిక జీవితానికి భరోసాగా ఉంటుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

మా వంతు సహకరిస్తాం



వెంకటరమణ నా వద్ద పని చేసే వాడు ఇప్పుడు ఆయన కనబడడం లేదు. లావణ్యకు నావంతు సహాయంగా సంరక్షించగలను మా సంఘం ఆధ్వర్యంలో సంప్రదించి మా వంతు సహకారం అందిస్తాం.

రవికుమార్

అమ్మా.. అమ్మా..



నాన్న మమ్మల్ని వదిలి వెళ్ళిపోయాడు. అక్క ఎక్కడికెళ్లిందో తెలియదు. తెలిసింది అమ్మ ఒక్క టే ఇక నుంచి అమ్మ ఉండదు. ఎలా చేయాలి, ఎలా బతకాలి అమ్మ.... అమ్మ.. ఇంకెలామ్మా....

లావణ్య, మృతురాలి కుమార్తె

ప్రభుత్వం సహకరించాలి



అనాధగామిగిలిన లావణ్యకు ప్రభుత్వం చేయూత నివ్వాలి. బాలిక భవిష్యత్తుకు సహకరిస్తే ఆమె జీవితం బాగుంటుంది. రజక అభివృద్ధి సంఘం తరపున తగిన సహకారం అందించి కృషి చేస్తాం.

వెంటకరమణ, రజక సంఘం అధ్యక్షుడు

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

● మామిడితోట వద్దకు వెళుతూ మృత్యువాత
● సంఘటనా స్థలాన్ని పరిశీలించిన కొండాపురం సీఐ

తొండూరు: తిమ్మాపురంపేట సమీప వ్యవసాయ తోట వద్ద విద్యుదాఘాతానికి గురై కానేపల్లి నాదేండ్ల ప్యారీజాన్ (43) మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పులివెందుల మండలం అచ్చవెల్లి వాసి అలివేలి అనే మహిళా రైతు వేరుశనగ పొలానికి అడవి పందులు రాకుండా ఉండేందుకు విద్యుత్తు తీగలను అమర్చారు. కాగా కానేపల్లి నాదేండ్ల ప్యారీజాన్ కౌలుకు తీసుకున్న మామిడితోట వద్దకు వెళుతుండగా అలివేలి పొలం వద్ద విద్యుత్ తీగలు గుర్తించని ప్యారీజాన్ విద్యుత్తు తీగలు తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కొన్నేళ్లగా ప్యారీజాన్ మామిడి తోటను కౌలుకు తీసుకుని కుటుంబాన్ని పోషించుకునే వాడు. అయితే ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి విషయం తెలియగానే కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటన స్థలం చేరుకుని పరిహారం ఇవ్వాలని ఆందోళన చేశారు. విషయం



మృతిచెందిన ప్యారీజాన్

తెలుసుకున్న కొండాపురం సీఐ చిన్నపెద్దయ్య సంఘటన స్థలాన్ని పరిశీలించారు. విద్యుత్తు ప్రమాదం జరిగిన వివరాలను స్థానికుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్యారీజాన్ భార్య జమీలా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పులివెందుల ఏరియా ఆస్పత్రికి తరలించారని తెలిపారు.

మామ చేతిలో అల్లుడు హతం

సికెదిన్నె: కాల్లుకడిగి కన్యాదానం చేసిన మామే అల్లుడిని హతమార్చిన సంఘటన వేపమాను సత్రంలో చోటు చేసుకుంది. రాత్రి నిద్రిస్తున్న అల్లుడిని సమ్మెటతో తలపైకొట్టి హతమార్చిన విషయం ఉదయానికల్లా చుట్టు ప్రక్క గ్రామాల్లో తెలియడంతో ప్రజలు పెద్ద ఎత్తున గుమిగూడిన ఈ సంఘటన మండలంలో సంచలనం రేపింది. హత్యకు వివాహేతర సంబంధమే కారణమా ? లేక మరేమైనా కారణాలు ఉన్నాయో తదితర కోణాల్లో పోలీసులు విచారిస్తున్నారు. మామ పరమేశ్వరరావు నిద్రిస్తున్న అల్లుడు సాంబయ్య (45)ను సోమవారం రాత్రి మద్యం మత్తులో హతమార్చి పరారయ్యాడు. విషయం తెలుసుకున్న సికెదిన్నె పోలీసులు ఎస్ఐ హేమకుమార్‌తో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఘటన స్థలంలో డీఎస్పీ మాసుమబాషా, సీఐ హేమసుందర్‌రావు, క్లూస్ టీం కూడా ఘటన స్థలాన్ని పరిశీలించింది. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు, భార్య జీవనోపాదికి కువైట్ వెళ్ళింది. మృతుడి కుమారుడు ముత్యంనరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



హత్యా ప్రదేశాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ మాసూమ్‌బాష తదితరులు

వివాహేతర సంబంధమే కారణమా..?

అల్లుడిని చంపేందుకు వివాహేతర సబంధమే కారణమా లేక మరే కారణాలున్నాయో తెలియాల్సిఉంది. సాంబయ్య భార్య జీవనోపాధి నిమిత్తం కువైట్‌కు పోవడంతో సాంబయ్య స్థానికంగా కూలిపని చేసుకుంటూ జీవనం సాగించేవారు. పరమేశ్వరరావు తరచూ మద్యం మత్తులో భార్యను వేధించే వాడని, అల్లుడితో ఎటువంటి గొడవలు లేవని తెలుస్తోంది. అయితే అల్లుడు మరణానికి కారణాలు ఏమై ఉంటాయో తెలియాల్సి ఉంది. నిందితుడు దొరికితే అసలు కారణాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.

190 ఎర్రచందనం దుంగలు పట్టివేత

చందనం విలువ రూ.3కోట్లు ● 8 మంది కూలీలు అరెస్ట్, రిమాండ్

రాజంపేట టౌన్: రాజంపేట ఫారెస్ట్ డివిజన్ పరిధి ఎస్.ఆర్.పాలెం వద్ద ఫారెస్ట్ అధికారులకు ఎనిమిది మంది ఎర్రచందనం కూలీలను అదుపులోకి తీసుకుని సుమారు రూ.3కోట్లు విలువైన 190 ఎర్రచందనం దుంగలు పట్టుకున్నామని రాజంపేట డీఎఫ్ఓ ఖాదర్‌వల్లీ తెలిపారు. మంగళవారం రాజంపేట రైల్వేస్టేషన్ వద్ద గల ఎర్రచందనం గోడోన్‌లో డీఎస్పీ రాజేంద్రతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూలై 30న అందిన సమాచారం మేరకు ఎగ్మోర్ రైల్‌లో వంద మంది తమిళనాడుకు చెందిన కూలీలు రాజంపేట రైల్వేస్టేషన్‌లో దిగి అక్కడి నుంచి అడవిలోకి వెళ్ళారన్నారు. వారిని వెతుక్కుంటూ పారెస్ట్ సిబ్బంది అడవిలో కూంబింగ్ చేశారన్నారు. ఈ నెల 7వ తేదీన ఉదయం 7గంటలకు ఎస్ఆర్ పాలెం నుంచి తుమ్మలబైలు క్రాస్ వద్ద కూలీల అడుగులు కనిపించాయని వివరించారు. అడుగులు జాడను అనుసరించి వెళ్లగా అక్కడ అక్రమ రవాణా చేసేందుకు సిద్ధంగా ఉంచిన ఎర్ర చందనం దుంగల సహా కూలీలు కనిపించారన్నారు. ఆ సమయంలో కూలీలు ఫారెస్ట్ అధి కారులపై రాళ్లతో దాడి చేశారన్నారు. అందులో ఎనిమిది మందిని పట్టుకున్నామన్నారు. కూలీలు, ఆరున్నర టన్నుల విలువైన 190 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. పట్టుబడిన వారిలో ఏడుగురు తమిళ కూలీలు కాగా ఒకరు ఒంటి మిట్ట మండలం చిన్నరాజుపల్లెకు చెందిన జంగాల శివశంకర్‌గా గుర్తించారన్నారు. అయితే ఇంకా సుమారు 60మంది వరకు పరారీలో ఉన్నారన్నారు. వారికోసం గాలిస్తున్నామన్నారు. తమిళనాడుకు చెందిన గోవింద స్వామిమూర్తి, ముత్తు, వెంకటేషన్ అనే మేస్త్రీలు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామన్నారు. కూలీలంతా తమిళనాడు వేలూరు వాసులన్నారు. ఎఫ్ఆర్ఓ రెడ్డిప్రసాద్, సీఐలు మురళీనాయక్, సాయినాద్, డీఆర్ఓలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



ట్రాక్టర్ బోల్తా - యవకుడి మృతి

జమ్మలమడుగు రూరల్: స్థానిక బైపాస్ రోడ్డులో మంగళవారం సాయంత్రం ట్రాక్టర్ బోల్తా పడి అశోక్‌కుమార్ (21) దుర్మరణం చెందాడు. మృతుడు కన్నెలూరు వాసి. సాయంత్రం బైపాస్ రోడ్డులో నడిచి వెళుతుండగా వెనుకవైపు నుంచి వచ్చిన ట్రాక్టర్ ఢీకొనడంతో మృతిచెందాడు. మరో వ్యక్తికి గాయాలయ్యాయి.



మానసిక ఉల్లాసానికి క్రీడలు తోడ్పాటు

రాజంపేట : క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడుతాయని రీజెన్సీ నలందా సీఏవో సబ్బినేని ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం రీజెన్సీ నలందాలో విద్యార్థులకు దశల వారీగా స్కిప్పింగ్ , చెస్ ఆటలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ప్రిన్సిపాల్ కళ్యాణ్‌చక్రవర్తి అధ్వర్యంలో నాయకత్వ లక్షణాలు గల విద్యార్థులను ఎన్నుకున్నారు.



రీజెన్సీ నలందాలో స్కిప్పింగ్ ఆడుతున్న విద్యార్థినులు

పురుగులన్నమే వారికి పరమాన్నం

- కటికనేలే వారికి పరుపు, పాన్పు
- దోమలతో సావాసం..
- ఆరుబయట స్నానాలు, ముక్కుమూసుకొని టాయిలెట్లు..
- కలెక్టర్ స్వయంగా తనిఖీలు నిర్వహించినా మారని హాస్టళ్ల పనితీరు

రాజంపేట

సాక్షాత్తు జిల్లా సర్వోన్నతాధికారి సాంఘిక సంక్షేమ వసతి గృహాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మెమోలు జారీ చేసినా పనితీరులో మార్పు రావాలని పదేపదే హెచ్చరికలు జారీ చేసినా.. ప్రయోజనం లేకుండా ఉంది. ఎంత సేపూ.. పేద పిల్లలు హాస్టళ్ళకు రాకపోతారా.. బియ్యం మిగుల్చుకుందామా.. సరుకులను దాచుకుందామా.. నెల నెలా ఎంత సంపాదించుకుందాం... అన్న ఆశ తప్ప పేద పిల్లల సంక్షేమం గురించి పట్టించుకున్న పాపాన ఒకరిద్దరు వార్డెన్‌లు తప్ప మిగిలిన వారు ఎవ్వరూ లేరు. ప్రభుత్వం ఎంతో మహోన్నత ఆశయంతో పేద, బలహీన, బడుగు వర్గాల పిల్లల కోసం ప్రధానంగా దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న పిల్లల అభ్యున్నతి కోసం వారి ఉన్నత చదువుల కోసం హాస్టళ్ళకు లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నా నిధులు సక్రమంగా పేద పిల్లలకు చేరడం లేదు. ప్రభుత్వ హాస్టళ్ళు అంటే చిన్నచూపుగా ఉంటోంది. ప్రభుత్వం మంజూరు చేస్తున్న చౌకదుకాణ బియ్యాన్ని హాస్టళ్ళకు సరఫరా చేస్తోంది. ఈ బియ్యం వచ్చే సమయంలోనే చెక్కపురుగులు, ముక్కపురుగులు రాజ్యమేలుతుంటాయి. అటువంటి నాసిరకపు బియ్యం అన్నాన్ని పిల్లలకు వడ్డిస్తున్నారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ లోపమే.. అదే విధంగా వారికి నెలానెలా ఇచ్చే కాస్మోటిక్ చార్జీలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదు. ప్రతి హాస్టల్‌లోనూ అసౌకర్యాలు రాజ్యమేలుతున్నా దీన్ని గురించి పట్టించుకునే నాథుడు కరువయ్యారు. ఇటీవల జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడు రైల్వేకోడూరు సాంఘిక సంక్షేమ

ఆంధ్రజ్యోతి విజిట్

హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసమయంలో అక్కడ అందుబాటులో సంబంధిత వార్డెన్ లేరు. సక్రమమ్మైన వసతులు లేవు. స్వయంగా పిల్లలు పడుతున్న అష్టకష్టాల ను చూసి కలెక్టర్ చలించిపోయారు. సంబంధిత వార్డెన్ కు మెమో జారీ చేశారు. పేద పిల్లల పట్ల కనికరం లేక పోతే ఎలా అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. అయినా హాస్టల్ వార్డెన్లలో ఏమాత్రం మార్పు రావడం లేదు. రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో సుమారు 40పైబడి బీసీ, ఎస్సీ, ఎస్టీ బాలికల హాస్టళ్ళు ఉన్నాయి. కొన్ని హాస్టళ్ల మినహా మిగిలిన హాస్టళ్లలో పరిస్థితి దారుణంగా ఉంది. హాస్టళ్లలో ఫ్యాన్‌లు లేవు. దోబీలు రాకపో వడంతో విద్యార్థులే వారు దుస్తులను ఉతుక్కోవాల్సి న పరిస్థితి ఉంది. కనీస సౌకర్యాలు కూడా లేవు. ఇక బాత్రూమ్‌లు చూస్తే ముక్కుమూసుకొని వెళ్ళాల్సిన పరిస్థితి. ఈ విధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, బాలికల హాస్టళ్ళలో ఎక్కడ చూసినా మురికి కంపు కొడుతోంది. కనీస సౌక ర్యాలు లేకపోవడంతో ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హాస్టళ్ళ పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈవిషయ మై రైల్వేకోడూరు, రాజంపేట నియోజకవర్గ కేంద్రాల్లోని సాంఘిక సంక్షేమ హాస్టళ్ళను మంగళవారం ఆంధ్రజ్యోతి విజిట్ చేయగా పలు విషయాలు వెలుగుచూశాయి.





రైల్వేకోడూరు హాస్టల్‌లో నాసిరకంగా ఉన్న నిత్యావసర వస్తువులు

కోడూరు హాస్టల్‌లో దోబీ లేక దుస్తులు ఉతుక్కుంటున్న విద్యార్థులు



రైల్వేకోడూరు హాస్టల్‌లో దెబ్బతిన్న పైకప్పు

రైల్వేకోడూరులో అన్నీ కష్టాలే.. :

రైల్వేకోడూరులోని సాంఘిక సంక్షేమ హాస్టళ్ళను ఆంధ్రజ్యోతి పరిశీలించగా అక్కడ దెబ్బతిన్న ఇంటి పైకప్పు ముందుగా దర్శనమిచ్చింది. అది ఎప్పుడు పడుతుందో తెలియదు. హాస్టల్ మొత్తం అస్తవ్యస్తంగా ఉంది. ఫ్యాన్‌లు లేని గదులు దర్శనమిస్తున్నాయి. పిల్లలే దుస్తులు ఉతుక్కుంటున్నారు. నాసిరకపు విద్యావసర వస్తువులు దర్శనమిచ్చాయి. ఇది ఏమని సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే సరైన సమాధానం ఇచ్చేవారు లేరు. పురుగులను ఎలా పెడుతున్నారని ప్రశ్నిస్తే ప్రభుత్వమే సరఫరా చేస్తోంది మేమేమి చేసేమని చేతులెత్తేస్తున్నారు. విద్యార్థులందరికీ కేవలం ఒకే ఒక్క దుప్పటిని సరఫరా చేశారు. రెండు దుప్పట్లను సరఫరా చేయాల్సి ఉండగా ఇంకా ఒక దుప్పటిని సరఫరా చేయకపోవడంతో నేలపై పడుకున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. నెలకు ఇవ్వాల్సిన 62రూపాయలు కాస్మోటిక్ చార్జీలు సక్రమంగా ఇవ్వడం లేదు. దీనిపై విద్యార్థులు అడిగితే ప్రభుత్వం ఇంకా పంపలేదని చెబుతున్నారు.

రాజంపేటలో కిటికీలు లేని హాస్టళ్లు..



రాజంపేట బీసీ హాస్టల్‌కు తలుపులు లేని కిటికీలకు కప్పిన గుడ్డ



రైల్వేకోడూరు హాస్టల్‌లో ఫ్యాన్ తీసివేసిన దృశ్యం



రైల్వేకోడూరు హాస్టల్‌లో అస్తవ్యస్తంగా సెల్ఫ్‌లు

రాజంపేట ప్రాంతంలోని బీసీ హాస్టల్‌ను పరిశీలించగా విద్యార్థులు ఆరుబయటే స్నానాలు చేస్తున్నారు. తలుపుల్లేని కిటికీలు దర్శనమిచ్చాయి. ఇదేమని అడిగితే నోరు మెదిపే వారు లేరు. కిటికీలకు తలుపులు లేకపోవడం వల్ల రాత్రిళ్ళు దోమలు గదుల్లోకి విజృంభిస్తుండడంతో విద్యార్థులు వ్యాధుల బారిన పడుతున్నారు. ఇక్కడ కూడా కాస్మోటిక్ చార్జీలు ఇవ్వలేదు. విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేవు. అందరూ నేలపై పడుకోవాల్సిన పరిస్థితి ఉంది. విద్యార్థులకు ప్రైవేటు హాస్టళ్ళలో మాదిరి ఇనుప మంచాలు సరఫరా చేస్తే వారికి సౌకర్యంగా ఉంటుందని విద్యార్థులు తెలుపుతున్నారు.

అన్నమయ్య జన్మస్థలి తాళ్ళపాకలో అదే పరిస్థితి..

అన్నమయ్య జన్మస్థలి తాళ్ళపాకలో హాస్టల్‌లో వార్డెన్‌లపై విమర్శలు వస్తున్నాయి. ఇక్కడ చిన్న బీసీ హాస్టల్‌లో వార్డెన్ తీరు సక్రమంగా లేదని, అతడి వ్యవహారంపై విచారణ చేయాలని పలువురు ఫిర్యాదు చేస్తున్నారు. స్థానికంగా వార్డెన్ ఉండటం లేదని, విద్యార్థులు కడుపుకొట్టే రీతిలో ప్రవరిస్తున్నాడని ఆరోపణలు చేస్తున్నారు.

వార్డెన్ ఏమంటున్నారంటే..

ఈ విషయమ్మై రాజంపేట బీసీ హాస్టల్ వార్డెన్ అన్వర్ బాషాను వివరణ కోరగా ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎంతో ఖర్చు చేస్తోందని, వాటిని విద్యార్థులకు సక్రమంగా అందిస్తున్నామన్నారు. వారికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా నెలసరి కాస్మోటిక్ చార్జీలను అందజేస్తున్నా మన్నారు. నోటుపుస్తకాలను, ప్లేట్లను, గ్లాసులను ప్రభుత్వం సరఫరా చేసిందన్నారు. గోడోన్‌ల నుంచి తాము ప్రభుత్వం సరఫరా చేసే బియ్యాన్ని తీసుకొచ్చి భోజనం అందిస్తున్నామన్నారు.



- అన్వర్‌బాషా, వార్డెన్



రాజంపేట బీసీ హాస్టల్‌లో ఆరుబయటే స్నానం చేస్తున్న విద్యార్థులు

పాఠశాలలు మానవ అభివృద్ధి కేంద్రాలు



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు



ఏఎల్ఏను ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్



పాఠశాలలో నమూనాలను పరిశీలిస్తున్న కలెక్టర్

చిట్వేలి : పాఠశాలలు మానవ అభివృద్ధి కేంద్రాలుగా విరాజిల్లాలని జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు పేర్కొన్నారు. చిట్వేలి మండలం కెవీఆర్‌ఆర్‌పురం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఆనందలహరి అభ్యసన కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఆదర్శనీయమైందన్నారు. ఉపాధ్యాయులు, డాక్టర్లు, రాజకీయాలకు అతీతంగా సేవాభావంతో బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించాల న్నారు. విధి నిర్వహణలో ఉపాధ్యాయులు నిర్లక్ష్య ధోరణి వలన ప్రైవేటు పాఠశాలల పట్ల ఆకర్షితులవుతున్నారన్నారు. రిషివేలి ఇన్స్టిట్యూట్ వారు రూపొందించి రివర్‌టైడ్ బోధనా పద్ధతి ఆనందలహరి అభ్యసన కార్య క్రమాన్ని పాఠశాలలో ప్రవేశపెట్టాలని ప్రభు త్వం నిర్ణయించిందన్నారు. అనంతరం పాఠ శాల ఆవరణలో మొక్కలు నాటిన కలెక్టర్ మూనాలను పరిశీలించారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవికుమార్‌రాజును సన్మానించారు. మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్‌రాయులు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రాథమిక పాఠశాలలే పునాదులన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం రూ.25వేల కోట్లు కేటాయించి పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పిస్తున్నదన్నారు. పాఠశాలలో ఆటస్థలం కేటాయించాలని బత్యాలతో పాటు గ్రామ సర్పంచ్ నరసింహులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అందుకు స్పందించిన కలెక్టర్ రూ.5లక్షల నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఈవో శైలజ, డైట్ లెక్చరర్ రాజేంద్రప్రసాద్, మండల ఇన్‌చార్జి ఎంపీపీ కట్టా గుండయ్యానాయుడు, ఏఎల్ఏ కోర్ టీం సభ్యులు విజయకుమార్, రచన, మాస్టర్ కోచ్‌లు వేణుగోపాల్; అయ్యవారప్ప, మనోహరరెడ్డి, అశోక్‌కుమార్, ఎంపీడీవో మస్తాన్ వల్లీ, తహశీల్దార్ పార్వతి, చిట్వేలి, రాజంపేట, కోడూరు, ఓబులవారిపల్లె, పెనగలూరు ఎంఈవోలు జయవేలు, చంగల్‌రెడ్డి, రామయ్య, పద్మజ, శ్రీనివాసులు, నారాయణ,మండల టీడీపీ అధ్యక్షుడు కె.కె.చౌదరి, ఎంపీటీసీ స్పందన, మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భక్తసంజీవరాయుడికి శ్రావణమాస పూజలు



ఒంటిమిట్టలో భక్తసంజీవరాయుడికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ఒంటిమిట్ట : ఒంటిమిట్ట కోదండరామాలయ క్షేత్ర పాలకుడిగా కొలువు దీరి ఉన్న భక్తసంజీవరాయుడికి మూడవ శ్రావణ మంగళవారాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పాలు, పెరుగు, పసుపు గంధం, తేనె, కొబ్బరినీరు, సుగంధ పరిమళ ద్రవ్యాలు కలిపిన జలంతో అభిషేకించారు. అనంతరం నూతన వస్త్రం, పుష్పమాలలు, వడమాలలతో అలంకరించి నైవేద్యం సమర్పించారు. సహస్ర నామార్చనలు, ఆకుపూజలు, మహామంగళహారతి ఇచ్చారు. అనంతరం భక్తులు, యాత్రికులు తరలి వచ్చిస్వామి వారిని దర్శించుకున్నారు.

అర్హులైన పేదలకు పక్కాగృహాలు

ఒంటిమిట్ట : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఆవాజ్‌యోజన పథకం ద్వారా దరఖాస్తులు చేసుకున్న అర్హులైన వారందరికీ పక్కాగృహాలు మంజూరు చేస్తామని ఎంపీడీవో వెంకటప్రసాద్ తెలిపారు. మండలంలోని మంటపంపల్లె చింతరాజుపల్లె, కోనరాజుపల్లె పంచాయతీల్లో మంగళవారం సర్పంచ్‌లు నారాయణ, వెంకటయ్య, సుభాన్‌ల ఆధ్వర్యంలో హౌసింగ్ గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో నిర్వహించిన సాధికారిత సర్వేలో గృహాలు లేని పేదలను గుర్తించడం జరిగిందన్నారు. గృహనిర్మాణ శాఖ డీఈ రమణరాజు మాట్లాడు తూ అర్హులైన లబ్ధిదారులందరికీ న్యాయం చేస్తామన్నారు. ఒంటిమిట్ట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గడ్డం జనార్ధన్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు బొడ్డే సుబ్బానాయుడు, కరిమల బాషా, పంచాయతీ కార్యదర్శి రమణారెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

సినిమా గైడ్

రాజంపేట

సమద్ :నిన్నుకోరి
సుదర్శన్ :శమంతకమణి
పీవై : ఫిదా
బీఎస్: దండుపాళ్యం
ఎన్ఎస్ఆర్: డిజె (దువ్వాడ జగన్నాధమ్)

ఏపీఎండీసీని సందర్శించిన కలెక్టర్



ఏపీఎండీసీ జీఎం కేధార్‌నాద్‌రెడ్డితో మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు

ఓబులవారిపల్లె : చిట్వేలిలో అధికారిక కార్యక్రమం అనంతరం మంగంపేట ఆంధ్ర ప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థను మంగళవారం కలెక్టర్ బాబూరావునాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా మంగంపేట ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ అతిథి గృహంలో ఏపీఎండీసీ మంగం పేట శాఖ జనరల్ మేనేజర్ కేధార్‌నాద్ రెడ్డితో బెరైటీస్ ఖనిజం భూగర్భంలో ఎంత నిల్వలు ఉండవచ్చు, డేటా ప్రకారం ఎంత ఖనిజం తవ్వారు తదితర అంశాలపై కలెక్టర్‌అడిగితెలు సుక్నురు. రికార్డుల ఆధారంగా ఎం త బెరై టీస్ ఖనిజం ఉత్పత్తి చేసింది ఇంకా ఎంత నిల్వలు ఉండవచ్చున్న వివరాలు జీఎం కలెక్టర్‌కు వివరించారు. బెరైటీస్ ఖనిజం ప్రధాన ఉపయోగాలను ఆయన తెలియజే శారు. కాగా పర్యావరణ ప్రభావిత అంచ నాలపై మంగంపేట అడ్మినిస్టేటివ్ కాలేజీ ఆఫ్ ఇండియా వారు చేసిన సర్వేపై జీఎం కలెక్టర్‌కు వివరించగా హైదరాబాద్‌తో పాటు చైనాలో నిర్వహించిన సెమివార్‌కు రెవెన్యూ శాఖకు ఆహ్వానం ఉంటే బాగుండని జిల్లా కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

అడ్మినిస్టేటివ్ కాలేజ్ ఆప్ ఇండియా వారు మంగంపేటలో పర్యావరణ ప్రభావిత అంచనాలపై రెండు వారాల పాటు చేసిన సర్వేపై కలెక్టర్ బా బురావునాయుడు ప్రస్తావించారు. ఇందుకు సమాధానంగా వాటిపై జరిగిన సెమినార్ల గురించి ఏపీఎండీసీ జీఎం వివరించారు. అనంతరం ఎప్పుడైనా భవిష్యత్తులో సంబంధిత సెమీనార్ జరిగితే రెవెన్యూ భూసేకరణ వారికి అధికారిక సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఏపీఎండీసీ సర్వే డిప్యూటీ మేనేజర్ బెనర్జీ, చిట్వేలి తహశీల్దార్ వీఆర్వోలు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట కోదండపాణికి ప్రత్యేక పూజలు



కోదండపాణి కోవెలలో దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

ఒంటిమిట్ట : ఏకశిలా నగిరి ఒంటిమిట్టలోని కోదండపాణికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రగ్రహణం కారణంగా సోమవారం సాయంత్రం 4గంటల నుంచి ఆలయాన్ని మూసివేసి మంగళవారం ఉదయం 5గంటలకు తెరిచారు. ప్రధాన అర్చకులు వీణారాఘవాచార్యులు, అర్చకులు శ్రావన్‌కుమార్, పవన్, మనోజ్‌ల బృందం కోవెలలోని ముఖమండపం, రంగ మండపం ప్రాకారంలో శుద్ధి సంప్రోక్షణ చేశారు. అనంతరం ఏకశిలపై వెలసిన శ్రీ సీతారామలక్ష్మణ సమేత మూల వరులకు అభిషేకాలు చేసి నూతన పట్టువస్త్రాలు, పుష్పమాలలు, ఆభరణాలతో ప్రత్యేక అలంకరణలు చేశారు. నైవేద్యం సమర్పించి విష్ణు సహస్ర నామార్చనలు, ఆదిత్యహృదయం, స్త్రీసూక్తం, పురుషసూక్తం, హనుమాన్ చాలీసాపారాయణంతో వేదోక్తంగా పూజలు నిర్వహించి ఉదయం 8.30గంటల నుంచి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు.



ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న కోదండపాణి

విద్యార్థులకూ పరిహారం

- విచారణలో వెలుగుచూస్తున్న అక్రమాల పుట్ట
- 7 వేల కేసులపై క్షుణ్ణంగా పరిశీలన
- అక్రమ పరిహారం బ్యాంకుల్లో తిరిగి జమ
- ఆర్డీవో కార్యాలయంలో రికార్డులు మాయం
- ఒక తహసీల్దార్‌తో స్టేట్‌మెంట్ రికార్డు

కడప, ఆంధ్రజ్యోతి

గండికోట ప్రాజెక్టు పరిహారం పంపిణీపై విచారణలో విస్తుపోయే వాస్తవాలు వెల్లవడవుతున్నాయి. విద్యార్థుల పేర్లతో కూడా పరిహారం పంపిణీ చేసినట్టు బయటపడుతోంది. టెన్త్, ఇంటర్మీడియట్ చదువుతున్న స్థానికులు కాని వారికి కూడా పరిహారం పంపిణీ అయినట్టు తెలుస్తోంది. బాధితులుకాని వారికి, గ్రామంలో ఉన్న వారి బంధువులకు సైతం గండికోట పరిహారాన్ని పంపిణీ చేసిన తీరులో విద్యార్థులకు కూడా తప్పుడు సర్టిఫికెట్లతో పరిహారం పంపిణీ చేసిన దానిపై అధికారులు నిర్దిష్టమైన ఆధారాలను వెలికి తీశారు. తాడిపత్రి, కొండాపురం, ప్రొద్దుటూరు, ముద్దనూరు ప్రాంతాల్లో ప్రైవేట్ పాఠశాలల్లో నుంచి వయస్సు ధ్రువీకరణ కోసం పత్రాలు పొంది పరిహారం పంపిణీ చేసిన తీరుపైన అటు విద్యాశాఖ ద్వారా కూడా విచారణ చేపిస్తున్నారు. సుమారు 7 వేల పరిహారం కేసులకు సంబంధించి ఒక్కొక్కటిగా జేసీ-2 శివారెడ్డి నేతృత్వంలోని బృందం గత నాలుగైదు రోజులుగా క్షుణ్ణంగా పరిశీలిస్తోంది. ఈ పరిశీలనలో పలు రకాల అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. పది కోట్లకు పైగానే పరిహారం పక్కదారిన పడినట్లు తెలుస్తోంది. అయితే ఏమేరకు పరిహారం అక్రమార్కులకు చేరిందనేది కూడా లెక్క కట్టే పనిలో అధికారులున్నారు. పరిహారంలో అవకతవకలపై ఆడిట్, బ్యాంకు, విద్యాశాఖల అధికారులు కూడా విచారణలో పాల్గొన్నారు. ఏ బ్యాంకుల్లో ఎవరెవరి పేరుతో ఎంత మొత్తం జమ చేసింది. వారికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలున్నాయా, అవి నిజమైనవేనా, పుట్టిన తేదీలు ఎక్కడి నుంచి తీసుకొచ్చారు తదితరాలపై విచారణ సాగుతోంది. గండికోట పరిహారంలో సరైన వివరాలు ఇవ్వకుండా అక్రమాలకు కారకుడయ్యాడన్న కారణంగా గత ఆర్డీవో వినాయకాన్ని ప్రభుత్వానికి సరెండర్ చేసిన విషయం విదితమే. అయితే ఆయన బాటలో నడిచిన కొందరు ఎంఆర్‌వోలు కూడా అక్రమాల్లో కొంత పాపం పంచుకున్నట్లు ఉన్నతాధికారులకు దృష్టికి వచ్చినట్లు సమాచారం. ఇలాంటి అనుమానాలతో ఒక తహసీల్దార్‌తో స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. మొత్తం విచారణలో 9 మంది డిప్యూటీ కలెక్టర్‌లు కూడా విచారణ సాగిస్తున్నారు.

పరిహారం వెనక్కి..

అక్రమంగా పరిహారం పొందడం, అవినీతికి పాల్పడడంపై కలెక్టర్ సీరియస్ కావడం, జేసీ-2 విచారణలో నిజాలు నిగ్గుతేలుతుండడంతో కంగుతిన్న కొందరు అక్రమంగా పొందిన పరిహారాన్ని బ్యాంకుల్లో తిరిగి జమ చేస్తున్నారు. ఇప్పటి వరకు పది పరిహారం కేసులకు సంబంధించి రూ. 67.50 లక్షలు తిరిగి ఖాతాలో చేరినట్లు విచారణలో వెలుగు చూసినట్లు సమాచారం. ఇలాంటి వాటిపై కూడా అధికారులు నిఘా ఉంచారు. మరికొద్దిరోజుల్లో పరిహారం పంపిణీలో అవినీతిపై విచారణ పూర్తి కానుంది. ఈ విచారణ తర్వాత ఎందరిపై వేటు పడుతుందో వేచి చూడాలి.

ఆర్డీవో ఆఫీసులో రికార్డులు మాయం

గండికోట పరిహారం పంపిణీలో అక్రమాలు వెలుగుచూడకుండా ఉండేందుకు, అవినీతి విశృంఖలం చేసేందుకు అధికారులు ముందే పన్నాగం పన్నారు. ఆర్డీవో ఆఫీసులో ఇందుకు సంబంధించిన రికార్డులే కనబడకుండా చేసినట్లు అధికారుల దృష్టికి వచ్చింది. రికార్డులు కనిపించకుండా పోవడం అధికారుల తప్పిదమే కాబట్టి ఆ దిశగా కూడా కలెక్టర్ చర్యలు చేపట్టేందుకు దృష్టి సారించారు. రికార్డులు మాయంతో పాటు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించడం, వాటి ద్వారా పరిహారం పొందడం లాంటి అక్రమాలపై మరింత కఠినంగా చర్యలు తీసుకోనున్నారు.

దశ మారనున్న ఏపీకార్ల్

- పశుసంవర్ధక బయో టెక్నాలజీ ఫార్మా క్లస్టర్ ఏర్పాటు
- కార్నెల్, జేఎన్‌టీయూతో అనుసంధానం



కడప, ఆంధ్రజ్యోతి

పులివెందుల వద్ద ఉన్న ఏపీకార్ల్ దశ మారనుంది. చాలాకాలంగా పూర్తిస్థాయి పరిశోధనలకు నోచుకోని ఈ సంస్థకు మహర్దశ పట్టనుంది. ఇక్కడ దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన పశుసంవర్ధక బయోటెక్నాలజీ, లైవ్‌స్టాక్ ఫార్మా క్లస్టర్ ఏర్పాటు కానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నతాధికారులకు దీని ఏర్పాటుపై ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఏపీకార్ల్ పూర్తిస్థాయి ఉపయోగంలో తీసుకురావాలని ఇటీవల జరిగిన కలెక్టర్‌ల సమావేశంలో కడప కలెక్టర్ బాబూరావు నాయుడు దీనిపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ముఖ్యమంత్రి బయోక్లస్టర్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్రంలో ఏర్పాటు కానున్న బయో క్లస్టర్‌లలో పులివెందుల ఏపీకార్ల్‌లో ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. జాతీయ స్థాయి ప్రమాణాలు కలిగిన ఇండియాలోనే మొదటిదిగా పులివెందులలో ఈ క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నారు. అమెరికాలోని కార్నెల్ యూనివర్సిటీతో పాటు మన దేశంలోని జేఎన్‌టీయూ యూనివర్సిటీ అనుసంధానంతో ఈ బయో పశుసంవర్ధక ఫార్మా క్లస్టర్‌ను ఏర్పాటు చేయనున్నారు. భారత్‌ను బయో ఆర్థికమండలిగా తీర్చిదిద్దే క్రమంలో ఇలాంటి క్లస్టర్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుంది. పులివెందుల వద్ద 650 ఎకరాల్లో ఏర్పాటు అయిన ఏపీకార్ల్‌లో 200 ఎకరాల్లో ఇప్పటికే భవనాలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. మిగిలిన విస్తీర్ణంలో కూడా 80 శాతం అభివృద్ధి పరిచారు. మరో వంద కోట్లు అయితే వీటి పూర్తిస్థాయి అభివృద్ధితో పాటు పరిశోధనల కోసం ఇంకా అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుంది. ఇది పూర్తిస్థాయిలో వినియోగంలోకి వస్తే 15 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయి. బెంగుళూరుకు ఏపీకార్ల్ దగ్గరగా ఉండడం మౌలిక సదుపాయాల ఏర్పాటుకు అనుకూలంగా ఉండడంతో ఇక్కడ భారత్‌లోనే మొదటి లైవ్‌స్టాక్ క్లస్టర్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్లస్టర్‌లో అంతర్జాతీయ ప్రమాణాలు గల పలు రకాల ల్యాబ్‌లు కూడా ఏర్పాటు చేస్తారు. ఇందుకు అవసరమైన మరికొన్ని కార్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. ప్రతిష్ఠాత్మకమైన జాతీయ స్థాయిలో మొదటిదిగా ఏర్పాటు చేయనున్న బయోపశుసంవర్ధక, జంతు బయోటెక్నాలజీ లైవ్‌స్టాక్ ఫార్మా క్లస్టర్ ఏర్పాటు అయితే ఏపీకార్ల్ దశ తిరిగినట్లే.



మీ పార్టీకే ఓటేశాం..సాక్ష్యంగా ఒక సెల్ఫీ కూడా తీసుకుంటాం సార్!

అభివృద్ధిని అడ్డుకుంటున్న ఎమ్మెల్యే

ఆకేపాటి శ్రీనివాసులరెడ్డి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి

రాజంపేట రూరల్

రాజంపేట ఎమ్మెల్యే అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకేపాటి శ్రీనివాసులరెడ్డి అన్నారు. మంగళవారం రాజంపేట ఎంపీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆకేపాడు క్రాస్ వద్ద నుంచి నారంరాజుపల్లె వరకు రోడ్డు టెండర్ మూడు నెలల కిందట జరిగిందని, అయితే టెండర్‌ను ఓపెన్ చేయకుండా ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారన్నారు. ఒక కాంట్రాక్టర్ కోర్టుకు వెళ్ళి ఆర్డర్ తీసుకొని వచ్చినప్పటికీ ఇరిగేషన్ శాఖాధికారులు పనులు మొదలు పెట్ట లేదన్నారు. 5కిలోమీటర్ల దూరం ఉన్న 4.90 కోట్లతో టెండర్ ఉందని, అయితే ఇరిగేషన్ శాఖాధికారులపై ఎమ్మెల్యే పెత్తనం చలాయించి అడ్డుకుంటున్నారని, ఇలా చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఐదు రోజుల్లోగా పనులు మొదలు పెట్టకపోతే ఇరిగేషన్ శాఖ ఎస్‌సి కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని ఆయన అన్నారు. కడప ఎస్‌సి కలిసి సమస్యను పరిష్కరించాలని తెలిపామన్నారు. ఒక అభివృద్ధి పని చేయకుండా ఎమ్మెల్యే ఉన్నాడని, అభివృద్ధి జరుగుతుంటే చూసి ఓర్వలేక అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. రోడ్డు బాగైతే 22 గ్రామాలకు మేలు జరుగుతుందన్నారు. గతంలో కలెక్టర్ వెనుకబడిన ప్రాంతాల గ్రౌండ్ కింద నిధులను తెచ్చి ఈ టెండర్‌ను పిలవడం జరిగిందని, అయితే హైకోర్టు టెండర్‌ను ఓపెన్ చేయండి అని 10రోజుల కిందట చెప్పినా ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, ఎమ్మెల్యే అడ్డుకోవడంపై ధర్నా చేస్తామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నందలూరు వైసీపీ అధ్యక్షులు సిద్దవరం గోపిరెడ్డి, వైసీపీ నాయకులు నాగాహరిప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ రాష్ట్రసంయుక్త కార్యదర్శి ఆకేపాటి శ్రీనివాసులరెడ్డి

శ్రీ కృష్ణాలయంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

కమలాపురం రూరల్

స్థానిక రైల్వేగేటు సమీపంలో వెలసిన శ్రీరాధాక్రిష్ణ మందిరంలో ఈ నెల 15న జరుగనున్న శ్రీక్రిష్ణ జయంతిని పురస్కరించుకుని జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ ఈ నెల 12, 13, 15న ఈ పోటీలు నిర్వహిస్తామని విజేతలకు 15న క్రిష్ణ జయంతి సందర్భంగా బహుమతులు ప్రధానం చేస్తామన్నారు. ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు రూ. 6 వేలు, 4 వేలు, 2 వేల రూపాయలను అందజేస్తామని ఆసక్తి గల కబడ్డీ పోటీ దారులు 11న సాయంత్రం 5 గంటల లోపు పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.

పనితీరు మెరుగుపరచుకోవాలి

చెన్నూరు

డీఆర్‌డీఏ పరిధిలో పని చేసే ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని, అలా కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని డీఆర్‌డీఏ ఏపీడీ నాగరాజు హెచ్చరించారు. మంగళవారం ఆయన మండలంలో పర్యటనలో సమాఖ్య భవనంలో ఎంఎస్ అధ్యక్షురాలు సోమసుభాషిణి అధ్యక్షతన అధికారులు, గ్రామ సమైక్య లీడర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జీలకు రుణాలు ఇప్పించడంలోను రికవరీలో ప్రభుత్వ పథకాల అమలులో ఆశించిన ఫలితాలు సాధించడం లేదని నిర్లక్ష్యంతో వెనుకబడితే ఉపేక్షించబోమన్నారు. ఈ సమావేశంలో ఏసీ రఘునాథ్ రెడ్డి, ఏపీఎం ఐబావెంకటరామరాజు, చంద్రకళ, వెంకటరాధిక, ఎంఎస్ ప్రతినిధులు, జి.సుభాషిణి, శివకుమారి, సుమలత, సీసీలు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలపల్లె రేంజర్‌గా హేమచంద్ బాధ్యతల స్వీకరణ

రైల్వేకోడూరు రూరల్

బాలపల్లె రేంజర్‌గా ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాసులురెడ్డి సెలవుపై వెళ్ళడంతో తిరుపతి టాస్క్‌ఫోర్స్ యాంటీ పోచ్ రేంజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న కేఎల్.హేమచంద్‌ను బాలపల్లె రేంజ్‌కు బదిలీ చేశారు. మంగళవారం సెలవుపై వెళుతున్న శ్రీనివాసులరెడ్డి నుంచి హేమచంద్ బాధ్యతలు స్వీకరించారు. తాను 2012లో బాలపల్లె రేంజరుగా పనిచేసినట్టు తెలిపారు. ఎర్రచందనం అక్రమరవాణాను ఆరికట్టేందుక చర్యలు చేపడుతున్నట్టు, ఎవరైనా అడవుల్లో ప్రవేశించి ఎర్రచందనం చెట్లను నరికితే చర్యలు తప్పవని తెలిపారు.

రాష్ట్రంలో ప్రథమ స్థానంలో కడప

● లక్ష్యానికి మించి అదనంగా రూ.8.33 కోట్లు వసూలు ● డీటీసీ బసిరెడ్డి వెల్లడి

ప్రొద్దుటూరు క్రైం : రవాణా శాఖ త్రైమాసిక పన్నుల వసూలులో కడప జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ బసిరెడ్డి తెలిపారు. నిర్దేశించిన లక్ష్యానికి మించి రూ.8.33 కోట్లు అదనంగా పన్నుల రూపంలో వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రొద్దుటూరు ప్రాంతీయ రవాణా కార్యాలయానికి మంగళవారం సాయంత్రం వచ్చిన డీటీసీ తొలుత ఇక్కడి అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం డీటీసీ సహా ఇద్దరు ఆర్టీవోలు, 12 మంది ఎంవీఐలు ఉన్నారన్నారు. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ లక్ష్యసాధనలో ముందున్నామన్నారు. టార్గెట్ రూ.16.47 కోట్లు కాగా వసూలు రూ.18.70 కోట్లు అని, జీవితపన్నులో లక్ష్యం రూ.20.80 కోట్లు కాగా వసూలు రూ.22.99 కోట్లు, ఫీజులో లక్ష్యం రూ.5.61 కోట్లు అయితే వసూలు అయింది రూ.9.99 కోట్లు, సర్వీసు ట్యాక్స్ లక్ష్యం రూ.1.78 కోట్లు కాగా వసూలు రూ.2.03 కోట్లు, తనిఖీలో లక్ష్యం రూ.3.96 కోట్లు కాగా వసూలు రూ.3.24 కోట్లు చేశామని తెలిపారు. త్రైమాసిక పన్నుల్లో మొత్తంగా లక్ష్యం రూ.48.63 కోట్లు ఉండగా, సాధించినది రూ.56.96 కోట్లు అని అదనంగా రూ.8.33 కోట్లు వసూలైందని, 117.13 శాతం సాధించి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచినట్లు డీటీసీ తెలిపారు. ఇదంతా తమ సిబ్బంది సమిష్టి కృషితో జరిగిందని ఆయన చెప్పారు.

రోడ్డు భద్రతకు ప్రాధాన్యం : జిల్లా రహదారుల్లో నేషనల్ హైవే ఏఏ ఒకటి, నేషనల్ హైవేలు 5,



విలేకరులతో మాట్లాడుతున్న డీటీసీ బసిరెడ్డి

స్టేట్ హైవేలు 7 మొత్తంగా 13 హైవేలు ఉన్నాయని, ఇందులో ప్రమాదాల నివారణ కోసం 13 ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసినట్లు డీటీసీ బసిరెడ్డి తెలిపారు. ఇక్కడ రోడ్డు ప్రమాదాల నివారణ దిశగా ప్రమాదకర ప్రదేశాలు, మలుపులు, డేంజర్ జోన్‌లను గుర్తిస్తూ సర్వే చేసి, ప్రమాదాల నివారణ చర్యల నిమిత్తం రూ.7.74 కోట్లతో ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. 2016లో 796 ప్రమాదాలు జరిగితే అందులో 326 మంది మృతి చెందగా, 1192 మంది గాయపడ్డారని, అదే 2017 విషయానికి వస్తే 760 ప్రమాదాలు జరిగాయని, అందులో 342 మంది మరణించగా, 1029 మంది గాయపడ్డారన్నారు.

ముమ్మరంగా తనిఖీలు : రోడ్డు భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ తమ శాఖ పరిధిలో ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపడుతున్నట్లు డీటీసీ తెలిపారు. మూడునెలల కాలంలోనే 9524 కేసులు పెట్టామని చెప్పారు. అందులో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 605, లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన కేసులు 1508, రాంగ్‌డ్రైవ్ 146, అతివేగం 377, సీట్‌బెల్ట్ ధరించని కేసులు 1363, రిఫ్లెక్టర్ లేనివి 2105 కేసులు, 8 గంటలకు మించి డ్రైవింగ్ కేసులు 82, హెల్మెట్ కేసులు 1489, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ కేసులు 111, ఓవర్‌లోడ్ కేసులు 334, లారీల్లో ప్రయాణికుల ఉన్న కేసులు 332 ఉన్నాయని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జరిమానా రూపంలో రూ.9.5 లక్షలు, డ్రైవింగ్ లైసెన్స్ లేని కేసులో రూ.8.34 లక్షలు జరిమానా వసూలు చేసినట్లు చెప్పారు. పన్నుల రాబడి, వాహనాల తనిఖీలో రాష్ట్రంలో కడప జిల్లా రవాణా శాఖకు ప్రత్యేక గుర్తింపు తెచ్చామన్నారు.

ఎల్‌ఎల్‌ఆర్ మంజూరులో : డ్రైవింగ్ లైసెన్స్ ఎల్‌ఎల్‌ఆర్ మంజూరులో తమ అధికారులు కచ్చితంగా వ్యవహరిస్తున్నారని డీటీసీ తెలిపారు. గడిచిన నాలుగు నెలల్లో 23,948 మంది జిల్లా వ్యాప్తంగా ఎల్‌ఎల్‌ఆర్‌కు దరఖాస్తు చేసుకోగా, ఇందులో 12,150 మంది పాస్ అయ్యారని, 10,909 మంది ఫెయిల్ అయినట్లు తెలిపారు. సిబ్బంది కొరత సమస్య ఉన్నా, లక్ష్యసాధనలో ముందుకు దూసుకుపోతున్నామని, ఇది అందరి కృషితో సాధ్యమైందని డీటీసీ తెలిపారు. సమావేశంలో ఆర్టీవో డీఏస్ రవూఫ్, ఎంవీఐలు మురళీ, వాసుదేవరెడ్డి, శివకుమార్‌లు ఉన్నారు.

పట్టుదలతో శిక్షణ పూర్తి చేయాలి

కమాండెంట్ రాజకిశోర్‌బాబు

సిద్దవటం : ఏఆర్ ట్రైనీ పోలీసులకు 9 నెలల పాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని పట్టుదలతో పూర్తి చేయాలని 11వ బెటాలియన్ కమాండెంట్ రాజకిశోర్‌బాబు అన్నారు. సిద్దవటం మండల పరిధిలోని భాకరాపేట సమీపంలో 11వ బెటాలియన్‌లో మంగళవారం కృష్ణా, గుంటూరు, ప్రకాశం, వైజాగ్, కర్నూలు, జిల్లాల నుంచి 256 మంది ఏఆర్ కానిస్టేబుళ్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ శిక్షణలో పోలీసులు విసుగు చెందకుండా పూర్తి చేయాలన్నారు.

ఇండోర్, అవుట్‌డోర్‌లో నిర్వహించే విధులు, బాధ్యతలపై పక్కాగా శిక్షణ ఇస్తారన్నారు. ఒక లక్ష్యం అంటూ దృష్టిలో ఉంచుకుని ఈ శిక్షణ పూర్తి చేయాలన్నారు. ఉత్తమ సేవలు అందించే క్రమంగా పదోన్నతులు పొందాలన్నారు. శిక్షణలో అన్ని రకాల విధులపై అవగాహన కల్పించి పరోక్ష పద్ధతులతో అవగాహన కల్పిస్తామన్నారు.



మాట్లాడుతున్న కమాండెంట్ రాజకిశోర్‌బాబు, పాల్గొన్న ట్రైనీ పోలీసులు

సమాజంలో గౌరవంగా మెలిగినప్పుడు ప్రశంసలు పొందుతారన్నారు. పట్టుదలతో శిక్షణ పూర్తి చేసి భవిష్యత్తులో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలన్నారు. కానిస్టేబుల్ ఉద్యోగం చిన్నది అని అనుకునేవారు ఎవరైనా ఉంటే ఇప్పుడైనా విరమించుకోవచ్చునన్నారు. పోలీసులకు క్రమశిక్షణ తప్పనిసరి అన్నారు. డ్రస్‌లో ఉన్నప్పుడు ప్రజలతో మమేకమై మెలగాలన్నారు. ప్రజల ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. శిక్షణ పొందే వారు మద్యం తాగరాదన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ ఉదయ్‌కుమార్, ఆర్ఐలు లోకేష్‌నాయుడు, డి.వి.రమణ, ఆర్ఎస్ఐలు జిటి నాగేంద్ర, నగేష్ బిడబ్ల్యూ జిఓటీ నారాయణ, పోలీసు ట్రైనింగ్ అధికారులు, ట్రైనీ పోలీసులు పాల్గొన్నారు.

ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ జారీ

కడప, కోటిరెడ్డిసర్కిల్: మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖకు సంబంధించిన వన్‌స్టాప్ సెంటర్ (ఓఎస్‌సీ) కడపలో కాంట్రాక్ట్ పద్ధతిపై పోస్టుల భర్తీకి కలెక్టర్ బాబూరావునాయుడు నోటిఫికేషన్ జారీ చేశారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సెంటర్ అడ్మినిస్ట్రేషన్ 1 పోస్టు, కేస్ వర్కర్ 3 పోస్టులు, పారా లీగల్ పర్సనల్ (లాయర్) 1 పోస్టు, పారా మెడికల్ పర్సనల్ 3 పోస్టులు, కౌన్సిలర్ 1 పోస్టు, ఐటీ స్టాఫ్ 3 పోస్టులు, మల్టీపర్పస్ హెల్పర్ 3 పోస్టులు, సెక్యూరిటీ/ నైట్ గార్డ్ 3 పోస్టులు ఉన్నాయి. నిర్ణీత ఫారాన్ని హెచ్‌టిటిపి://కడప.ఎన్ఐసి.ఇన్ నుంచి పొందాలన్నారు. కాగా ఈ పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఎప్పుడైనా రద్దు చేసేందుకు తనకు హక్కు ఉందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మీ కోసం

కడప ఐటివి సర్కిల్



కల్తీ కాటు నుంచి తప్పించుకోవడం దాదాపు అసాధ్యంగా మారింది. అధీకృత సంస్థల ఉత్పత్తులను కూడా కొందరు కేటుగాళ్లు కల్తీ చేస్తున్నారు. చివరికి పిల్లలు తాగే పాలనూ వదలడం లేదు. ప్రముఖ సంస్థల బ్రాండ్ల పాలల్లో కూడా కల్తీ జరుగుతున్నట్టు గతంలో గుర్తించడంతో వినియోగదారులు విస్తుపోయారు. టీ పొడి మొదలు సర్వం కల్తీ అవుతున్నాయి. వంటల్లో వేసే అల్లం మిశ్రమం మసాలానూ వదలడం లేదు. టాస్క్‌ఫోర్స్ పోలీసు దాడుల్లో ఎన్ని కేసులు నమోదు చేస్తున్నా కల్తీ కేటుగాళ్లకు అడ్డుకట్టు పడటం లేదు. ఎవరో వస్తారు.. ఏదో చేస్తారు. అని ఎదురు చూసే కంటే స్వయంగా ఎవరికి వారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల కల్తీ నుంచి కొంత వరకు రక్షించుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్‌లో వస్తువులు కొనేముందు జాగ్రత్తలు పాటించడం ద్వారా కల్తీ కాటున పడకుండా చేసుకోవచ్చని, ఏ ఏ వస్తువులో ఏ కల్తీ పదార్థాలు కలుపుతారు, వాటిని ఎలా గుర్తించవచ్చు అనే విషయాలను ప్రముఖ పశువైద్యులు డాక్టర్. రాంబాబు అందిస్తున్న వివరాలు మీ కోసం..

గమనించు.. వినియోగించు

ఆహార కల్తీని గుర్తించు.. ఆరోగ్యంగా జీవించు | కొనుగోలులో పలు జాగ్రత్తలు తప్పని సరి

పంచదార



పంచదారను బట్టల సోడా , బొంబాయి బియ్యపు రవ్వతో కల్తీచేస్తారు. ఇలాంటి చెక్కరను స్థానిక మార్కెట్‌లో తక్కువ ధరకు విక్రయిస్తున్నారు.

ఇల్లా గుర్తించవచ్చు..

పంచదార తుకం సమయంలో చేతిలోకి తీసుకుంటే పిండి లాంటి పధార్థం చేతికి అంటుకుంటుంది. ఇక రెండు , మూడు చెంచాల పంచదారను నీటిలో వేసిబాగా కలియబెడితే నురగా వస్తే బట్టల సోడా కలిసినట్టు తెలుసుకోవచ్చు.

పాలు



సహజంగా పాలకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. ఇదే అదునుగా కొందరు పాలను కల్తీచేసి సొమ్ము చేసుకునే అవకాశం ఉంది. పాలలో నీళ్ల, పిండి, గంజి, యూరియా, నూనె, డిటర్జెంట్ పౌడర్ కల్తీ చేసి కృత్రిమ పాలు తయారు చేస్తున్నారు. దీంతో అజీర్ణం, వాంతులు, ఇతర జీర్ణకోశ, అనారోగ సమస్యలు వస్తాయి. పాలలో ఏ నీళ్ల పడితే ఆ నీళ్ల కలపడం వల్ల అతిసారానికి దారి తీస్తుంది.

కల్తీ గుర్తించడం ఇలా..

పాల చుక్కలను ఏటవాలు ప్రదేశంపై పోసినపుడు పాలు నీటిని వదిలి వేగంగా కిందకు ప్రవహిస్తే కల్తీ జరిగినట్టే. వేడి చేసినపుడు పసుపు రంగులోకి మారినా, చేదుగా, వెగటుగా అన్పించినా అవి సింథటిక్ పాలని అర్థం.

కంది పప్పు



కందిపప్పును కేసరి పప్పుతో కల్తీ చేస్తారు. దీంతో అనారోగ్య సమస్యలు వస్తున్నాయని తేలడంతో కేంద్ర ప్రభుత్వం కేసరి పప్పును నిషేధించింది. కందిపప్పులో గడ్డిపుల్లలు, ఆకులు ఇతర చెత్త కలుపుతుంటారు.

ఇలా గుర్తించవచ్చు

భూతద్దం సాయంతో కందిపప్పులోని కేసరి పప్పును గుర్తించవచ్చు. కందిపప్పు గుండ్రంగా కన్పిస్తుంది. అదే కేసరి పప్పు పలకలుగా ఉంటుంది.

మిరియాలు, ఆవాలు..





మిరియాల్లో బొప్పాయి విత్తనాలు, ఆవాలలో బ్రహ్మజెముడు విత్తనాలతో కల్తీ చేస్తారు.

గుర్తించడం ఇలా..

విత్తనాలు కలిపి ఉంటే నీళ్లపై తేలుతాయి. ఆవాలను కూడా నీళ్లలో వేసినపుడు బ్రహ్మజెముడు విత్తనాలు తేలుతాయి.

వంటనూనె..



వంటనూనెలో జంతుకొవ్వులు, ఇతర గింజలతో తయారు చేసిన నూనెలను కలిపి కల్తీ చేస్తుంటారు. ఎక్కువగా చిల్లరగా అమ్మె నూనెల్లో ఈ కల్తీలు ఎక్కువగా జరుగుతుంటాయి. నూనె కల్తీ వల్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది.

ఇలా గుర్తించవచ్చు..

నూను రంగు, వాసనలో తేడా వుంటుంది. వంటలో వాడినా సరైన రుచి వుండదు. చేతికి, ప్లేట్‌కు ఎక్కువగా అంటుకుంటుంది. కొబ్బరి నూనెలో కల్తీ కని పెట్టడం సులువే. కొంత నమూనాను గిన్నెలో తీసుకోని ఫ్రీజ్‌లో ఉంచాలి. స్వచ్ఛమైన కొబ్బరి నూనె గడ్డకడుతుంది. కల్తీ నూనె గడ్డ కట్టదు.

పొట్లంపై వివరాలు ఉన్నాయా ?



కొనుగోలు చేయబోయే ఆహార వస్తువు ప్యాకెట్‌పై తయారీ తేది, గడువు తప్పనిసరిగా చూడాలి. కాలం చెల్లి ఉంటే కొనుగోలు చేయకూడదు. వస్తువు ఎక్కడ తయారీ చేశారు, నాణ్యత ప్రమాణాలు తప్పక గమనించాలి. సంతలు, చిన్నచిన్న దుకాణాల్లో, మార్కెట్‌లో విడిగా దొరికే వస్తువులను ఒకటికి రెండు సార్లు చూసి కొనుగోలు చేయాలి. ముఖ్యంగా కారం, అల్లం, వెల్లులి పేస్టులు, నూనెలు కొనే ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. రంగు మారి బూజుపట్టినట్టు కనిపిస్తే కొనకూడదు. వాటిలో ఫంగస్ చేరి ఆరోగ్యానికి చేటు చేస్తాయి.

నెయ్యి.. వెన్న..



ఎక్కువగా వెన్న, నెయ్యిని వనస్పతితో లేదా ఇతర నూనెలతో కల్తీ చేస్తుంటారు.

ఇలా గుర్తించవచ్చు..

వెన్న, నెయ్యిని వేడి చేయగానే కమ్మని వాసన వస్తుంది. కల్తీ నెయ్యి అయితే పెద్దగా వాసన ఉండదు. రుచిలో తేడా కన్పిస్తుంది. జాగ్రత్తగా పరిశీలిస్తే కల్తీని గుర్తించవచ్చు.



కారం పొడి

కారంలో ఇటుక పొడి, రంపపుపొట్టువేసి ఎక్కువగా కల్తీ చేస్తారు.

ఇలా గుర్తించవచ్చు..

గాజు పాత్ర తీసుకుని అందులో కొంత కారం పొడి తీసుకునినీటిని కలపాలి. నీటిలో రంపపు పొట్టు తేలుతుంది. ఇటుక పొడి గాజు పాత్ర అడుగు భాగానికి చేరుతుంది.






గుబాళిస్తున్న గంజాయి

- జిల్లావ్యాప్తంగా యువతలో అలవాటు
- కడపలో పలువురు రింగ్ లీడర్లు
- వారి ఆధ్వర్యంలో అమ్మకాలు

డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి ఉన్నత కోర్సులు అభ్యసిస్తున్న కొంతమంది విద్యార్థులు గంజాయికి అలవాటు పడ్డారనే ప్రచారం లేకపోలేదు. నగర శివారుల్లో పలు విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు కొందరు, నగర పరిధిలోని మరికొన్ని విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఈ మత్తులో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. గంజాయి పొగ పీల్చితే జ్ఞాపకశక్తి పెరుగుతుందని, ముఖంలో గ్లో పెరుగుతుందనే అపోహతో అలవాటుకు గురయ్యారనే విషయం బహి రంగంగా వినిపిస్తోంది. మద్యం తాగాలంటే ఎక్కువ ఖర్చుతో కూడుకున్న పని కావడంతో తక్కువ ధరకే లభి స్తున్న ఎక్కువ కిక్కు ఇస్తున్న గంజాయికి గిరాకీ ఎక్కు వైంది. కడప నగరంలోని మాసాపేట వద్ద గల శ్మశానం సమీపంలో, అశోకనగర్‌లలో కొందరు రహస్యంగా గంజా యిని విక్రయిస్తున్నట్లు సమాచారం. పుట్లంపల్లెలోని చెరువు గట్టు ప్రాంతంలో కొంతమంది యువత సంచరిస్తూ గంజాయి యథేచ్ఛగా సేవిస్తూ మజా చేస్తున్నట్లు లుస్తోంది. నలుగురు యువకులు కలిసి సిగరెట్టు కాల్చుతుంటే అది గంజాయి వాసనే అనేది స్థానికుల వాదన.



జిల్లాలోని పలు ప్రాంతాల్లో గంజాయి వాసన గుబాళిస్తోంది. కడప నగరంలో అయితే ఈ మధ్యన ఎక్కువగా వినియోగంతో పాటు యువత, విద్యార్థులు గంజాయి పట్ల ఆకర్షితులవుతున్నారనే వాదన వినిపిస్తోంది. ఇక్కడ ఎక్కువగా 10 మంది నుంచి 20 మందితో బ్యాచులు నిర్వహిస్తున్నట్టు తెలియవచ్చింది. ఆ బ్యాచ్‌లో లీడర్లు తమ బృంద సభ్యులకు గంజాయిని అలవాటు చేశారనే ప్రచారం ఉంది. కేవలం 70 రూపాయల ధరకే గంజాయి ప్యాకెట్లు లభిస్తున్నాయి. అది రెండు సిగరెట్లకు సరిపోతుందని చెబుతున్నారు. గంజాయి దమ్ము బిగించాక ఆనందంగా ఉండాలనుకుంటే.. గంటలపాటు అదే మూడ్ ఉంటుందని, గొడవ పడాలని అనుకుంటే అదే ఊపులో వెళ్లి గొడవలకు దిగుతున్నట్లు తెలుస్తోంది. అందుకే గ్యాంగ్ లీడర్లు తమ సభ్యులకు గంజాయిని పూర్తి స్థాయిలో అలవాటు చేసి ఒప్పంద దాడులకు పాల్పతున్నారనే విషయం బాహాటంగా వినిపిస్తోంది.



- ఆంధ్రజ్యోతి, కడప సిటీ

గంజాయితో ఆరోగ్యం గుల్ల

గంజాయి అలవాటు పడితే జీవిత కాలపరిమితి తగ్గినట్లే అని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కొందరు నలుగురిలో పత్యేకంగా కనిపించాలనే ఉద్దేశంతో మాదకద్రవ్యాలకు అలవాటు పడు తున్నారు. వైద్య పరిభాషలో ఫాల్స్ హీరోయిజం అని చెబుతారు. గంజాయి మెదడు పనితీరును దెబ్బతీస్తుంది. దాంపత్య జీవితంలో ఒడిదొడుకులు ఎదరవుతాయి. మానసికంగా వారు కుంగిపోతారు. ఏకాగ్రతను కోల్పోతారు. క్రమంగా ఆరోగ్యం క్షీణించి జీవించే కాలాన్ని తగ్గించుకుంటారు.

మూడేళ్లలో 68 గంజాయి కేసుల నమోదు

జిల్లాలో గడిచిన మూడేళ్లలో 68 గంజాయి కేసులు నమోదయ్యాయి. వివిధ ప్రాంతాల్లో పోలీసులు 240 మందిని అరెస్టు చేసి 2.60 లక్షల కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. 2014లో 5 కేసులు నమోదు చేసి ఏడుగురిని అరెస్టు చేశారు. 2015 4 కేసులు, 11 మంది అరెస్టు, 2016 లో 31 కేసులు నమోదు చేసి 113 మందిని అరెస్టు, ఈ ఏడాది ఆగస్టు 4 వ తేదీనాటికి 28 కేసులు నమోదు చేసి 109 మందిని అరెస్టు చేసినట్లు పోలీసు అధికారులు పేర్కొంటున్నారు. దీనిని పరిశీలిస్తే గంజాయి వినియోగం, విక్రయాలు ఏ మేరకు పెరుగుతున్నాయన్నది ప్రస్ఫుట మవుతుంది.

ప్రత్యేక గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతోనే....

- జి. మదనిక, ఎన్‌సీసీ విద్యార్థి



వ్యక్తిగతంగా తమకు ప్రత్యేక గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతోనే కొంతమంది యువకులు దురలవాట్లకు గురవుతున్నారు. మంచి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చలేకపోగా వారికి చెడ్డపేరు తెస్తున్నారు. పిల్లల నడవడిక పట్ల తల్లిదండ్రులు కూడా గమనించాల్సిన అవసరం ఉంది.

మాదకద్రవ్యాలతో జీవితం నాశనం

- డాక్టర్ ఓ.వెంకటేశ్వరరెడ్డి, కౌన్సెలింగ్ సైకాలిజిస్ట్

మాదకద్రవ్యాలకు అలవాటుపడితే జీవితం సర్వనాశనం అవు తుంది. గంజాయి అలవాటుతో మెదడులోని కణాల నిర్మాణం దెబ్బతింటుంది. వీర్యకణాల సంఖ్య తగ్గిపోతుంది. నిద్ర సమస్యలు, మానసిక సంఘర్షణకు గురవుతారు. శరీరంలోని అవయవాల మధ్య సమన్వయం లోపించి మానసిక భయానికి లోనవుతారు. 70 శాతం మేరకు కేన్సర్ వచ్చే అవకాశాలున్నాయి. వీరికి పుట్టేపిల్లలు పుట్టుక లోపాలతో జన్మిస్తారు. స్త్రీ రుతుక్రమంలో తేడా లొస్తాయి. వారికి మానసిక వైద్యులతో కౌన్సెలింగ్ నిర్వహించాలి. రీహేబిలిటేషన్ కేంద్రాల్లో చేర్పించి జీవితంపై భరోసా కల్పిస్తూ అవగాహన కల్పించాలి. మాదకద్రవ్యాలకు గురైన వారిని చిన్నచూపు చూడకుండా వారిలో ధైర్యాన్ని నింపాలి.



కఠిన చర్యలు తప్పవు

ఎస్పీ బాబూజీ అట్టాడ

గంజాయి విక్రయిస్తే కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటాం. గంజాయి విక్రయాలు నా దృష్టికి రాలేదు. ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటాం. ప్రజలు కూడా సహకరించి సమాచారం అందిస్తే విక్రయదారులపై కేసులు నమోదు చేయడంతో పాటు గంజాయి పీల్చేవారిని కూడా అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇప్పిస్తాం. యువత మాదక ద్రవ్యాల గురై ఆరోగ్యాన్ని నాశనం చేసుకోవద్దు. తమ ఉజ్వల భవిష్యత్తును చేజేతులా పొగొట్టుకోవద్దు. తల్లిదండ్రులకు చెడ్డ పేరు తీసుకురావద్దు.



ఎంజాయ్‌తో మొదలై.. విషాదంతో ముగుస్తుంది

- ఎం. చరిత, ఎన్ఎస్ఎస్ విద్యార్థి



ప్రస్తుతం కొందరు ఎంజాయ్ కోసం మద్యంతో మొదలుపెట్టి మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారు. తప్పుడు నడవడిక కలిగిన స్నేహితుల వల్ల ఇలాంటి పరిస్థితి వస్తుంది. ఆర్యోగం నాశనం చేసుకోవడంతో పాటు సమాజంలో చెడ్డపేరు తెచ్చుకుని విషాదంతో జీవితాన్ని ముగిస్తున్నారు.

● పిల్లలకు బస్ పాస్ కట్టడానికి ఇబ్బందిగా ఉంది

- శేఖర్, ఉపాధి కూలి



ఉపాధి పని భార్యాభర్తలకు దాదాపు 60 రోజుల కూలీ డబ్బు రావాలని, ఇద్దరు పిల్లలకు బస్సు పాస్‌లకు డబ్బులు కూడా చెల్లించడానికి కూడా డబ్బులు లేవని కూలి డబ్బులు వస్తే పిల్లల పాస్‌లకు, సంసారానికరి అక్కరకు వస్తుందని ఎదురుచూస్తున్నామన్నారు. అసలే కరవు పరిస్థితి ఉండడంతో రైతులు కూడా పంట పొలాల పనులకు పిలువడంలేదని, తమ పరిస్థితి అర్థం చేసుకుని త్వరగా డబ్బులు చెల్లించాలని కోరారు.



పనిచేసినా పస్తులేనా..

● 40 రోజులుగా అందని ఉపాధి కూలి

రాజుపాళెం

జాతీయ ఉపాధి హామీ పథకం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నా సకాలంలో డబ్బులు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కరవు పరిస్థితుల్లో ఉన్న రైతు పనులు లేక ఉపాధి పని కాస్త కుటుంబానికి ఇబ్బంది పడకుండా పూట గడుపుతుందనే ఉద్దేశ్యంతో పనులకెళితే 45 రోజులుగా డబ్బులు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని ఉపాధి కూలీలు వాపోతున్నారు. రోజు పనికి పోయినా పస్తులే తప్ప తమగోడు పట్టించుకుని డబ్బులు ఇచ్చేవారు లేరంటున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రోజు 800 నుంచి 1200 మంది వరకు పని చేసిన ఉపాధి కూలీలున్నారు. 45 రోజులుగా బిల్లులు చెల్లించడంలేదని, పనిచేసి ఎప్పుడు ఆఫీసుకు వెళ్లినా మా బాధ్యతగా పంపించాం, డబ్బులు ఎప్పుడొస్తే అప్పుడు అకౌంట్‌లో వేస్తామని వారు పేర్కొన్నారు. ఇటు రైతు పని కూడా వర్షాలు లేకపోవడంతో పిలిచే వారు లేరని, అలాంటప్పుడు ఈ ఉపాధి పథకం మంచి ప్రయోజనం ఇచ్చినా డబ్బుల జాప్యంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామన్నారు. ఇప్పటికైనా తమ గోడు పట్టించుకుని డబ్బులు ఇవ్వాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు.

● 20 కూళ్లు రావాలి

- గోన మేరమ్మ, ఉపాధి కూలి




ఉపాధి పని చేసి 45 రోజులు అవుతోంది. దాదాపు 20 కూళ్లు రావాలి. కనీసం పైఖర్చు కూడా జరగడంలేదని, ఇలా అయితే ఏ విధంగా జీవనం సాగించాలి. గతంలో పది రోజులకే డబ్బులు ఇచ్చేవారని, ఇన్ని రోజులు ఇవ్వకుంటే తమ పరిస్థితి ఏమిటని, త్వరగా డబ్బులు అందించాలని కోరారు.

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31
2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
1) 1770 2) 1771 3) 1772 4) 1773
3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) మన్రో 4) ఎవరూ కాదు
4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
1) మొదటి చార్టర్ చట్టం - 1793
2) రెండో చార్టర్ చట్టం - 1813
3) మూడో చార్టర్ చట్టం - 1883
4) రెగ్యులేటింగ్ చట్టం - 1773
5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు
6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే
7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
1) నెహ్రూ
2) సర్దార్ వల్లభాయ్ పటేల్
3) సుభాష్ చంద్రబోస్
4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
1) 1858 2) 1859 3) 1860 4) 1861
9. ప్రస్తుత(21వ) లా కమిషన్ చైర్మన్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు
10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
1) 1853 2) 1828 3) 1829 4) 1830
11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్
12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్
13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1856 2) 1857
3) 1859 4) 1860
14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) కారన్ వాలిస్
3) విలియం బెంటింగ్
4) లార్డ్ రిప్పన్
15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) సుభాష్ చంద్రబోస్
4) సురేంద్రనాథ్ బెనర్జీ
16. భారతదేశ మొట్టమొదటి వైశ్రాయ్?
1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు
17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం
ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ చైర్మన్?
1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు
19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్
20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
3) నెహ్రూ 4) ఎవరు కాదు
21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1857 2) 1858 3) 1859 4) 1862
22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1859 2) 1860 3) 1861 4) 1862
23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
1) 21 2) 22 3) 23 4) 24
24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1909 2) 1917 3) 1918 4) 1919
25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
1) దాదాబాయి నౌరోజీ
2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు
26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
1) 1909 చట్టం 2) 1813 చట్టం
3) 1853 చట్టం 4) 1833 చట్టం
27. మత నియోజకవర్గాల పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) మార్లే
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
28. ముస్లింలీగ్ స్థాపన?
1) 1905 2) 1906 3) 1907 4) 1908
29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
1) 1906 2) 1907 3) 1908 4) 1909
30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25
31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు
32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



1) 1861 2) 1863 3) 1855 4) 1866
33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16
34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1919 2) 1920 3) 1921 4) 1922
35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
1) లీ కమిటీ 2) హంటర్ కమిటీ
3) మాడిమాన్ కమిటీ 4) ఏదీకాదు
36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930
37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930
38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
1) 1930 2) 1931 3) 1932 4) 1933
39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
1) 1930 2) 1931 3) 1932 4) 1933
40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938
41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6
42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1934 2) 1935 3) 1936 4) 1937
43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
4) ఎవరూ కాదు
44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు
45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938
46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29
47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు
48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
1) 1920 2) 1921 3) 1922 4) 1923
49. కేంద్రంలో ద్విసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1919 2) 1909 3) 1935 4) 1947
50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2	25) 1	34) 3	43) 3
2) 3	10) 3	18) 2	26) 1	35) 1	44) 1
3) 1	11) 2	19) 1	27) 3	36) 2	45) 3
4) 4	12) 3	20) 3	28) 2	37) 3	46) 3
5) 1	13) 2	21) 3	29) 2	38) 3	47) 2
6) 3	14) 2	22) 4	30) 1	39) 3	48) 2
7) 2	15) 2	23) 4	31) 2	40) 3	49) 1
8) 3	16) 1	24) 4	32) 4	41) 1	50) 3
			33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ బాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో



ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింది పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - అప్రెంటీస్‌ల నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటీస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటీస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటీస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్: ఏడాది
స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్‌ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్‌ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 46
పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్ట్‌క్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బీఎస్సీ/ బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.
ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న
వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562
వెబ్‌సైట్: www.jntbgri.res.in

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: **ఎ**
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాష్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: **డి**
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : -----------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: **సి**
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: ధర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది ధర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాఖియ వెల్లి
సి) ఇండియన్ షేక్‌స్పియర్ డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్‌స్పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

- ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.
- ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: **బి**

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : -----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: **సి**

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: **డి**

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: **బి**
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: **ఎ**
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ: N పధ్నాలుగో అక్షరం, S పందొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: **బి**

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: **సి**
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఒఐసిఎల్

ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఒఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 300
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చ్యసరీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటోమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం అయిదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబెషన్: రెండేళ్లు **దరఖాస్తు ఫీజు:** రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డుకాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

ఆంజనేయస్వామికి వెన్నతో అలంకరణ

పుల్లంపేట : శ్రావణమాసం రెండవ మంగళవారం సందర్భంగా పుల్లంపేట మండలంలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆలయంలోని ఆంజనేయస్వామి వారిని వెన్నతో అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులు ఆంజనేయస్వామికి ఆకుపూజ చేశారు. ఆలయ పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు స్వీకరించారు. వచ్చే వారం గంధంతో స్వామిని అలంకరించడం జరుగుతుందన్నారు.



బొప్పాయిని వీడని తెగుళ్లు

● లక్షలు వెచ్చించినా నష్టాలంటున్న అన్నదాతలు ● ఉద్యాన పంటలతోనూ తప్పని కష్టాలు

ఓబులవారిపల్లె

బొప్పాయి రైతులకు వింత తెగుళ్ల శాపంగా మారాయి. దిగుబడి ఉన్నప్పుడు మార్కెట్ మందగించి ధరలు పడిపోతే మార్కెట్ పుంజుకొని ధరలు ఆశాజనకంగా ఉంటే వింత రోగాలతో బొప్పాయి దిగుబడి పడిపోయింది. రైల్వేకోడూరు కేంద్రంగా ప్రతి ఏటా సుమారు 500కోట్లు రూపాయల వ్యాపారం జరిగేది. ఈ సంవత్సరం బొప్పాయి సీజన్ ప్రారంభ దశలో దోస, మామిడి, అరటి, కర్బూజా లాంటి పండ్లు మార్కెట్‌లో ఉండడంతో బొప్పాయి మార్కెట్ బాగా పడిపోయింది. పైగా గోరుచుట్టుపై రోకలి పోటులా ఉత్తరభారత దేశాన్ని వర్షాలు ముంచెత్తడంతో ఎందుకు కొరగాని ధరలతో రైతులు బొప్పాయిని కోయాల్సి వచ్చింది. వర్షాలు తగ్గుముఖం పట్టి ఇతర పండ్లసీజన్ ముగియడంతో బొప్పాయి మార్కెట్ కొద్దిగా పుంజుకుంది. ప్రస్తుతం టన్ను బొప్పాయి ధర 9వేలు రైతుకు అందుతోంది. అయితే బొప్పాయికి వింత రోగాలు సోకడంతో కొన్ని చెట్లు చనిపోతుండగా మరికొన్ని చెట్లకు కాచిన బొప్పాయి కాయలు ఎదుగుదల లేక కోతకు పనికి రాకుండా పోతున్నాయి. కొన్ని



వైరస్ వ్యాప్తితో ఎదుగుదల లోపించిన బొప్పాయి



వింతరోగాలతో ముడుచుకుపోయి మోదుగట్టిన బొప్పాయి ఇగుర్లు

చెట్లకైతే వింత రోగాలు సోకి ఇగుర్లు మొద్దుబారి చెట్టుకు ఉండే కాయ ముళ్ళముళ్ళగా తయారై విపరీతమైన లావు ఏర్పడుతున్నాయి. ఇలాంటి బొప్పాయిని వ్యాపారులు కోయరు. ప్రతిరోజు వందలారీల వరకు బొప్పాయి ఎగుమతి అవుతుండేది. ప్రస్తుత సీజన్‌లో లారీ పూర్తిగా లోడు కాక హోల్టింగ్ పడుతోంది. వైరస్ తెగుళ్ళలో బాల్య దశలోనే 50శాతం బొప్పాయి అంతరించిపోగా 50 శాతం మాత్రమే బొప్పాయి సాగులోకి వచ్చింది. కోతదశలో ధరలుంటాయని రైతులు ఆశాజనకంగా ఉన్నారు. ఎప్పుడైతే టన్ను నాలుగు వేలు, మూడు వేలు ధరలు నిర్ణయించారు. ఇక ధరలు పలకవని రైతులు పచ్చికాయలకు విక్రయించారు. క్రమేపీ పెంచుతూ టన్ను ధర 9వేలు చేయడంతో అమ్ముకొనే దానికి కాయలు లేవు. ఈ ఏడు బొప్పాయి సాగు రైతులకు కనీసం సాగుకు వచ్చిన పెట్టుబడులు రాక అప్పులు మిగిలాయి. నమ్మకం కోసం వ్యాపారులు రైతుల వద్ద బాండ్లు రాయించుకుంటున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం బొప్పాయి సాగు రైతులకు శాపంగా మారింది.

రేపు కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

పుల్లంపేట : పుల్లంపేట ఎంపీడీవో సభా భవనంలో గురువారం కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎస్ఎండీ హుస్సేన్ తెలిపారు. బీసీ ఎస్సీ, ఎస్టీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్లకు సంబందించి 641 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఇందులో బీసీ 53, ఎస్సీ 220, కాపు 169, ఎస్టీ 23, మైనారిటీ 76మంది లబ్ధిదారులు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్నారన్నారు. లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో పూర్తి చేసిన అప్లికేషన్‌తో పాటు రేషన్ కార్డు, ఆధార్‌కార్డు, కులధృవీకరణ పత్రాలను వారి వెంట తీసుకురావాలన్నారు. గతంలో దరఖాస్తు చేసుకొని రుణం మంజూరు కాని అభ్యర్థులు కూడా ఈ ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు.

రేపు ధ్వజస్థంభ, నాగప్రతిష్ఠ మహోత్సవం

పుల్లంపేట : మండల పరిధిలోని పుత్తన వారిపల్లెలో వెలసిన శ్రీ పర్వతవర్దినీదేవి రామలింగేశ్వరస్వామి ఆలయంలో గురువారం రాతి ధ్వజస్థంభ, నాగప్రతిష్ఠ మహోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం నుంచి ఆలయంలో మహాగణపతి పూజ, త్రిశూల పూజ తదితర అభిషేకాలు నిర్వహించారు. 9న ఛండీహోమం నిర్వహించి గ్రామోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. 10న ఉదయం 9గంటలకు రాతి ధ్వజస్థంభ ప్రతిష్ఠ నాగప్రతిష్ఠ కార్యక్రమాన్ని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య కలశ పూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిష్ఠ మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

అర్హులందరికీ పక్కా గృహాలు

పుల్లంపేట : ప్రధానమంత్రి ఆవాసయోజన పథకం కింద అర్హులైన పేదలందరికీ పక్కా గృహాలు మంజూరు చేస్తామని హౌసింగ్ డీఈ కొప్పు స్వామి పేర్కొన్నారు. మంగళవారం అప్పయ్యరాజుపేట పంచాయతీలో ఎంపీడీవో ఎస్ఎండీ హుస్సేన్, సర్పంచ్ నల్లం నాగేశ్వరి అధ్యక్షతన పక్కా గృహాలపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ కుప్పుస్వామి మాట్లాడుతూ పీఎం ఏఎస్‌వై పథకం కింద ఇళ్ళు నిర్మించుకుంటే రెండు లక్షల రూపాయలు మంజూరవుతుందన్నారు. గ్రామ పంచాయతీలో పక్కా గృహాల కోసం 35మంది నుండి దరఖాస్తులు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ పద్మనాభయ్య, ఉపసర్పంచ్ సయ్యద్‌ముస్తాక్, వర్క్ఇన్స్‌పెక్టర్ భాస్కర్‌లు పాల్గొన్నారు.



గ్రామసభలు నిర్వహిస్తున్న డీఈ కుప్పుస్వామి

ఇంటి స్థలాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

చిట్వేలి : మండలంలోని అర్హులైన పేదలు ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ పార్వతి కోరారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం అర్హులందరికీ ఇంటి పట్టాలు, నివేశన స్థల పట్టాలు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకా తప్పక వేయించుకోవాలి



టీకా వేసుకున్న విద్యార్థులతో అధికారులు

పుల్లంపేట : 9నెలల నుంచి 15సంవత్సరాల వయసున్న ఆడ, మగపిల్లలందరూ తప్పనిసరిగా ఎంఆర్ టీకాను వేయించుకోవాలని వైద్యాధికారి దేవేందర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం అప్పయ్యరాజుపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులందరికీ ఆయన టీకాలు వేయించారు. ప్రభుత్వం ఎంతో ఖర్చు పెట్టి ఉచితంగా ఈ టీకా కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రెండు జబ్బులకు ఒకే టీకా పనిచేస్తుందన్నారు. భవిష్యత్తులో తట్టు, రూబెల్లా రాకుండా నివారించవచ్చని, ఆడపిల్లల్లో ప్రసవసమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఈ టీకా పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ఎండీ హుస్సేన్, ఉపసర్పంచ్ సయ్యద్ ముస్తాక్, సిబ్బంది పాల్గొన్నారు.

వాటర్‌కూలర్ వితరణ



పుల్లంపేట : అనంతయ్యగారిపల్లె వైసీపీ నాయకుడు సింగమాల రాజారెడ్డి తన తండ్రి సుబ్బారెడ్డి జ్ఞాపకార్థం ఎంపీడీవో కార్యాలయానికి మంగళవారం వాటర్‌కూలర్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగమాల రాజేశ్వరి, ఎంపీడీవో ఎస్ఎండీ హుస్సేన్, ఈవోఆర్‌డి నాగార్జునరావు, పంచాయతీ కార్యదర్శి మహేష్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి టీకా వేస్తున్న డాక్టర్ సానె శేఖర్

వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోండి

రాజంపేట టౌన్ : పిల్లలకు వచ్చే వ్యాధుల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని రాజంపేట మెడికల్ అధికారి డాక్టర్ సానె శేఖర్ అన్నారు. మంగళవారం రాజంపేట పట్టణంలోని రాయలసీమ స్కూల్‌లో కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ సమక్షంలో చిన్నారులకు, విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా వ్యాది నిరోధక టీకాలను వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ టీకాను తమ పిల్లలకు వేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్, హెచ్ఎం కె.కల్పన, హెల్త్ సూపర్‌వైజర్ విజయలక్ష్మీ, ఏఎన్ఎంలు విజయకుమారి, గంగాభవానీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

రైల్వేకోడూరు

లక్ష్మీప్యారడైజ్:నిన్నుకోరి
సిద్ధేశ్వర : ఫిదా

ఏఎస్ఆర్ :వాసుకి
శ్రీక్రిష్ణ : గౌతంనంద
లవ: దువ్వాడజగన్నాథం(డీజే)

ఆంధ్రజ్యోతి
రైల్వే కోడూరు
13
కడప ▪ బుధవారం 9 ఆగస్టు 2017
రైల్వేకోడూరు ▪ పెనగలూరు ▪ చిట్వేలి ▪ పుల్లంపేట ▪ ఓబులవారిపల్లె

అధికలోడుతో వెళితే చర్యలు తప్పవు

రైల్వేకోడూరు రూరల్ : వాహనాలు అధికలోడుతో వెళ్ళినా, బొప్పాయి తదితర లోడ్లపై కూలీలను ఎక్కించుకొని వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని సీఐ సాయినాధ్ అన్నారు. మంగళవారం మండలంలోని మంగంపేట సమీపంలో అధిక బొప్పాయి లోడుపై కూలీలను ఎక్కించుకొని వెళుతున్న వాహనాలను ఆపి అపరాధరుసుము వసూలు చేశారు. డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. మద్యం తాగి కూలీలను టాపుపై ఎక్కించుకొని ప్రయాణాలు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ వెంకటేశ్వర్లు, భక్తవత్సలం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గల్ఫ్ వెళ్లి ఇబ్బందులు

పడుతున్న వారి సమాచారమివ్వండి

బందం సమాచార సేకరణ యాప్‌ను ప్రారంభించిన డీఆర్‌డిఏ పీడీ




సమావేశంలో పాల్గొన్న వెలుగు, మెప్మా, మున్సిపాలిటీ సిబ్బంది, మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి, కమిషనర్ రమణారెడ్డి

రాజంపేట : గల్ఫ్ వెళ్లి ఇబ్బందులు పడుతున్న వారి సమాచారం ఇవ్వాలని డీఆర్‌డీఏ పీడీ వై.రామచంద్రారెడ్డి సూచించారు. గల్ఫ్‌కు వెళ్ళే వారి సంఖ్య రాయలసీమలో ఎక్కువగా ఉందని, అందులోనూ కడప రాజంపేట, కోడూరు, రాయచోటి ప్రాంతాల నుంచి పొట్టకూటి కోసం గల్ఫ్‌దేశాలకు ఎక్కువగా వెళుతున్నారన్నారు. అక్కడ వారికి సమస్యలు ఏర్పడటం ఇండియాలో వారి కుటుంబీకులు బాధలు పడటం గమనించిన జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడు, ఎస్పీ అట్టాడ బాబూజీలు చాలా దూరంగా ఆలోచించి బందం సమాచార సేకరణ యాప్‌ను ప్రారంభించారన్నారు. మంగళవారం రాజంపేట ఆర్డీవో కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎన్‌వీ రమణారెడ్డి సమక్షంలో వెలుగు, మెప్మా సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ పీడీ మాట్లాడుతూ విదేశాల్లో ఉన్న వారి బందువుల వివరాలు, వారి కుటుంబీకుల వివరాలు సమాచారాన్ని సిబ్బందికి ఇవ్వాలని సమాచారం ఇవ్వడం వల్లవారికి ఎలాంటి సమస్య రాదన్నారు. గల్ఫ్‌దేశాలలో ఇబ్బందులు పడుతున్న తెలుగు వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా అధికారులు గల్ఫ్ దేశాలలో ఉన్న యంబసీ అధికారులతో మాట్లాడి అక్కడ సమస్యలు ఎదుర్కొంటున్న వారి సమస్యలు తెలుసుకొని వారిని ఇండియాకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తారన్నారు. కొత్తగా వెళ్ళే వారు కూడా తమ సమాచారాన్ని ఇచ్చి వెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా వెలుగు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఇరువర్గాల మధ్య ఘర్షణ- ఒకరి మృతి



మృతి చెందిన షాజహాన్

రాజంపేట టౌన్ : రాజంపేట పట్టణంలోని ఈడిగపాలెల్లో మంగళవారం ఇరువర్గాల మధ్య ఘర్షణ జరి గి షాజహాన్(52) అనే వ్యక్తి మృతి చెందాడు. స్థానికు లు, బంధువులు తెలిపిన వివరాల మేరకు రాజంపేట పట్టణంలోని ఈడిగపాలెంకు చెందిన షాజహాన్‌కు, బీఎస్ నగర్‌కు చెందిన గౌస్‌లకు ఆస్తిగొడవలు ఉన్నా యని, దీంతో మంగళవారం గౌస్, కొంత మంది షాజహాన్ ఇంటికి వెళ్ళి పిడిగుద్దులు గుద్దారని దాంతో అతను స్రృహతప్పికింద పడిపోయాడని ఆసుపత్రికి తరలిం చగా అప్పటికే మృతి చెందాడని తెలిపారు. ఇదిలా ఉండగా గౌస్‌కు, అతని చిన్నాన్న అయిన షాజహాన్‌కు మధ్య గొడవలు ఉన్నాయని, కానీ చంపుకునేంత కాదని అంటున్నారు. సంఘటనా స్థలాన్ని పట్టణ ఎస్ఐ రాజగోపాల్ పోలీసులతో పరిశీలించారు. మృతదేహాన్ని రాజంపేట మార్చురీగదిలో ఉంచారు.

అన్నమాచార్యలో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

రాజంపేట రూరల్ : స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయులకు, బీటెక్ విద్యార్థులకు వ్యక్తిత్వవికాసంపై అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ప్రదీప్ విద్యార్థులకు వారిపై వారికి నమ్మకం, ఏకాగ్రత, నాయకత్వ లక్షణాలను వివరించారు. ప్రిన్సిపాల్ నారాయణ, కళాశాల వైస్ చైర్మన్ యల్లారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్, హెచ్‌వోడీలు సుబ్రమణ్యం, అబ్దుల్‌రహీం తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఈడీ బల్బుల కోసం ఎగబడుతున్న జనం

రైల్వేకోడూరు రూరల్ : పట్టణంలోని స్థానిక టోల్‌గేట్ వద్ద ఎల్ఈడీ బల్బులు కాలిపోయిన వాటికి కొ త్తవాటిని విద్యుత్ శాఖాధికా రులు పంపిణీ చేశారు. బల్బులు తక్కువగా ఉండటంతో జనం ఎగబడ్డారు. బల్బుల కొర తతో చాలా మంది వెనుది రిగారు.

గాలేరు-నగరి పనులు పర్యవేక్షించాలి

రాజంపేట : పట్టిసీమ, పోలవరం ప్రాజెక్టుల తరలహాలో కరువు పీడిత రాయలసీమ నీటి అవసరాల క్రితం 30ఏళ్ళ క్రితం ప్రారంభించిన గాలేరు-నగరి పనులను కూడా సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా పర్యవేక్షించి సకాలంలో పూర్తిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాజంపేటలో బీజేపీ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులుపోతుగంట నాగేశ్వర్‌రావు, కొండూరు విజయ కుమారాజు, పిండిబోయిన కృష్ణాయాదవ్, గాదెల శ్రీనివాసులు, వై.సురేష్‌రాజు, ఇ.సోమశేఖర్‌రెడ్డి తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ల కోసమే వాగేటికోన పనులు



మాట్లాడుతున్న శ్రీనాధరెడ్డి

రైల్వేకోడూరు రూరల్ : రైల్వేకోడూరు మండలంలోని వాగేటి కోన రిజర్వాయర్‌లో కోట్ల రూపాయలు వెచ్చించి పనిచేయడం కాంట్రాక్టర్ల జేబులు నింపుకోవడానికేనని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల శ్రీనాధరెడ్డి ఆరోపించారు. మంగళవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో రైల్వేకోడూరు నియోజకవర్గ సమస్యలపై స్థానిక బీజేపీ నాయకులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాగేటి కోన కు ప్రతి ఏడాది మరమ్మతుల కింద కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం తప్ప ఒక్క ఎకరాకు నీరు ఇచ్చింది లేదన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్రిష్ణ యాదవ్, జాతీయ కౌన్సిల్ సభ్యులు నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షు/లు గాదెల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు సోమశేఖర్‌రెడ్డి, తో ట శ్రీనివాసులు, సురేష్ రాజు, ఊటుకూరు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థాయి నుంచి బీజేపీని పటిష్టపరచాలి

పెనగలూరు : గ్రామస్థాయి నుంచి భారతీయ జనతాపార్టీనిపటిష్టపరచాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనాద్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల బీజేపీ అధ్యక్షులు వేటూరి శివశంకర్ అధ్యక్షతన ఆయన నివాసంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఇందులోనే నూతన కమిటీ సభ్యులను కూడా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు చేరువవుతున్నారని అన్నారు. అందువల్ల బీజేపీని బలపరిచేందుకు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తల నియామకం చేపట్టామన్నారు.

700 ఎకరాలలో ఉద్యాన తోటలు

రైల్వేకోడూరురూరల్ : నియోజక వర్గ పరిధిలో సుమారు 700 ఎకరాలలో ఉద్యాన పంటలు పెంచాలని వెలుగు ఐకేపీ ఏరియా కోఆర్డినేటరు రవికుమార్ అన్నారు. మంగళవారం స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో 5 మండలాల ఏపీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు, చిట్వేలు, ఓబులవారిపల్లె, పుల్లంపేట, పెనగలూరు మండలల్లో ఉన్నసన్న చిన్నకిరు రైతులను గుర్తించి వారి పొలాల్లో ఉద్యాన పంటలైన మామిడి, చీని, నిమ్మ, సపోటా తదిర పంటలను సాగు చేసుకునేవిధంగా చర్యలు తీసుకోవాలని చూచించారు. కార్యక్రమంలో స్థాని ఏపీఎం పీ రవికుమార్, చిట్వేలు, ఓబులవారిపల్లె, పుల్లంపేట, పెనగలూరు మండలాల ఏపీయంలు మదుసూధన్, రామచంద్ర, రమణ, రాంమోహన్ సీసీలు తదితరులు పాల్గొన్నారు.

బ్రాందీ షాపును తొలగించాలంటూ మహిళల నిరసన

రాజంపేట టౌన్ : పట్టణంలోని ఆర్అండ్‌బి పక్క వీధిలో ఏర్పాటు చేస్తున్న బ్రాందీషాపును తొలగించాలంటూ మహిళలు నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం బ్రాందీషాపు యజమానులు బ్రాందిషాపుకు సంబందించిన పనులు చేస్తుండగా వాటిని స్థానిక మహిళలు అడ్డుకున్నారు. అనంతరం మహిళలు బ్రాందీషాపును తొలగించాలంటూ నినాదాలు చేసి గొడవకు దిగారు. మహిళలు మాట్లాడుతూ బ్రాందీషాపు ఇక్కడ పెడితే సమస్య ఎక్కువవుతుందని వెంటనే వేరేచోటుకు మార్చుకోవాలని సూచించారు.

జౌకులపల్లె భూములను పరిశీలించిన అధికారులు

ఒంటిమిట్ట : ఒంటిమిట్ట-సిద్దవటం మండలాల పరిధిలోని జౌకులపల్లె ప్రాంతంలో ఉన్న అటవీ రెవెన్యూశాఖలకు చెందిన భూములను మంగళవారం సాయంత్రం కడప డీఎఫ్‌వో ఆర్.డి.వెంకటేశ్వర్లు, రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మంలు పరిశీలించారు. ఈ ప్రాంతంలో రెండు శాఖలకు చెందినభూములు ఆక్రమణలకు గురైనట్లు ఆరోపణ లు రావడంపై వారు పరిశీలన నిమిత్తం వచ్చారు. భూములకు సంబంధించిన మ్యాపును, హద్దులను పరిశీలించారు. అలాగే ఈ ప్రాంతంలోని కొండలు, గుట్టలను కూడా పరిశీలించి మరోసారి క్షున్నంగా సర్వే చేయాలని వారు నిర్ణయించారు. వీరి వెంట సబ్ డీఎఫ్‌వో సోమశేఖర్, తహశీల్దార్ శ్రీనివాసులరెడ్డి, ఒంటిమిట్ట, కడప అటవీ రేంజ్ అధికారులు సుప్రియ, సుబ్రమణ్యం, ఆర్ఐ అర్చన, సర్వేయర్ రామ్మోహన్ తదితరులు ఉన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ప్రశాంతంగా బైపీసీ ఎంసెట్ కౌన్సెలింగ్ ప్రారంభం





సర్టిఫికెట్స్ పరిశీలిస్తున్న కో-ఆర్డినేటర్, ఎస్సీ, ఎస్టీ సర్టిఫికెట్లు పరిశీలిస్తున్న అధికారులు, కౌన్సెలింగ్‌కు హాజరైన తల్లిదండ్రులు

కడప, ఎర్రముక్కపల్లె : బీఫార్మసీ, ఫార్మసీ , బయోటెక్నాలజీ కోర్సుల ప్రవేశాలకు సంబంధించి బైపీసీ ఎంసెట్ 2017 సర్టిఫికెట్లు కౌన్సెలింగ్ ప్రశాంతంగా ప్రారంభమయింది. తొలిరోజు 227 మంది సర్టిఫికెట్లు పరిశీలించారు. కడప ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం బైపీసీ ఎంసెట్ సర్టిఫికెట్లు పరిశీలన కౌన్సెలింగ్ ప్రారంభమయింది. తొలిరోజు ఉదయం ఒకటో ర్యాంకు నుంచి 15000 ర్యాంక్ వరకు మధ్యాహ్నం 15001 నుంచి 30,000 ర్యాంకు వరకు సర్టిఫికెట్లు పరిశీలన నిర్వహించారు. ఈ పరిశీలనలో 227 మంది హాజరై వారి సర్టిఫికెట్లు పరిశీలించుకున్నారు.

నేడు 30,001 నుంచి చివరి ర్యాంకు వరకు

బుధవారం బైపీసీ ఎంసెట్ 2017 సర్టిఫికెట్స్ కౌన్సెలింగ్ 30,001 నుంచి చివరి ర్యాంకు వరకు హాజరుకావాలి.

8 నుంచి కళాశాల ఎంపికల ఆప్షన్స్ నమోదు

మంగళవారం నుంచి ఈ నెల 10వ తేది వరకు కళాశాలల ఎంపికల ఆప్షన్స్ నమోదు చేసుకోవచ్చును.

ప్రశాంతం: ప్రతాప్‌రెడ్డి, కో-ఆర్డినేటర్

బైపీసీ ఎంసెట్ 2017 బి.ఫార్మసి, ఫార్మాడీ, బయోటెక్నాలజి కోర్సులు ప్రవేశాలకు సంబంధించి నిర్వహించిన సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ కౌన్సెలింగ్ ప్రశాంతంగా జరుగుతోందని కో-ఆర్డినేటర్ పికె ప్రతాప్‌రెడ్డి తెఇపారు. అభ్యర్థులు ప్రవేశ రుసుం తప్పకుండా చెల్లించి హాజరు కావాల్సి ఉంటుందన్నారు.

రూ. 1.77 కోట్లతో డ్రైన్లు, రోడ్లు ఏర్పాటు

కడప, ఎర్రముక్కపల్లె : కడప నగర పాలక సంస్థ పరిధిలో రూ. 1.77 కోట్లతో సీసీ డ్రైన్లు, రోడ్లు నిర్మాణం చేసేందుకు కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ తీర్మానించింది. బాలాజీ కాంప్లెక్స్ పై అంతస్తులో హాల్ నెం3,4లకు 33 శాతం పన్నును అధికం విధించి సెప్టెంబర్ 31 వరకు గడువు పొడిగిస్తూ తీర్మానం చేశారు. కడప కార్పొరేషన్ మేయర్ చాంబర్‌లో మంగళవారం కార్పొరేషన్ కార్యదర్శి అధ్యక్షతన స్టాండింగ్ కమిటి సమావేశం జరిగింది. 14వ ఆర్థిక సంఘం నిధులతో పురపాలక సంచాలకుడు (గుంటూరు) ఆదేశాల మేరకు రూ. 1.77 కోట్లతో అభివృద్ధి పనులకు సభ్యులు ఆమోద ముద్ర వేశారు. 4వ డివిజన్‌లో రూ. 12లక్షలతో సీసీ కాల్వ నిర్మాణం చేసేందుకు తీర్మానించారు. రెండో డివిజన్‌లో రూ. 12 లక్షలతో సీసీ కాల్వ, 8వ డివిజన్‌లో రూ. 12 లక్షలతో కాల్వ, 9వ డివిజన్‌లో రూ.12 లక్షలతో సీసీ కాల్వ, 10వ డివిజన్‌లో రూ. 12 లక్షలతో కాల్వ, 48వ డివిజన్‌లో రూ. 12 లక్షలతోకాలువ 7వ డివిజన్‌లో రూ. 12 లక్షలతో కాలువ, 46వ డివిజన్‌లో రూ. 12 లక్షలతో కాలువ, 45 డివిజన్‌లో రూ. 12 లక్షలతో కాలువ నిర్మించాలని తీర్మానించారు. రవీంద్రనగర్ నుంచి కట్టాడ టీస్టాల్ వరకు రూ. 40 లక్షలతో వాటర్ డ్రైవ్ నిర్మించాలని తీర్మానించారు. గండి వాటర్ వర్కులో రూ. 19 లక్షలతో 85 హెచ్‌పీ రెండు మోటార్లు బిగించాలని తీర్మానించారు. 48వ డివిజన్‌లో రామరాజుపల్లె, రామాంజనేయనగర్ రూ. 4.70 లక్షలతో సిమెంటురోడ్డు అంగన్‌వాడీ పాఠశాల నుంచి ఎస్సీ, శ్మశాన వాటిక వరకు రూ. 5.36 లక్షలతో సిమెంటురోడ్డు వేసేందుకు స్టాండింగ్ కమిటీ తీర్మానం చేసింది. ప్రజారోగ్య విభాగంలో పారిశుధ్య పనులకు సంబంధించి 174 మంది ఒప్పంద కార్మికులను 279 జీవో అమలు అయ్యేంత వరకు కాంట్రాక్టు కాల పరిమితి పొడగిస్తున్నట్లు తీర్మానం చేశారు. బాలాజీ కాంప్లెక్స్‌లో రూమ్ నెంబర్ 3,4లకు 33 శాతం పన్ను అధికం విధించి సెప్టెంబర్ 31 వరకు గడువు పొడిగిస్తూ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ సురేష్‌బాబు, కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి డిప్యూటీ కమిషనర్ సుశీల,అడిషనల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.లక్ష్మయ్య, తుంగా విజయలక్ష్మి, సి.వెంకటరమణ, ఎస్ఈ ఉమామహేశ్వరరావు, ఈఈ చెన్నకేశవరావు, దౌలా, ఎంహెచ్‌వో వినోద్‌కుమార్,ఆసీఫ్, మేనేజర్ బాల ఓబయ్య, ఆర్‌వోలు కన్నయ్య, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

స్టాండింగ్ కమిటీలో 13 అంశాలు ఆమోదం



స్టాండింగ్ కమిటీలో మేయర్, కమిషనర్ తదితరులు

13న జిల్లా స్థాయి ఎంపికలు

కడప, స్పోర్ట్స్ : జిల్లా స్థాయి అండర్-4 బాలుర ఫుట్‌బాల్ ఎంపికలు 13 తేదీన మధ్యాహ్నం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫుట్‌బాల్‌కార్యదర్శి ఎన్‌వీపీ అమృత్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలు కడప నగరంలోని డీఎస్ఈ మైదానంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికల్లో వారు 01-01-2003 నుంచి 1-12-2104వ తేది మధ్య జన్మించిన వారై ఉండాలని తెలిపారు.క్రీడాకారులు ఒరిజినల్, జనన ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డు, తీసుకుని రావాలని తెలిపారు. వివరాలకు 8523840811 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

రామయ్యను దర్శించుకోవడం అదృష్టం

సినీ ఆర్టిస్ట్ ప్రదీప్

ఒంటిమిట్ట : రాష్ట్రంలోని గొప్ప చారిత్రక నేపథ్యం కలిగిన ఒంటిమిట్ట కోదండ రామస్వామిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలుగు సినీ ఆర్టిస్ట్ కె.వి.ప్రదీప్ అన్నారు. ఆయన మంగళవారం శ్రీ కోదండ రామస్వామి దేవాలయాన్ని సందర్శించారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి అర్చకులు రాఘవాచార్యులు, పవన్‌కుమార్ ద్వారా ఆలయ చరిత్రను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పురాతన ఆలయాలను సందర్శించడం మధురానుభూతిని కలిగిస్తుందన్నారు. తాను ముద్ద మందారం, నాలుగు స్తంభాల ఆట, రెండు జళ్ళ సీత, దర్శకుడు వంటి సినిమాలతో పాటు మట్టి మనిషి మరికొన్ని సీరియళ్లలో నటించినట్లు ఆయన తెలిపారు.



కోదండరాముని సన్నిధిలో సినీఆర్టిస్ట్ ప్రదీప్

వృద్ధురాలికి మత్తుమందు చల్లి దోపిడీకి యత్నం

ఏడుగురు యువకుల అరెస్టు



వివరాలు తెలుపుతున్న డీఎస్పీ షేక్ మాసూమ్‌బాష

కడప, క్రైం : ఓ వృద్ధురాలిపై మత్తు మందు చల్లి దోపిడీకి ప్రయత్నించిన కేసులో ఏడుగురు యువకులను పాత బైపాస్‌లోని సుబ్బిరెడ్డి కాలేజీ వద్ద చిన్నచౌకు పోలీసులు అరెస్టు చేశారు. చిన్నచౌకు పోలీసుస్టేషన్‌లో మంగళవారం కడప డీఎస్పీ షేక్‌మాసూమ్‌బాష, సీఐ రామక్రిష్ణ, ఎస్ఐ మోహన్‌తో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించి నిందితుల వివరాలు వెల్లడించారు. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన మర్రిపాటికి హజరత్ బాబు ప్రస్తుతం ఫక్కీరుపల్లెలో నివాసం ఉంటూ మోర్‌మార్కెట్ ఎదురుగా సెల్ రిపేర్‌షాపు నిర్వహిస్తున్నాడు. స్నేహితులు, బంధువులతో కలిసి దొంగతనాలకు పాల్పడేందుకు పథకం వేసుకున్నాడు.హైదరాబాద్ నుంచి క్లోరోఫాం, మత్తు మందు తెప్పించుకున్నారు. గత నెల 27వ తేదిన ముత్తరాసుపల్లెలో వెంకటసుబ్బమ్మ అనే వృద్ధురాలి ఇంట్లోకి చొరబడి ఆమెపై యువకులు మత్తుమందు చల్లారు. దీంతో వృద్ధురాలు గట్టిగా కేకలు వేయడంతో దొంగలు అక్కడి నుంచి పరారయ్యారు. ఈ కేసులో హాజరత్‌బాబుతో పాటు పోరుమామిళ్ళకు చెందిన సురేంద్రరెడ్డి, కడప ఓంశాంతి నగర్‌కు చెందిన మన్సూర్‌బాష అలియాస్ అన్వర్ , భద్రాది జిల్లా మాచునూరు మండలం సుందరయ్య నగర్‌కు చెందిన మద్దిరామ్‌మోహన్‌రెడ్డి, అతనిస్నేహితులు వేణు, శ్రీకాంత్‌ను అరెస్టు చేసి వారి వద్ద నుంచి దోపిడీకి పాల్పడిన మత్తు మందును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

పదాలు కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!





బుల్‌ఫైట్ తెలుసు. స్ట్రీట్ ఫైట్ తెలుసు. కానీ ఫుడ్‌ఫైట్ గురించి తెలుసా! వేల మంది ఒకచోట గుమికూడి రోడ్లపై టన్నుల కొద్దీ టొమాటోలు కుమ్మరించి వాటితో కొట్టుకోవడమే ఫుడ్‌ఫైట్. స్పెయిన్ దేశంలోని బ్యునెల్‌లో ఈ ఫుడ్‌ఫైట్ జరుగుతుంది. ప్రతి ఏడాది ఆగస్టు నెల చివరి బుధవారంలో జరిగే ఈ ఫుడ్‌ఫైట్‌ను చూడటానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వెళుతుంటారు.

అతి పెద్ద టొమాటో ఫైట్

బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్‌ట్రాన్, మారె ది డ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.



సందడే సందడి

ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.

ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హహహ' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హ' అంటే ఐదు అని అర్థం. హహహ అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

వైజాగ్ తరహాలో కడప ఆఫీసర్స్ క్లబ్ అభివృద్ధి

రక్తదాన శిబిరం, ప్లాంటేషన్, సింథటిక్ మ్యాట్‌లను ప్రారంభించిన కలెక్టర్





రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ బాబూరావునాయుడు, మొక్కను నాటి నీరు పోస్తూ... సింథటిక్ మ్యాట్‌లో షటిల్ ఆడుతూ...

కడప, కోటిరెడ్డిసర్కిల్: కడప నగరంలోని ఆఫీసర్స్ క్లబ్‌ను వైజాగ్ తరహాలో అభివృద్ధి చేస్తామని, అయితే నిర్వహణాపరంగా ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వవద్దని కలెక్టర్ బాబూరావునాయుడు పాలకవర్గ సభ్యులకు సూచించారు. మంగళవారం కడప ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మొక్క నాటారు. ఆ తరువాత ఇండోర్ షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులో ఏర్పాటు చేసిన సింథటిక్ మ్యాట్‌ను ప్రారంభించారు. క్లబ్ ఆవరణంలో 9 రకాలకు సంబంధించిన గేమ్స్ విభాగాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అన్ని హంగులతో ఉండే విధంగా అంచెలంచలుగా అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. గతంలో పనిచేసిన కలెక్టర్లు క్లబ్ అభివృద్ధికి దోహదపడ్డారన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఉండేలా కొత్త కార్యక్రమాలను ఏర్పాటు చేసి అధిక సంఖ్యలో కడప ఆఫీసర్స్ క్లబ్‌కు వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఇందుకు క్లబ్ సభ్యులు కూడా చొరవ తీసుకుని మరింతమంది సభ్యుల ప్రవేశాలకు అవకాశం కల్పించాలన్నారు. క్లబ్ నిర్వహణలో ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వవద్దన్నారు. అలాగే ఎలాంటి వ్యతిరేక వార్తలు రాకుండా ఉండాలంటే నిర్వహణాపరంగా సమస్య ఉండకూదని తెలిపారు.



పట్టుపోగుల పవన్‌కుమార్‌ను సన్మానిస్తున్న కలెక్టర్

కాగా తొలుత కలెక్టర్ ప్రారంభించిన రక్తదాన శిబిరంలో సుమారు 100 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలను కలెక్టర్ అభినందించారు. కొత్తగా ఏర్పాటు చేసిన సింథటిక్ మ్యాట్‌లో కలెక్టర్ బాబూరావునాయుడు షటిల్ అడి ప్రోత్సహించారు. కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్ నాగేశ్వరావు, క్లబ్ కార్యదర్శి, బీసీ, కాపు కార్పొరేషన్ ఈడీ రామచంద్రారెడ్డి, కోశాధికారి గురుప్రసాద్, డీటీసీ బసిరెడ్డి, డ్వామా పీడీ విజయకుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డి, జడ్పీ డిప్యూటీ సీఈవో ఖాదర్‌బాష, ఏపీఎంఐపీ పీడీ మధుసూదన్‌రెడ్డి, డీఎంహెచ్‌వో మోక్షేశ్వరుడు, సీపీవో తిప్పేస్వామి, డీఐసీ జీఎం చాంద్‌బాష, బ్లడ్2లివ్ వ్యవస్థాపకుడు పవన్‌కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

తగ్గింపు ధరలతో యూరియా విక్రయాలు

మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ లూథ్రారెడ్డి

కడప, కోటిరెడ్డిసర్కిల్: ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా జిల్లాలో రైతాంగానికి తగ్గింపు ధరలకే యూరియా విక్రయాలు చేపట్టామని మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ లూథ్రారెడ్డి తెలిపారు. 50 కిలోల బస్తా తగ్గింపు ధరతో రూ.240 లకే అందిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశం సెప్టెంబరు 30వ తేదీ వరకే ఉంటుందన్నారు. అయితే సంబంధిత డీలర్లు, పీఏసీఎస్‌ల ప్రతినిధులు, ఆగ్రోస్ సంస్థల నిర్వాహకులు నేరుగా జిల్లా మార్క్‌ఫెడ్ కార్యాలయాన్ని సంప్రదించి దరఖాస్తు చేసుకుని ఇండెంట్‌కు సరిపడా మొత్తాన్ని చెల్లించిన వారికి ఉచిత డెలివరీ సౌకర్యం కల్పిస్తామన్నారు. గతంలో ఏవో, ఏడీఏ, జేడీఏ ద్వారా డీలర్లు దరఖాస్తు చేసుకుని సరుకు తీసుకునేవారని అయితే ఆ పద్ధతులకు స్వస్తి చెప్పారన్నారు. ఎవరైనా నేరుగా మార్క్‌ఫెడ్ కార్యాలయానికే రావాల్సి ఉంటుందన్నారు.

ఉప రాష్ట్రపతి వెంకయ్యను సన్మానించిన పుత్తా



ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడును సన్మానిస్తున్న పుత్తా నరసింహారెడ్డి

వల్లూరు : భారతదేశ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడును కమలాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డి నెల్లూరులో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా అత్యున్నత పదవిని అలంకరించిన వెంకయ్యకు శాలువ కప్పి పూలమాల వేసి అభినందనలు తెలియజేశారు. మన రాష్ట్రానికి చెందిన వెంకయ్యకు ఉప రాష్ట్రపతి పదవి రావడం మన తెలుగు ప్రజల అదృష్టమని పుత్తా నరసింహారెడ్డి అన్నారు.

అంతర్జాతీయ ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్‌కు

రాజేంద్రరెడ్డికి ఆహ్వానం

బద్వేలు : అంతర్జాతీయ ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్ వ్యవసాయ ఇంజినీరింగ్ సరికొత్త పోకడలను వెలుగులోకి తేవడమే లక్ష్యంగా ఈనెల 10, 11 తేదీల్లో బెంగుళూరులోని నిమ్‌హాన్స్ ప్రాంగణంలో ఇండియన్ టెక్నాలజి కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే సదస్సుకు నారాయణ ఇ-టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్రరెడ్డికి ఆహ్వానం వచ్చినట్లు మంగళవారం ఆయన విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ పంటల సాగులో విత్తనం వేయడం దగ్గరి నుంచి వనరుల అవసరం మేరకు పొదుపుగా తగిన సమయంలో వినియోగించడం, మట్టిలో తేమను తెలిపే సెన్సార్లు, వివిధ పనులను చక్కబెట్టే రోబోట్, డ్రోన్ల వినియోగం, ఇంటర్నెట్ ఆధారిత అప్లికేషన్ల ద్వారా దిగుబడులు పెంపొందించడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు రాబట్టే మెరుగైన మార్కెట్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్, ఇక్రిషాట్, నాబార్డ్ తదితర సంస్థల భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ అంతర్జాతీయ సదస్సుకు హాజరుకావడం దేశానికే గర్వకారణమని భావిస్తున్నానని ఆయన అన్నారు. వరిలో గ్జైనలేజ్ అనే ఎంజైమ్ మీద ప్రయోగం కొనసాగించానని, ఈ ఎంజైమ్ వలన పంట దిగుబడి పెరుగుతుందన్నారు. నీటి నిరోధకత, కాలపరిమితి తగ్గి పంట దిగుబడి రెట్టింపు అవుతుందన్నారు. రైతుల ఆత్మహత్యలే తనను ఈ ప్రయోగం చేసేందుకు ప్రేరేపించాయని ఆయన అన్నారు. ఈ పరిశోధనకు సహకరించిన ఫౌండర్ డాక్టర్ పి.నారాయణ, ఎండీ సింధూర, రామ్మోహన్‌రెడ్డి, తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రరెడ్డి

ఆంధ్రజ్యోతి
13
పులివెందుల
కడప ● బుధవారం 9 ఆగస్టు 2017
పులివెందుల ● తొండూరు ● వేముల ● వేంపల్లె ● లింగాల ● సింహాద్రిపురం ● చక్రాయపేట

నంద్యాలలో పులివెందుల తెదేపా నేతలు



పులివెందుల టౌన్: నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి విజయం కోసం పులివెందుల తెదేపా నేతలు కృషి చేస్తున్నారు. పులివెందుల పట్టణ అధ్యక్షుడు మహబూబ్‌బాషా, మరికొందరు నంద్యాలలోని 31వ వార్డులో ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటువేయాలని అభ్యర్థించినట్లు పులివెందుల పట్టణ అధ్యక్షుడు మహబూబ్‌బాషా తెలిపారు. తెదేపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన, అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించామన్నారు. మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించామని చెప్పారు. ఖచ్చితంగా తెదేపా అభ్యర్థి విజయం సాధిస్తారని సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వారన్నారు.

అడ్డదిడ్డంగా పార్కింగ్



పెరుగుతున్న వాహనాల రద్దీ ● కేటాయించని పార్కింగ్ స్థలాలు
నిరంతరం పెరుగుతున్న ట్రాఫికర్

పులివెందుల టౌన్: పట్టణంలో పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో వాహనదారులు అనేక రకాల అవస్థలు పడుతున్నారు. వాహనాలు నిలిపేందుకు ప్రత్యేకించి స్థలం లేకపోవడంతో రోడ్డుపైనే వాహనాలు నిలుపుతున్నారు. ఫలితంగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. పాదచారులు సైతం వెళ్లేందుకు మార్జిన్ లేకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నామని వాపోతున్నారు. కొన్నేళ్లుగా పట్టణ జనాభాకు అనుగుణంగా ట్రాఫిక్ కూడా పెరిగింది. పట్టణంలో పలు ప్రధాన సెంటర్లలో మరీ అధ్వానంగా తయారైంది. పూలంగళ్ల సర్కిల్‌లో నిత్యం వాహనాలు, ప్రజలతో రద్దీగా ఉంటోంది. ఇక్కడి నుంచే ఆర్టీసీ బస్టాండ్‌కు బస్సులు వెళ్లే రోడ్డు కాబట్టి ఈ ప్రదేశంలో అడ్డదిడ్డంగా వాహనాలు నిలిపివేయడంతో ఇబ్బందులు తప్పడం లేదు. పార్నపల్లెరోడ్డు వద్ద పరిస్థితి వర్ణణాతీతం. ధర్మవరం, అనంతపురం, ముదిగుబ్బకు వెళ్లే ప్రయాణికులు ఈ సెంటర్ నుంచే బస్సు ఎక్కుతారు. పార్నపల్లె, బత్తలపల్లె, లింగాలకు వెళ్లే ప్రజల కోసం ఆటోవాళ్లు కూడా బస్సులతో పోటీపడుతుంటారు. పాతబస్టాండ్ సమీపంలో బీఎస్ఎన్ఎల్ వద్ద పార్కింగ్ లేకపోవడంతో ట్రాఫిక్ సమస్య పూర్తిగా ఏర్పడుతోంది. ఇక్కడి నుంచి బలపనూరు, ముద్దనూరు, సింహాద్రిపురం ప్రయాణికుల కోసం ఆటోలు, జీపులు, తుఫాన్‌లు ఇక్కడ నిలుపుతుంటారు. దీంతో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటోంది. పార్కింగ్ స్థలాన్ని కేటాయించమని ఎప్పటి నుంచో ప్రభుత్వాన్ని అడుగుతున్నా తమ బాధను వినిపించుకోలేదని, తప్పని పరిస్థితుల్లో రోడ్డు పక్కనే నిలపాల్సి వస్తోందని ఆటో వాళ్లు వాపోతున్నారు. బస్సులు ఆర్టీసీ బస్టాండ్ నుంచి బయటకు వచ్చేసమయంలో కూడా ఇరువైపులా ఆటోలు ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పాతబస్టాండ్ వద్ద ప్రొద్దుటూరు, తాడిపత్రి నుంచి వచ్చే బస్సులు ఈ సెంటర్‌లో రోడ్డు మధ్యలో నిలిపి ప్రయాణికులను దింపుతున్నారు. ఈ ప్రదేశాల్లో బస్సులు నిలపకుండా నేరుగా బస్టాండ్ వద్ద నిలపాలన్న ఆదేశాలున్నా పాటించకపోవడం గమనార్హం. పూలంగళ్ల సర్కిల్, పొట్టిశ్రీరాముల విగ్రహం వద్ద కూడా ఇదే పరిస్థితి. ఈ సెంటర్ నుంచి ప్రభుత్వ ఆస్పత్రి, పోలీస్‌స్టేషన్, తదితర కార్యాలయాలు వెళ్లేవారితో రద్దీగా ఉంటుంది. ఈ సెంటర్‌లో కూడా పార్కింగ్ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. పాత బస్టాండ్ సమీపంలో మార్కెట్‌లోకి వెళ్లాలంటే పార్కింగ్ స్థలం లేక ఎక్కడ వాహనాలు నిలుపుదల చేయాలో తెలియక వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.

ఇదే కోవలో ముద్దనూరు రోడ్డు, శ్రీరామహాల్ రోడ్డు, బంగారు అంగడి వీధి సెంటర్లలో పార్కింగ్ స్థలాలు లేక వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, మార్కెట్ ప్రాంతాల్లో, గుడి సమీపాల్లో, పెద్ద భవనాలు, ఆస్పత్రులకు అనుమతి ఇచ్చే సమయంలో తప్పనిసరిగా పార్కింగ్ స్థలం ఉండాల్సి ఉండగా పట్టణంలో ఈ నిబంధనలు పాటించడం లేదని విమర్శిస్తున్నారు. పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టిసారించాలని వాహనదారులు కోరుతున్నారు.



రోడ్డుకు ఇరువైపులా నిలిపిన వాహనాలు

ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందాలి



పులివెందుల టౌన్: వృత్తిలో రాణిస్తూ ప్రజల మన్ననలు పొందాలని పులివెందుల టౌన్ సీఐ ప్రసాద్ అన్నారు. పులివెందుల పోలీసుస్టేషన్ నుంచి బదిలీ అయిన కానిస్టేబుళ్లను సన్మానించారు. కార్యక్రమంలో సీఐ ప్రసాద్ హాజరై కానిస్టేబుళ్ల విధులపట్ల అంకిత భావంతో పనిచేశారని బదిలీపై వెళ్లిన చోట కూడా మంచిగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలను కలిగి ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. బదిలీపై వెళ్లిన ఏడుగురు కానిస్టేబుళ్లకు మిఠాయిలు తినిపించి సత్కరించారు. ఎస్ఐ గోపీనాథ్ మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంతో ఉండాలని, ప్రజలతో మంచిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రభాకర్, హెడ్‌కానిస్టేబుల్ సహదేవరెడ్డి, పాల్గొన్నారు.

రుణాలకు ఇంటర్వ్యూలు

వేంపల్లె: వేంపల్లె మండలంలో 2017-18కి మంజూరైన రుణ యూనిట్లకు 10, 11 తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకటరమణయ్య తెలిపారు. 10న గురువారం వేంపల్లె ఎస్‌బీఐ, సిండికేట్‌బ్యాంకు, ఇడుపుల ఎస్‌బీహెచ్ దరఖాస్తు చేసుకున్నవారికి ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. 11న శుక్రవారం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, అలవలపాడు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, వేంపల్లె ఆంధ్రాబ్యాంకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. గతేడాది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని రుణాలు మంజూరుకాని అభ్యర్థులు కూడా ఈ ఇంటర్వ్యూలో పాల్గొనవచ్చని ఎంపీడీఓ తెలిపారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యం



చెత్తను ఊడుస్తున్న విద్యార్థినులు

పులివెందుల టౌన్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటామని ఫుడ్ అండ్ సైన్స్ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ ఎస్. కలీముల్లా పేర్కొన్నారు. మంగళవారం కళాశాల విద్యార్థులచే బ్రాహ్మణపల్లెలో స్వచ్ఛత పక్వాడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు వీధుల్లో చెత్తను తొలగింపు, బ్లీచింగ్ చేయడం వంటి కార్యక్రమాలను చేపట్టారు. గ్రామస్థులకు పరిశుభ్రతపైన అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్యాలు దరిచేరవని కళాశాల అసోసియేట్ డీన్ కలీముల్లా అన్నారు. ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ అరుణ, శ్రీకాంత్, జయమ్మ, అరుణకుమారి పాల్గొన్నారు.

చంద్రన్న బీమా నమోదు చేసుకోవాలి

వేంపల్లె: చంద్రన్న బీమా పథకం కింద నమోదు కానివారు మండల వాసులు నమోదు చేయించుకోవాలని ఏపీఎం ఖాదర్‌వల్లి తెలిపారు. గ్రామ సమాఖ్య ప్రతినిధులు అర్హులైన ప్రతి ఒక్కరికీ తెలియజెప్పి నమోదు చేయించాలని కోరారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో గ్రామ సమాఖ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ 17వ తేదీ నుంచి చంద్రన్న బీమా పథకంలో పేర్లు నమోదు చేసుకోవచ్చని ప్రకటించారు.

11న ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 11వ తేదీన పులివెందుల వెలుగు కార్యాలయంలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు ఉంటాయని, ఏపీఎం ఖాదర్‌వల్లి, జాబ్‌రిసోర్స్ పర్సన్ చంద్రబాబు తెలిపారు. గ్రామీణ వికాస కేంద్రంలో ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉద్యోగానికి ఈ ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. 10వ తరగతి, ఆపైన అర్హత ఉన్న నిరుద్యోగ అభ్యర్థులు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అర్హులందరికీ పక్కాగృహాలు మంజూరు
● రెండు గ్రామాల్లో టీడీపీ గ్రామసభలు



ఐక్కన్నగారిపల్లె గ్రామసభలో మాట్లాడుతున్న షబ్బీర్

వేంపల్లె: అర్హులైన ప్రతి ఒక్కరికీ పక్కాగృహాలు మంజూరు చేయిస్తామని మండల టీడీపీ అధ్యక్షుడు షబ్బీర్ పేర్కొన్నారు. మండలంలోని ఐక్కన్నగారిపల్లె, గిడ్డంగివారిపల్లె గ్రామాల్లో మంగళవారం టీడీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభల్లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతలవారీ పక్కాగృహాలు అందుతాయన్నారు. ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, సతీష్‌రెడ్డి పీపీ పీరా, మార్కెట్‌యార్డు డైరెక్టర్ గణేష్‌నాయక్, రవీంద్ర, రవినాయక్, గిడ్డంగివారిపల్లె సుధాకర్‌రెడ్డి, ఓబులేసు, శంకర్ పాల్గొన్నారు.

సినిమా గైడ్

పులివెందుల	
మారుతి	: ఫిదా
లక్ష్మీ	: నక్షత్రం
రాఘవేంద్ర	: వైశాఖం
శ్రీనివాస	: గౌతంనంద
సుజాత	: దర్శకుడు
వేంపల్లె	
తిరుమల	: నిన్నుకోరి
వెంకటేశ్వర	: ఫిదా
నూర్జహాన్	: గౌతంనంద

చంద్రన్న బీమా నమోదు చేసుకోవాలి

వేంపల్లె: చందన్న బీమా పథకం కింద నమోదు కాని మండల వాసులు నమోదు చేయించుకోవాలని ఏపీఎం ఖాదర్‌వల్లి తెలిపారు. గ్రామ సమాఖ్య ప్రతినిధులు అర్హులైన ప్రతి ఒక్కరికీ తెలియజెప్పి నమోదు చేయించాలని కోరారు. మంగళవారం వెలుగు కార్యాలయంలో గ్రామ సమాఖ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ 17వ తేదీ నుంచి చంద్రన్న బీమా పథకంలో పేర్లు నమోదు చేసుకోవచ్చని ప్రకటించారు.

జాతీయ ఉర్దూ సదస్సుకు సత్తార్ ఫైజీ



మైదుకూరు : డాక్టర్ అబ్దుల్‌హఖ్ ఉర్దూ యూనివర్సిటీ కర్నూలు, కేంద్ర ప్రభుత్వ హెచ్‌ఆర్డీ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయ ఉర్దూ సదస్సుకు మైదుకూరులోని ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయుడు సత్తార్ ఫైజీకి ఆహ్వానం అందింది. నేటినుంచి రెండు రోజుల పాటు ఉర్దూ సెమినార్‌లో ఉర్దూ గజల్ భూత కాలం, భవిష్యత్ కాలం అన్న అంశంపై దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి 24 మంది సాహిత్యవేత్తలు పాల్గొంటారని, అందులో తనకు ఆహ్వానం అందడం సంతోషంగా ఉందని సత్తార్ ఫైజీ పేర్కొన్నారు. గతంలో కూడా అనేక ప్రాంతాల్లో పాల్గొని ప్రశంసలు పొందానని ఆయన తెలిపారు.

వాసవీ స్కూల్‌లో అగ్నిమాపక విన్యాసాలు



ప్రమాదంపై వివరిస్తున్న అగ్నిమాపకాధికారి

మైదుకూరు: పట్టణంలోని వాసవీ హైస్కూల్‌లో మంగళవారం అగ్నిమాపక విన్యాసాలు ప్రదర్శించారు. స్థానిక అగ్నిమాపక అధికారి వరదరాజులు తమ సిబ్బందితో పాఠశాలకు చేరుకొని అగ్ని ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎదుర్కోవాల్సిన పరిస్థితులు, నివారణ చర్యలను ప్రయోగాత్మకంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణారెడ్డి, అగ్నిమాపక సిబ్బంది పి.సుబ్బారావు, ఓబుళపతి, పవన్ కుమార్, కృష్ణానాయక్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యాసంస్థల బంద్



మాట్లాడుతున్న పవన్ కుమార్

మైదుకూరు : విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ నెల 10న కేజీ నుంచి పీజీ వరకు విద్యా సంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి పవన్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలను, సంక్షేమ వసతి గృహాలను మూసివేస్తుందని ఆరోపించారు. వసతి గృహాల్లో మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, మాతృభాషలో విద్యాబోధన కొనసాగించాలని, కార్పొరేట్ సంస్థల్లో ఫీజులు తగ్గించాలని ప్రధాన డిమాండ్లతో బంద్ చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని విద్యా సంస్థలు బంద్ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల మధ్యే మురుగునీరు

● పొంచి ఉన్న సీజనల్ వ్యాధులు ● చోద్యం చూస్తున్న అధికారులు



సగం వరకే వేసిన సిమెంటు రోడ్డు



నివాసాల మధ్యనే నిలిచి ఉన్న మురికి నీరు

మైదుకూరు రూరల్: ఇళ్ల మధ్యనే మురుగునీరు ఎప్పుడు నిలిచి ఉన్నా పట్టించుకొనే నాథుడే కరువయ్యారని వినాయకనగర్-2 కాలనీ వాసులు వాపోతున్నారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలో బద్వేల్ రోడ్డులోని వాసవీనగర్ పక్కనే ఉన్న వినాయకనగర్-2 వీధిలోని ప్రజలు అసౌకర్యాల నడుమ జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ నడిబొడ్డున తమ కాలనీ ఉన్నా వసతులు మాత్రం కరువయ్యాయని స్థానికులు తెలుపుతున్నారు. వీధి చివర మురుగునీరు నెలల తరబడి నిలబడి ఉందని ఎన్నిసార్లు మున్సిపాలిటీలోని అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని తెలుపుతున్నారు. అసలే వర్షాకాలం మురుగునీరుకు వర్షపునీరు తోడే ఇళ్లలోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలుపుతున్నారు. గతంలో కూడా మురుగునీరు ఇళ్లలోకి వస్తే ఎత్తిపోసుకోలేక ఇబ్బందులకు గురయ్యామని స్థానికులు తెలుపుతున్నారు. అంతేకాకుండా చీకటి పడితే చాలా దోమలతో ఇంటి తలుపులు మూసుకోవలసిందేనని, దోమల దాటికి ఈ పాటికే ఆసుపత్రులు తిరుగుతున్నామని వారు చెబుతున్నారు. వీధులలో పైప్ లైన్ కూడా కొంత దూరం మాత్రమే ఉందని, దీంతో తాగునీటితో కష్టతరమౌతుందని తెలుపుతున్నారు. వీధిలో ఇంత వరకు ఒక్క కరెంటు స్తంభం కూడా లేదు. పక్క వీధి నుంచి కరెంటు వైర్లు లాక్కొని ఇండ్లలో విద్యుత్ దీపాలు వెలిగించుకొంటున్నామని తెలుపుతున్నారు. సిమెంటు రోడ్డు కూడా కొంత వరకే ఉండటంతో రాత్రి పూట నడవాలంటే చాలా ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు చెబుతున్నారు. మున్సిపాలిటీకి అన్ని రకాల పన్నులు కడుతున్నప్పటికీ మాకు కనీస మౌలిక వసతులైనా కల్పించడండని వారు కోరుతున్నారు.

దోమలతో రోగాల బారిన పడుతున్నాం



మా వీధిలో సంసారం చేయాలంటే అది కత్తి మీద సాములాంటిది. చీకటి పడితే చాలా విపరీతంగా దోమలు ఇంట్లోకి వస్తాయి. పోయిన సంవత్సరం మా ఇంట్లోని వాళ్లంతా విషజ్వరాలతో ఆసుపత్రి పాలయ్యాము. మా ఇళ్ల మధ్యలో నుంచి మురుగునీరు పోయేటట్లు ఏదైనా మార్గం చూడండి సారూ. మున్సిపాలిటీ వాళ్లకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు.

- సుబ్బమ్మ, వినాయకనగర్-2

నేడు కలెక్టర్ రాక

సంబేపల్లె: సంబేపల్లె ప్రాంత రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వారాంతపు సంత మార్కెట్ సముదాయ భవన నిర్మాణాలను నేడు కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంబేపల్లె సర్పంచ్ నాగేశ్వర్‌నాయుడు తెలిపారు. దీంతో పాటు పాడి రైతులకు కలెక్టర్ ప్రత్యేక నిధుల కింద మంజూ రు చేసిన పాడి ఆవులను పరిశీలించి సం బంధిత రైతులతో మాట్లాడనున్నట్లు తెలిపారు. పాడి రైతులకు అందుబాటులో ఉండే విధంగా పాలడైరీ కేంద్రం ప్రారంభోత్సవం చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పరిశీలన నల్లగంగమ్మ ఆలయ ఆవరణలో మొక్కల పెంపకం కార్యక్రమం చేపట్టనున్నారు. అనంతరం ప్రభుత్వ కార్యలయాల్లో అధికారులతో అభివృద్ధి చర్చలు జరపనున్నట్లు తెలియజేశారు. కలెక్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజలు, రైతులు హారుకావాలని కోరారు.

ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందాలి



కానిస్టేబుళ్లను సన్మానిస్తున్న దృశ్యం

పులివెందుల టౌన్: వృత్తిలో రాణిస్తూ ప్రజల మన్ననలు పొందాలని పులివెందుల టౌన్ సీఐ ప్రసాద్ అన్నారు. పులివెందుల పోలీసుస్టేషన్ నుంచి బదిలీ అయిన కానిస్టేబుళ్లను సన్మానించారు. కార్యక్రమంలో సీఐ ప్రసాద్ హాజరై కానిస్టేబుళ్లు విధులపట్ల అంకిత భావంతో పనిచేశారని బదిలీపై వెళ్లిన చోట కూడా మంచిగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలను కలిగి ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. బదిలీపై వెళ్లిన ఏడుగురు కానిస్టేబుళ్లకు మిఠాయిలు తినిపించి సత్కరించారు. ఎస్ఐ గోపీనాథ్ మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంతో ఉండాలని, ప్రజలతో మంచిగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రభాకర్, హెడ్‌కానిస్టేబుల్ సహదేవరెడ్డి, పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 సీట్లు కేటాయించాలి

ప్రొద్దుటూరు టౌన్: 2009లో అమలులోకి వచ్చిన విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు 25 సీట్లను పేద పిల్లలకు కేటాయించాలని ఎంఈవో బి.సావిత్రమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 4 శాతం, అనాథలు, వీధి పిల్లలకు 5 శాతం, ఆర్థికంగా వెనుబడిన, మైనార్టీ పిల్లలకు ఆరు శాతం సీట్లు మొత్తం 25 శాతం సీట్లు రిజర్వేషన్ చేయాలని సూచించారు. ప్రభుత్వ గుర్తింపు ఉన్న ప్రైవేటు పాఠశాలలన్నీ రెండు రోజుల్లోపు ఎంఆర్సీ సెంటర్‌కు విద్యార్థుల వివరాలను తెలియజేయాలని కోరారు.

సినిమా గైడ్
ప్రొద్దుటూరు

సుధ :	గౌతమ్‌నంద
వెంకటేశ్వర :	నక్షత్రం
బీవీఎస్:	దువ్వాడ జగన్నాథమ్
ఆరవేటి:	నక్షత్రం
అర్చన :	సతీలీలావతి
చాంద్ :	అంధగాడు
సినీ హబ్: స్క్రీన్-1:	ఫిదా
స్క్రీన్ -2 :	దువ్వాడ జగన్నాథం
స్క్రీన్ -3 :	వాసుకి

హలో.. ఆంధ్రజ్యోతి

● మీకు సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.

- ● ప్రొద్దుటూరు - 9985411190
- ● పుట్టపర్తి సర్కిల్, - 9000885325
- ● క్రైం - 9490633105
- ● కల్చరల్ - 9966349431
- ● టౌన్ - 9866885470
- ● ప్రొద్దుటూరు అర్బన్ -8341751401
- ● రాజుపాళెం - 9642093626

మద్యం షాపులను తొలగించాలి

ప్రొద్దుటూరు టౌన్: విద్యాసంస్థల వద్ద ఏర్పాటు చేసిన మద్యం షాపులను తొలగించాలని పీడీఎస్‌యూ, బీఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూ, ఎమ్మార్పీఎస్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. భగత్‌సింగ్ కాలనీలో ఏర్పాటు చేసిన మద్యం షాపులను తొలగించాలని మంగళవారం విద్యార్థులతో కలిసి ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు రమేష్, ఓబులేసులు మాట్లాడుతూ భగత్‌సింగ్ కాలనీలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఎయిడెడ్ డిగ్రీ, ఇంటర్ కళాశాలలు, ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలతోపాటు ప్రైవేటు పాఠశాల, ముస్లింలు పార్థనలు నిర్వహించుకునే ఈద్గా ఉన్నాయని, విద్యాసంస్థలకు సమీపంలో మద్యం షాపులను నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేశారన్నారు. స్టేట్ హైవే రోడ్డులో 500 మీటర్లలోపు మద్యం షాపులు ఏర్పాటు చేయరాదనే సుప్రీం కోర్టు తీర్పు ఉన్నా షాపులను ఏర్పాటు చేశారన్నారు. షాపులు ఉన్న రోడ్డు స్టేట్ హైవే రోడ్డుగా గుర్తిస్తూ ఆర్‌అండ్‌బీ ఈఈ, ఎక్సైజ్ సీఐకి సర్టిఫికెట్‌కూడా ఇచ్చారన్నారు. ఈ మద్యం షాపుల వల్ల మహిళలు, విద్యార్థులు ప్రతినిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా మద్యం షాపులను తొలగించాలని, లేదంటే ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎక్సైజ్ సూపరింటెండెంట్ బాలకృష్ణకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ నాయకులు జయరాజు, సుబ్బు, ఎన్ఎస్‌యూ నాయకులు చంద్ర, దస్తగిరి, ఎమ్మార్పీఎస్ పట్టణాధ్యక్షులు నరసింహులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న విద్యార్థులు

మద్యం వ్యతిరేక ఐక్యవేదిక కన్వీనర్‌గా పద్మ



ప్రొద్దుటూరు అర్బన్: ప్రొద్దుటూరులోని వసంతపేట ఏరియాలో ఇళ్లు, బళ్లు, గుళ్ల మధ్య నిబంధనలకు విరుద్ధంగా పెట్టిన ఐదు మద్యం దుకాణాలను తొలగించాలని మద్యం వ్యతిరేక ఐక్యవేదిక కన్వీనర్‌గా పద్మ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తొగటవీర కల్యాణ మండపంలో ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలో మ ద్యం వ్యతిరేక ఐక్యవేదిక ఏర్పాటు అయింది. ఈ సందర్భంగా జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆగస్టు 10న మద్యం దుకాణాలు తొలగించాలని ఎక్సైజ్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టాలని తీర్మానించారు. ఈ సమావేశంలో ప్రజా చైతన్య సమాఖ్య బొర్రా రామాంజనేయులు సీపీఐ రామయ్య, సుబ్బరాయుడు, సీపీఎం సత్యం, వైసీపీ మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు నజీర్, విరసం కార్యదర్శి వరలక్ష్మి, జింకా జయప్రకాష్, సందు శివనారాయణ, జిలాన్, తొగటవీర నేత బంగారు రఘురామయ్య, ఉద్యోగుల సంఘం నాయకులు లక్ష్మినారాయణ, జింకా సుబ్రమణ్యం పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థినుల ఎంపిక



విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేస్తున్నకమిషనర్

ప్రొద్దుటూరు టౌన్:ఇటీవల జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌పోటీల్లో ప్రతిభ కనబరచిన వైవీఎస్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూలు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులకు మున్సిపల్ కమిషనర్ శేషన్న సర్టిఫికెట్లు, మెడల్స్ ప్రదానం చేశారు. షాట్‌పుట్, లాంగ్‌జంప్, 100, 400, 800 మీటర్ల రన్నింగ్‌లలో రాణి, చాంద్‌బీ, అనిత, లక్ష్మీదేవి, మల్లేశ్వరి, వరలక్ష్మి, జ్యోతిప్రియ, నాగేశ్వరిలు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను అభినందించారు. అనంతరం విద్యార్థినులకు నిర్వహించిన కబడ్డీ మ్యాచ్‌ను కమిషనర్ తిలకించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ అబిద్ హుస్సేన్, హెడ్మాస్టర్ కాశీప్రసాద్‌రెడ్డి, పీఈటీ లక్ష్మీదేవి, స్నేహశ్రీ వాలంటీర్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు మణిశయన, మాకం సురేష్ పాల్గొన్నారు.

ఎంవీఐలు ఇబ్బందులు పెడుతున్నారంటూ లారీ యజమానుల ఆందోళన

ప్రొద్దుటూరు క్రైం : ఎఫ్‌సీ విషయమై ఎంవీఐలు ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ లారీ యజమానులు అందోళనకు దిగారు. మంగళవారం స్థానిక ఆర్టీవో కార్యాలయంలో వారు ధర్నా చేపట్టారు. వీరి ఆందోళనకు సీ పీ ఎం నాయకులు, ఆనుబంధ ఆటో కార్మిక నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా లారీ యజమానుల సంఘం నాయకులు మాట్లాడుతూ చిన్న చిన్న వాటికి ఎంవీఐ చాలా ఇబ్బంది పెడుతున్నారని, అద్దం చివరలో చిన్న దెబ్బ తగిలి ఉన్నా, అద్దం మార్చాలని అంటున్నారని, అద్దం కొనాలంటే రూ. 30వేలు అవుతుందని చెబుతున్నారు. అంతేగాకుండా లారీలకు ఒక చోట రంగు వెలిసి ఉంటే, పూర్తిగా రంగు వేయించుకుని రావాలని చెప్పి ఎఫ్‌సీ చేయకుండా పక్కన పెడతున్నారని ఆరోపించారు. ఆర్టీవో రవూఫ్, ఎంవీఐలు ఆందోళనకారులతో మాట్లాడారు. నిబంధనల ప్రకారం లేకపోతే ఏవిధంగా ఎఫ్‌సీ చేస్తామని చెబుతున్నారు. న్యాయం చేస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు.



ధర్నా చేస్తున్న లారీ యజమానులు

కార్మికులపై కక్ష కట్టిన ప్రభుత్వాలు

ప్రొద్దుటూరు క్రైం: రోజుకొక జీవో తెస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో కార్మికులను వేదింపులకు గురి చేస్తున్నాయని ఆటో శ్రీను విమర్శించారు. 894 జీవోను రద్దు చేయాలని కోరుతూ ఆర్టీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా ఎఫ్‌సీ అయిన తర్వాత రోజు నుంచి రూ.50 ఫైన్ విధిస్తున్నారని, దీంతో ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ టో కార్మికులు ప్రైవేటు ఫైనాన్సర్ల వద్ద అ ప్పులు చేసి ఆటోలు కొని నిర్వహించుకుంటున్నారని, వారి వడ్డీలు చెల్లించడానికే ఇ బ్బంది పడుతున్నారని ఆర్టీవో, ఆర్టీసీ, పోలీసులు దాడులు చేస్తుండటంతో ప్రయాణికులు ఆటోలు ఎక్కడంలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం 894 జీవోను రద్దు చేయాలని, లేదంటే వచ్చ ఎన్నికల్లో ఈ ప్రభుత్వాలకు ఆటో కార్మికులు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సుంకన్న, సుబ్రమణ్యం, గురప్ప, హుస్సేన్‌బాష, సాయి పాల్గొన్నారు.

మహిళపై దాడి

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు మండలంలోని అంబవరం గ్రామంలో మంగళవారం సాయంత్రం సాలమ్మపై దాడి జరిగింది. పోలీసుల వివరాల మేరకు తొర్రివేముల సాలమ్మ మండలంలోని అంబవరం గ్రామానికి చెందినది. చెల్లెలు సిద్దమ్మ వద్దకు చిలకా బాలుడు అనే వ్యక్తి వచ్చి బెదిరిస్తుండగా బాధితురాలు అడ్డుపడింది. వెంటనే ఆయన ఆమె తలపై కట్టెతో మోదాడు. తీవ్రంగా గాయపడిన బాధితురాలిని జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ భూషణం తెలిపారు.

అవీ.. ఇవీ

నంద్యాల టీడీపీ అభ్యర్థికి మద్దతుగా ప్రొద్దుటూరులో ప్రచారం

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్: నంద్యాల ఉప ఎన్నికల ప్రచారానికి ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ నేతలు పలువురు తరలి వెళ్లారు. టీడీపీ అభ్యర్థి గెలుపునకు మద్దతుగా ప్రొద్దుటూరుకు చెందిన ఆ పార్టీ నాయకులు రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ మల్లెల లింగారెడ్డి, ప్రొద్దుటూరు ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బద్వేలు శ్రీనివాసులరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి విజయభాస్కర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి నంద్యాల వరదరాజులరెడ్డి, పలువురు పార్టీ నేతలు నంద్యాలలో ప్రచారం చేస్తున్నారు. వీరంతా తమ వర్గీయులు అనుచరులతో తరలి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. వీరిలో కొంతమంది అక్కడే మకాంవేయగా మిగతా వారు ప్రొద్దుటూరు నుంచి ప్రతిరోజు నంద్యాలకు ప్రచారానికి వెళ్లి వస్తున్నారు.

యాదవ యువజన జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీహరి

ప్రొద్దుటూరు కల్చరల్: యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీహరి యాదవ్‌ను నియమిస్తూ ఆ సంఘం ఆధ్యక్షుడు వెంకటప్రతాప్ ఉత్తర్వులిచ్చారు. యాదవ సమస్యలపై కృషి చేయనున్నట్లు హరి ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

ప్రొద్దుటూరు కల్చరల్: సమ కాలీన అంశాలపైన ఇంజినీరింగ్ విద్యార్థులు అవగాహన కల్పించుకోవాలని హెచ్‌సీఎల్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీరు మంజుల చెప్పారు. స్థానిక వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో 'మారుతున్న అన్వేషణ మార్గాలు' అనే అంశంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ క్యాంపస్ రిక్రూట్‌మెంట్ వాక్ ఇన్ ఇంటర్వ్యూ పద్ధతులతోపాటు సోసియల్ మీడియా నెట్‌వర్క్‌ను మెరుగైన మార్గంగా ఉపయోగించుకోవాలన్నారు. సోసియల్ మీడియా మాధ్యమాన్ని ఎక్కువగా వినియోగించుకోవాలన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీషు లాంగ్వేజీ స్కిల్స్ పెంచుకునేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జగదీశ్వర్‌రెడ్డి, హెచ్‌వోడీ సిద్దేశ్వర్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాల పేరుతో ప్రభుత్వ వ్యాపారం-కాంగ్రెస్



ప్రొద్దుటూరు టౌన్: గృహ నిర్మాణం పేరుతోరాష్ట్ర ప్రభుత్వం వ్యాపారం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొర్రె శ్రీనివాసులు విమర్శించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాట చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణ వ్యయం పెంచితే పేదలు నష్టపోతారన్నారు. ప్రజలకు ఇళ్ల ధరలను భారీగా నిర్ణయించడం అన్యాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు పీఎండీ నజీర్, డీసీసీ అధికార ప్రతినిధి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

7వ చౌక దుకాణంపై కేసు నమోదు

ప్రొద్దుటూరు కల్చరల్: వైఎంఆర్ కాలనీలో 7వ డీలర్ దస్తగిరిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద కేసు నమోదు చేసినట్లు 7వ చౌక దుకాణంపై కేసు నమోదు చేసినట్లు జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ పౌరఫరాల అధికారి సుబ్బారెడ్డి అన్నారు. మంగళవారం నాలుగు చౌక దుకాణాలను పౌరసరఫరాల అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ దుకాణాల నుంచి సరుకులు అక్రమంగా తరలుతున్నాయని ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన తెలిపారు. దస్తగిరి దుకాణంలో 19 క్వింటాళ్ల 22 కిలోల బియ్యంతోపాటు చక్కెర, తూకంలో తేడాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈయనతోపాటు పులివెందుల డీటీ విల్సన్, ఎఫ్ఐ క్రిష్ణారెడ్డి, మిల్లర్ ఆర్ఐ పద్మరాణి ఉన్నారు.









రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత

కడప, స్పోర్ట్స్ : రోటరి క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూతనందించేందుకు ఎల్లప్పుడు ముందుంటుందని కడప రోటరి క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు శివరామిరెడ్డి, డాక్టర్ వారణాశి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మంగళవారం అల్మాస్‌పేట సమీపంలోని న్యాయానాది కాలనీ నగర పాలక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పలకలు అందించారు. ఈ కార్యక్రమంలో రోటరి క్లబ్ మాజీ అధ్యక్షులు అనిల్, సుబ్రమణ్యం, సభ్యులు తాజుద్దీన్,రెడ్డప్ప, చక్రధర్, హెచ్‌ఎం సరస్వతి, ఉపాధ్యాయులు సురేంద్ర, సంగీత లక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పలకలు అందిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

ఆర్‌కెనగర్‌లో పట్టాలు మంజూరు చేయాలి

కడప, రవీంద్రనగర్ : రామక్రిష్ణ నగర్‌లో నివసిస్తున్న పేద ప్రజలకు వెంనటే పట్టాలు మంజూరు చేయాలని సీపీఎం నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఎంకార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు, సావంత్‌సుధాకర్, పాపిరెడ్డి, ఫరూక్ పాల్గొన్నారు.

ఎన్‌ఎన్‌ఎస్‌ఎఫ్ మండలాల ఇన్‌చార్జి ఎంపిక

కడప, మారుతీనగర్ : నవనిర్మాణ్ స్టూడెంట్ ఫెడరేషన్ కమలాపురం, ఎర్రగుంట్ల మండలాల ఇన్‌చార్జి అధ్యక్షులుగా మిట్టామహేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా సురేష్‌బాబును ఎంపిక చేశారు. ఆ మేరకు మంగళవారం ఎన్‌ఎన్‌ఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ బాబు వెల్లడించారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అంకిత భావంతో సేవలు అందించి తద్వారా విద్యార్థుల మన్ననలు పొందాలని సూచించారు. ఇదిలావుండగా తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నిర్వర్తించి విద్యార్థుల సేవలో పని చేస్తామన్నారు.





నిరుపేదలందరికీ నివాస గృహాలు

గాలివీడు : మండలంలోని అర్హులైన నిరుపేదలందరికీ నివాస గృహాలు మంజూరు చేయడం జరుగుతుందని తహసీల్దార్ భవానీ, ఎంపీడీవో వెంకటసుబ్బయ్యలు పేర్కొన్నారు. మంగళవారం తహసీల్దార్ ఆధ్వర్యంలో గాలివీడులో ఎంపీడీవో ఆధ్వర్యంలో, వెలిగల్లు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. పల్స్‌సర్వేలో వచ్చిన జాబితాలను గ్రామసభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈఈ గురుప్రసాద్, డీఈ చిట్టిబాబు, ఆర్ఐ యునీత్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు మహమ్మదరియాజ్, చంద్రారెడ్డి, వర్క్ఇన్స్‌పెక్టర్ మహేంద్రారెడ్డి, సిబ్బంది గంగులయ్య, రవి, వీఆర్వోలు రవీంద్రారెడ్డి, శివయ్య, పంచాయతీ కార్యదర్శులు, క్రిష్ణమూర్తిరెడ్డి, సులోచనమ్మ తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్‌దేశాలకు వెళ్లేవారు సమాచారం ఇవ్వాలి

● బంధం కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి

రాయచోటిటౌన్ : గల్ఫ్‌దేశాలకు బ్రతుకు దెరువు కోసం వెళ్లేవారు తప్పనిసరిగా తమ సమాచారాన్ని రెవెన్యూ, పోలీసు, వెలుగు కార్యాలయాల్లో అందజేయాలని డీఆర్‌డీఏ పీడీ వై.రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గుణభూషణ్‌రెడ్డి, అర్బన్‌సీఐ మహేశ్వర్‌రెడ్డిలతో కలిసి బంధం కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువు ప్రాంతమైన రాయలసీమ జిల్లాల నుంచి ఎంతో మంది గల్ఫ్‌దేశాలైన కువైట్, కత్తర్, సౌదీఅరేబియా తదితర దేశాలకు వెళుతుంటారని తెలిపారు. అయితే ఏజెంట్లు చెప్పే మోసాలకు ఎంతో మంది అక్కడకు వెళ్లిన అనంతరం పాస్‌పోర్టు లేక అకామ లేక నానా రకాల ఇబ్బందులు పడి జైళ్లలో మగ్గుతున్న వారు ఎంతో మంది ఉన్నారని తెలియజేశారు. భవిష్యత్తులో గల్ఫ్‌దేశాలకు వెళ్లేవారు వారికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులకు ఇవ్వాలని ఏ వీసాపై వెళుతున్నారు. అందుకు సంబంధించిన అగ్రిమెంట్ సంబంధిత ఏజెంట్లు తదితర సమాచారం అందజేసి వెళ్లాలన్నారు. అలా వెళ్లడం వలన వారికి అక్కడ ఏదైనా ఇబ్బందులు ఎదురైతే ప్రభుత్వం అలాంటి వారిని ఇండియాకు పిలిపించి ఇబ్బంది లేకుండా ఆదుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఇక్కడ కొంత మంది గల్ఫ్ ఏజెంట్లు చెప్పే మాయమాటలు చెప్పి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బీజే శివప్రసాదరాజు, వెలుగు ఏరియా కోఆర్డినేటర్, ఏపీయం శ్రీలక్ష్మి తదితర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.


బంధం కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ

దృష్టిలోపంతో ఎన్నో అనర్థాలు


వృద్ధులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మోహన్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె: దృష్టిలోపం వల్ల మనిషికి ఎన్నో అనర్థాలు కలుగుతాయని లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం దిన్నెపాడు పంచాయతీలోని పర్వతరెడ్డిగారిపల్లెలో సర్పంచ్ దిన్నెపాడు రవిరాజు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, తదితరులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 350 మందికి ఓపీ నిర్వహించగా అందులో 30 మందికి కంటి అద్దాలు అవసరమని వైద్యులు ప్రభంజన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ దృష్టిలోపం వల్ల విద్యార్థులకు జ్ఞాపకశక్తి తగ్గుతుందని, చదువుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటారని, బాల్యం దశలోనే ఈ దృష్టిలోపాన్ని పోగొట్టుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీపీ అంపాబత్తినరెడ్డి, కంటి వైద్యులు ఆలీ, భారత్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ హజారుద్దీన్, సెక్రటరీ యశ్వంత్, సాయినాథ్, నవీన్‌రెడ్డి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

'పార్టీలు మారే సంస్కృతి వైఎస్ఆర్ నేర్పించిందే'


విలేకర్లతో మాట్లాడుతున్న మండల టీడీపీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు

రాయచోటిటౌన్ : పార్టీలు మారే సంస్కృతి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేర్పించిందనే విషయాన్ని వైసీపీ నాయకులు తెలుసుకుని మాట్లాడితే మంచిదని టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సైకం రమేష్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జయరాంరాజు, టీడీపీ నాయకులు వేణు, సుబ్బరామయ్య, శంకరయ్య, నాగేంద్ర, ఆంజినేయులు పేర్కొన్నారు. మంగళవారం వారు నాయకత్వ శిక్షణ శిబిరం నుంచి విలేకర్లతో మాట్లాడుతూ శిల్పా చక్రపాణిరెడ్డి టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీలో కొనసాగి పార్టీ పదవులను అనుభవించిన అనంతరం టికెట్ ఆయన సోదరుడు శిల్పా మోహన్‌రెడ్డికి ఇచ్చారనే బాధతో ప్రజలను, పార్టీలను మోసం చేసి వైఎస్ఆర్‌లోకి వెళ్లింది ఆయన కాదా అని ప్రశ్నించారు. వైఎస్ మొదలుపెట్టిన సంస్కృతే పార్టీలు మారడం అన్నారు. వైఎస్ఆర్ ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎవ్వరినీ బలవంతంగా పార్టీలోకి ఆహ్వానించలేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి వారంతకి వారే నియోజకవర్గాల అభివృద్ధి కోసం వైఎస్ఆర్ పార్టీని వీడి టీడీపీలోకి వచ్చారన్నారు. ఆ విషయాలు తెలుసుకోకుండా వైసీపీ నాయకులు కొంత మంది అవగాహన రాహిత్యంతో మాట్లాడడం సిగ్గుచేటన్నారు.

మీజిల్స్, రుబెల్లా శాశ్వత నివారణకే ఎంఆర్ టీకాలు

గాలివీడు : చిన్నారులకు శాశ్వతంగా మీజిల్స్, రుబెల్లా శాశ్వతంగా రాకుండా నివారించేందుకు ఎంఆర్ టీకాలను వేయడం జరుగుతోందని గాలివీడు ప్రభుత్వ వైద్యాధికారిణి సునితారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నూలివీడు సరస్వతి పాఠశాలలో ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు.

ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ 9 నెలల వయస్సు నుంచి 15 ఏళ్ల వయస్సు కల్గిన ప్రతి బాలికలలకు ఎంఆర్ టీకాలు మేయడం ముఖ్యమన్నారు. అనంతరం సరస్వతి పాఠశాలలో 349 మంది కి, ఉర్దూ పాఠశాలలో 100 మంది బాలబాలికలకు ఎంఆర్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమాపతిరెడ్డి, సూపర్‌వైజర్లు ఉపేంద్రారెడ్డి, దేవేంద్రారెడ్డి, గంగులమ్మ, సిబ్బంది నిర్మల, రామతులసి, విజయ, బాబా, రమన, అంగన్వాడీ సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేస్తున్న దృశ్యం

రాయచోటి ఉపాధి ఏపీడీగా రవికుమార్


బాధ్యతలు చేపట్టిన రవికుమార్

రాయచోటిటౌన్ : జిల్లా నీటి యాజమాన్య సంస్థ రాయచోటి క్లస్టర్ సహాయ పథక సంచాలకులుగా రాయచోటి ఎంపీడీవో అవసాని రవికుమార్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. గత ఐదు సంవత్సరాలుగా రాయచోటి మండల అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ అసిస్టెంట్ డైరెక్టర్ హోదాలో పదోన్నతిపై ఏపీడీగా నియమిస్తూ గ్రామీణాభివృద్ధి కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు బాధ్యతలు చేపట్టారు. ఈయన రాయచోటి ఉపాధి క్లస్టర్ పరిధిలో రాయచోటి, చిన్నమండెం, సంబేపల్లె, సుండుపల్లె, వీరబల్లి మండలాకు ఏపీడీగా వ్యవహరించనున్నారు. ఐదు సంవత్సరాలుగా ఇక్కడ ఎంపీడీవోగా పనిచేయడంతో ఈ ప్రాంతంపై అవగాహనతో పాటు , భూమిలేని కూలీలకు ఉపాధి కల్పించడం, గ్రామాల్లో సుస్థిర ఆస్తులను ఏర్పాటు చేయడం, మౌలిక సదుపాయాల కల్పన, భూగర్భజలాల పెంపుదల, భూసార సంరక్షణ, చెట్ల పెంపకం, భూమిలేని నిరుపేదలకు హార్టికల్చర్, వర్మీకంపోస్టు మొదలగు వాటి ద్వారా సుస్థిర ఉపాధిని కల్పించుతూ రైతులకు ఉపయోగకరంగా ఉండే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తానని ఆయన తెలిపారు. అలాగే ఎంపీడీవోగా పనిచేసిన కాలంలో సహకరించిన అధికారులకు, ఇతర నాయకులు, పత్రికా విలేకరులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

స్వచ్ఛభారత్‌పై అవగాహన కార్యక్రమం

రాయచోటిటౌన్ : పట్టణ పరిధిలోని రాయుడుకాలనీలో స్వచ్ఛభారత్ పక్షోత్సవాలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ పీవో నరసింహారెడ్డి, అధ్యాపకులు అయ్యవార్‌నాయుడు, రఘురామయ్య, అక్బర్‌బాషా, ఇకేలిల్లు ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కలిసి రాయుడుకాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింట స్వచ్ఛభారత్ సర్వే నిర్వహించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను ఉపయోగించాలని సూచించారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, జ్వరాలు వచ్చిన వెంటనే సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చికిత్సలు చేయించుకోవాలన్నారు. సుమారు 40 కుటుంబాల వారు వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించడం లేదని గుర్తించారు.

సామాజిక తనిఖీ బృందం, ప్రజాప్రతినిధుల సమావేశం నేడు

రామాపురం: స్థానిక ఎంపీడీవో సభాభవనంలో బుధవారం 11వ విడత సామాజిక తనిఖీ బృందం సభ్యులకు, ప్రజాప్రతినిధులకు సమన్వయ సమావేశం ఉందయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అబ్దుల్‌రహీం తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మండలంలో నిర్వహించిన అంశాలపై చర్చిస్తారని తెలిపారు. ఈ సమావేశానికి గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సంబంధిత అధికారులు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు.

కార్పొరేషన్ రుణాలకు 10న ఇంటర్వ్యూలు

రామాపురం : మండలంలోని 13 గ్రామ పంచాయతీలకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీలకు కార్పొరేషన్ రుణాలకు ఈ నెల 10న ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో అబ్దుల్‌రహీం తెలిపారు. 2017-18 సంవత్సరానికి ఇదివరకే దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ ఉదయం 10 గంటలకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి హాజరుకావాలన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కుమ్మరపల్లె, బండపల్లె గ్రామానికి రాయచోటి స్టేట్‌బ్యాంక్, గువ్వలచెరువు, కసిరెడ్డిగారిపల్లె, గోపగుడిపల్లె, కల్పనాయునిచెరువు గ్రామాలకు రామాపురం స్టేట్‌బ్యాంక్, హసనాపురం, చిట్లూరు, నల్లగుట్టపల్లె, సరస్వతిపల్లె, సుద్దమళ్ల, గుట్టపల్లె, సరస్వతిపల్లె, సుద్దమళ్ల, నీలకంఠ్రావుపేట, రాచపల్లె గ్రామాలకు రామాపురం ఏపీజీబీ బ్యాంకుల వారు రుణాలు ఇస్తారన్నారు.. కావున అభ్యర్థులు తమ గ్రామాలకు కేటాయించిన బ్యాంకుల దృష్టిలో పెట్టుకుని హాజరుకావాలని ఆయన కోరారు.

ఎంఆర్ టీకాతో ప్రాణాంతక వ్యాధి దూరం

పోరుమామిళ్ల : 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరూ ఎంఆర్ టీకా వేయించుకొని ప్రాణాంతక వ్యాధులు దరిచేరకుండా జాగ్రత్త పడాలని కాశినాయన మండల వైద్యాధికారి వెంకటసుబ్బయ్య అన్నారు. మంగళవారం కాశినాయన మండలంలో ఉప్పలూరు ఎంపీపీ పాఠశాలలో 59 మంది విద్యార్థులకు నర్సాపురం ప్రాథమిక కేంద్రం ఆధ్వర్యంలో ఎంఆర్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పంటకాలువలకు మోక్షమెప్పుడో ?



సిరిగిరిపల్లె చెరువులో కంప తొలగించి పూడికమట్టి చేలకు తోలిన రైతులు, గుంతపల్లె చెరువు కింద పూడిపోయిన పంట కాలువ

బి.కోడూరు : రాష్ట్ర ప్రభుత్వం వర్షపు నీటిని ఒడిసి పట్టేందుకు చెరువుల్లో పూడికలు, ఒరవ కాలువలు, చెక్‌డ్యాంలు, పంట కుంటలు, చెరువుల్లో కంపచెట్ల పనులు చేపట్టారు. అంత వరకు బాగానే ఉన్నా, పంట కాలువల పరిస్థితి ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. వివరాల్లోకి వెళితే... బి.కోడూరు మండలంలో దాదాపు 26 చెరువులు ఉండగా, వాటిలో కంపచెట్లు, పూడికతీత, చెరువుకట్ట చదును, తదితర పనులన్నీ అధికారుల పర్యవేక్షణలో నాయకులు పనులు పూర్తి చేశారు. అయితే ప్రతి చెరువు కింద పంటకాలువల పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని, వీటికి మరమ్మతులు చేయించి రైతులకు, పొలాలకు నీరందించేందుకు అనువుగా ఏర్పాటు చేయాలని రైతులు అంటున్నారు. అధికారులు మాత్రం కాంట్రాక్టర్లకు, వారికి లాభాలు చేకూరే విధంగా పనులు చేపడుతున్నారే తప్ప, రైతులకు ఉపయోగపడే పనులు ఏ మాత్రం చేయడం లేదన్నారు. అంతేగాకుండా ప్రతి చెరువుకు ఉన్న తూము మరమ్మతులు ఇంత వరకు ఏర్పాటు చేసిన పాపాన పోలేదని, అవసరమున్న పనులపై అధికారులు దృష్టిపెట్టడంలో విఫలమయ్యారని రైతులు ఆరోపిస్తున్నారు.

ఇప్పటికైనా రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టి, పంట పొలాలకు నీరందించే విధంగా పంట కాలువలు ఏర్పాటు చేయాలని రైతులు అంటున్నారు.

పంట కాలువలు మరమ్మతులు చేపట్టాలి

చెరువుకింద ఉన్న పంటకాలువలు పూర్తిగా పూడిపోయాయి, వాటి మరమ్మతులు వెంటనే చేపట్టి రైతులకు ఉపయోగకరంగా అధికారులు చూడాలి. అది కాకుండా ఉపయోగం లేని పనులపై అధికారులు దృష్టి పెట్టడంపై ఆంతర్యమేమిటో అర్థం కావడంలేదు.

- చౌలురాజు, రైతు,
గుంతపల్లె, బి.కోడూరు.



పంటకాలువలు లేకుంటే నీరు పారేదెలా ?

మా చెరువు కింద పంటకాలువలు పూర్తిగా చెడిపోయి, వాటిలో కంపచెట్లు మొలిచాయి. చెరువుకు వర్షపునీరు వస్తే రైతులమందరం కలసి పంటకాలువల్లో పూడిక తీసుకుంటున్నాం. ఇప్పటికైనా రైతులు మా అవసరం దృష్టిలో పెట్టుకొని వాటిపై దృష్టిపెట్టాలి.

- సుబ్బారెడ్డి, రైతు,
మాధవరాయునిపల్లె, బి.కోడూరు.

పంటకుంటలను ఏర్పాటు చేసుకోవాలి



నీరు-నేల కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి

అట్లూరు : పొలాల్లో పంటకుంటలను ఏర్పాటు చేసుకోవాలని గ్రామీణ వికాస కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ విజయసింహా పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన అట్లూరులో ప్రధానమంత్రి క్రిషి సించయ్ యోజన పథకంలో భాగంగా వ్యవసాయ సాంకేతిక సంస్థ వారి సౌజన్యంతో గ్రామీణ వికాస కేంద్రం ఆధ్వర్యంలో నేల-నీరు సంరక్షణపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ విజయసింహా మాట్లాడుతూ నీరు నిల్వ చేసుకోవడానికి పంట కుంటలను తవ్వకోవాలన్నారు. 5 ఎకరాల్లోపు ఉన్న ప్రతి రైతు ఉపాధిహామీ పథకం ద్వారా అనుమతి పొంది, హార్టికల్చర్ ఏర్పరచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో బి.టి.ఎం పవన్‌కుమార్, ఏ.టి.ఎం మహేందేశ్వరి, ఎంపీఇఓ శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు టీకా తప్పనిసరిగా వేయించాలి



విద్యార్థులకు ఎంఆర్ టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

అట్లూరు: మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సంబంధించిన 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లల తల్లిదండ్రులందరూ తమ పిల్లలకు తప్పక ఎంఆర్ టీకా వేయించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని కమలకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ టీకా వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్ఓ నాగరాజు మాట్లాడుతూ ఈ టీకాపై మండలంలో పిల్లల తల్లిదండ్రులకు ప్రతి గ్రామంలో అవగాహన కల్పించాలని వైద్యసిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జబీఉల్లా, ఏపీఎంఓ రామచంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణమే మార్గం

బద్వేలు : నిరుద్యోగుల భవిష్యత్తుకు ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణమే మార్గమని ఆర్‌సీపీ కార్యదర్శి ఓబులేసు, నరసింహులు అన్నారు. మంగళవారం వారు విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కడప జిల్లాలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మిస్తే నిరుద్యోగులకు భవిష్యత్తు ఉంటుందని వారన్నారు. అలాగే జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కడప ఉక్కు పోరాట కమిటీ ఆధ్వర్యంలో 100 రోజుల దీక్షలు ప్రారంభించి మంగళవారానికి 33 రోజులైనా ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదని, ఫ్యాక్టరీ గురించి ప్రభు త్వం ఏ ఒక్క ప్రకటన చేయకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా ఉక్కుఫ్యాక్టరీని నిర్మించి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.రమణ య్య, ఇమ్మానియేలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎద్దుల ఈశ్వరరెడ్డి వర్ధంతి

పోరుమామిళ్ల: మాజీ పార్లమెంట్ సభ్యుడు, ఆదర్శ కమ్యూనిస్టు యోధుడు ఎద్దుల ఈశ్వరరెడ్డి 31వ వర్ధంతి సభను స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకుడు అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ ఈశ్వరరెడ్డి భూస్వామ్య కుటుంబంలో జన్మించినా పేదవారి కోసం అహర్నిశలు పోరాడి పేదవారికి కూడా భూమి ఉండాలనే నినాదంతో తనకున్న భూమిని అంతా పేదలకు ఇచ్చిన త్యాగశీలి అన్నారు. ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతి కమ్యూనిస్టు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సుబ్రమణ్యం, మస్తాన్, రాజేంద్ర, చాంద్ బాష, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఎద్దుల ఈశ్వరరెడ్డి వర్ధంతి సభ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

సినిమా గైడ్

బద్వేలు	
శేఖర్	: గౌతమ్‌నంద
నౌషాద్	: ఫిదా
లక్ష్మీనరసింహ	: నక్షత్రం
పోరుమామిళ్ళ	
వెంకటేశ్వర	: ఫిదా
దేశాయి	: గౌతమ్‌నంద

ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి



సంపు పనులను ప్రారంభించిన ఎంపీపీ

పోరుమామిళ్ల : ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేస్తున్నామని ఎంపీపీ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం రంగసముద్రం పంచాయతీ పరిధిలోని ఎంఈఓ కార్యాలయం వెనుకవైపున 60 వేల లీటర్ల నీటి కెపాసిటీ కల సంపు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగిలేరు నుంచి రంగసముద్రం పంచాయతీ ప్రజలకు గ్రామ పంచాయతీ నిధులు సుమారు రూ.4 లక్షల వ్యయంతో 60 వేల లీటర్ల కెపాసిటీ గల సంపును నిర్మిస్తున్నామన్నారు. ఈ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజల దాహార్తిని తీరుస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు ఆదిబోయిన కొండయ్య, వైసీపీ నాయకులు చిత్తా రవిప్రకాష్‌రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, అల్లా, గరిప్రణీత్‌రెడ్డి, చాపాటి లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

242 మందికి ఎంఆర్ టీకాలు

పెద్దముడియం: మండల పరిధిలోని భీమగుండం, భూతమాపురం, చిదిపిరాళ్లదిన్నె, చిన్నముడియం గ్రామాల్లో మొత్తం 242 మంది చిన్నారులకు మంగళవారం ఎంఆర్ టీకాలు వేసినట్లు పెద్దముడియం ఇన్‌ఛార్జి డాక్టర్ సురేష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు చిన్నారులకు తప్పనిసరిగా తల్లిదండ్రులు ఎంఆర్ టీకాలు వేయించాలన్నారు. ఒక వ్యాక్సిన్‌తో రెండు వ్యాధులు నయం అవుతాయన్నారు. ప్రైవేటులో వేలాది రూపాయలు ఖర్చు అయ్యే వ్యాక్సిన్ ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని పిల్లలకు వేయించాలన్నారు. గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో వైద్య సిబ్బంది టీకాలు వేస్తారని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సురేష్‌రెడ్డి తెలిపారు. భూతమాపురం, భీమగుండం గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో సూపర్‌వైజర్ బాష, ఎఎన్‌ఎంలు వరలక్ష్మి, వెంకటసుబ్బమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. చిదిపిరాళ్లదిన్నె, చిన్నముడియం జరిగిన సూపర్‌వైజర్ ఓబులేసు, ఎఎన్‌ఎంలు దేవామణి, ప్రశాంతి, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఉద్యోగులు ప్రజల మన్ననలు పొందాలి

పులివెందుల టౌన్: వృత్తిలో రాణిస్తూ ప్రజల మన్ననలు పొందాలని పులివెందుల టౌన్ సీఐ ప్రసాద్ అన్నారు. పులివెందుల పోలీసుస్టేషన్ నుంచి బదిలీ అయిన కానిస్టేబుళ్లను సన్మానించారు. కార్యక్రమంలో సీఐ ప్రసాద్ హాజరై కానిస్టేబుళ్లు విధులపట్ల అంకిత భావంతో పనిచేశారని బదిలీపై వెళ్లిన చోట కూడా మంచిగా విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. చిత్తశుద్ధి విధి నిర్వహణతోనే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రజలతో సత్సంబంధాలను కలిగి ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. బదిలీపై వెళ్లిన ఏడుగురు కానిస్టేబుళ్లకు మిఠాయిలు తినిపించి సత్కరించారు.

పశుగ్రాస పెంపకంలో యాజమాన్య పద్ధతులు పాటించండి

ప్రొద్దుటూరు కల్చరల్: పశుగ్రాస పెంపకంలో మేలు రకమైన యాజమాన్య పద్ధతులు పాటించాలని పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాకులు కె.జయకుమార్ పేర్కొన్నారు. మండలంలోని పెద్దశెట్టిపల్లెలో ఊరూరా పశుగ్రాసం పథకాన్ని మంగళవారం జే డీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొలాన్ని బోదెలు కట్టి బోదెల మీద పశుగ్రాస పిలకలనునాటాలన్నారు. గెనుపులు ఉండే పిలకలు కాండాన్ని భూమిలోపల, మరోదాన్ని పైకి నాటాలన్నారు. నిరంతరం కలుపు తీయడం వలన పశుగ్రాసం ఉత్పత్తి అధికంగా వస్తుందన్నారు. ప్రభుత్వం గుర్తించిన పశుగ్రాసం రకాలను మాత్రమే వినియోగించాలని వివరించారు. ఉత్పత్తి చేసిన పశుగ్రాసాన్ని పశువులు ఉండి భూమి లేని రైతులకు కిలో రూపాయి చొప్పున విక్రయించాలన్నారు. వర్షాకాలంలో గడ్డి ఉత్పత్తి పెరిగితే అధికంగా ఉన్న గడ్డిని పాతర విధానంలో నిలువ ఉంచాలని సూచించారు.

పశుగ్రాసం పెంపకం వలన పాల ఉత్పత్తి కూడా అధికంగా వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ డీడీ విజయలక్ష్మి ఏడీ మాలకొండయ్య, పశువైద్య అధికారులు ఫణీంద్ర, సోమశేఖర్, పశువైద్యులు లక్ష్మినారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, వెలుగు ఏపీఎం సుజాత, సర్పంచ్ మేరీ, తదితరులు పాల్గొన్నారు.



పొలంలో పశుగ్రాస గెనుపులు నాటుతున్న జేడీ జయకుమార్

శ్రావణ మంగళవారం సందర్భంగా అంజన్నకు పూజలు

తొండూరు: శ్రావణ మంగళవారం పురస్కరించుకుని తొండూరు పాటిమీద ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయాన్నే ఆలయ అర్చకుడు నాగరాజు శర్మ, స్వామివారికి అభిషేక పూజలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తులు ఆకుపూజ, తదితర పూజలు నిర్వహించారు. శ్రావణ మంగళవారం పురష్కరించుకుని భక్తులు ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



వ్యభిచార గృహంపై దాడి

కడప, క్రైం : కడప నగరం అక్కాయపల్లెలోని ఓ వ్యభిచార గృహంపై అర్బన్ సీఐ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో తాలూకా ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి సిబ్బంది దాడులు నిర్వహించారు. వ్యభిచారం నిర్వహిస్తున్న మహిళతో పాటు కడపకు చెందిన రెడ్డిప్రసాద్, సుబ్బరాయుడు, చెన్నకేశవ, సుబ్బయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

వృద్ధాశ్రమాన్ని సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

కడప లీగల్ : కడప నగరం 15వ డివిజన్ ఇందిరానగర్‌లోని పద్మావతి వృద్ధాశ్రమాన్ని మంగళవారం సీనియర్ సివిల్ జడ్జి, లోక్ అదాలత్ కార్యదర్శి యు.యు. ప్రసాద్ సందర్శించారు. అక్కిడి సదుపాయాలను వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ వృద్ధులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీనియర్ సిటిజన్ యాక్టు వృద్ధులకు రక్షణగా ఉందన్నారు. వృద్ధులను మానవతా ధృక్పథంతో, ప్రేమతో ఆదరించాలన్నారు. ఆయా సేవా సంస్థలు కూడా ఇందుకు తగ్గట్టుగా పనిచేయాలన్నారు.









ఆశ చావక..!

అదును దాటాక వేరుశనగ సాగు

చిన్నమండెం : వేరుశనగ అదును ఆగస్టు 1కి ముగిసింది. ఆతరువాత వేరుశనగ సాగు చేసినా ఆశించనమేర దిగుబడి లభించదని వ్యవసాయశాఖ అధికారులు తేల్చి చెప్పారు. అయినా వేరుశనగ సాగుపై ఉన్న మక్కువ...ఇంటిలో సిద్దం చేసి ఉంచుకున్న వేరుశనగ విత్తనాలు రైతన్నలను పంటసాగు వైపు అడుగులు వేయిస్తున్నాయి. గ్రాసమైనా రాకపోదా అనే ఆశతో రైతన్నలు వేరుశగన విత్తనాలు విత్తుతూ ఆంధ్రజ్యోతి కెమరాకు చిక్కారు...ఒక సారి పరిశీలిస్తే....చిన్నమండెం మండలంలోనే బోనమల, సీపొలిమేరపల్లె, కేశాపురం గ్రామాలలో వేరుశనగ పంట విస్తారంగా సాగు చేస్తారు. ఈఏడు వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో పంట సాగు తగ్గింది. అయితే రైతన్నలు విత్తనాలు సిద్ధం చేసుకొని పంటచేలను దుక్కిలు చేసి సిద్దంగా ఉంచారు. ఆగస్టు వచ్చినా వాన జాడలేదు. ఇలాంటి తరుణంలో ఆదివారం రాత్రి మండలంలో ఒక మోస్తారు వర్షం కురిసింది. పంట సాగుకు కొన్ని ప్రాంతాలలో పదనుఅయ్యింది. ఇక అదును చూడలేదు. వెంటనే వేరుశనగ సాగుకు శ్రీకాం చుట్టారు. ముఖ్యంగా బోనమల, సీ.సొలిమేరపల్లె గ్రామాలలో మంగళవారం కొందరు రైతులు వేరుశనగ విత్తనాలు విత్తారు. ఆంధ్రజ్యోతి రైతులను పలుకరిస్తే ఆదనుదాటాక వేస్తున్నారే అంటే పంట దిగుబడి రాకపోయినా పశువులకు గ్రామసమైనా వస్తుందికదా అంటున్నారు.


అదును దాటాక వేరుశనగ విత్తనాలు వేస్తున్న దృశ్యం

ప్రజా సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

సంబేపల్లె: ప్రజా సంక్షేమం ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే, రాయచోటి టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రమేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మంగళవారం దుద్యాల గ్రామం చిన్నకోడివాండ్లపల్లె పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పక్కా గృహం కల్పించడం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. దుద్యాల గ్రామానికి 65 పక్కా గృహాలు మంజూరైనట్లు తెలిపారు. ఇవేకాకుండా ఎస్సీ మైనార్టీలకు ప్రత్యేకంగా పక్కా గృహాలను కల్పించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. దుద్యాల గ్రామంలో సిమెంటు రోడ్ల నిర్మాణం లేని పల్లెల్లో సిమెంటు రోడ్లు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు.

పెద్దజంగంపల్లెలో తాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకురావడంతో డీఈతో ఫోన్‌లో మాట్లాడారు. అనంతరం చిన్నకోడివాండ్లపల్లెలో గుండ్రే నారాయణమ్మ, పక్కా గృహానికి భూమిపూజ చేశారు. పొట్రెడ్డి గారిపల్లెలో టీడీపీ కార్యకర్త ప్రదర్శనరెడ్డి ఇచ్చిన విందులో పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో అభివృద్ధి పనులపై స్థానిక నాయకులతో చర్చించారు. ఈ ఏడాది రైతులు వర్షాభావ పరిస్థితుల కారణంగా వేరుశనగ సాగు చేసి పంట ఎండుముఖం పట్టడం బాధాకరమని తెలిపారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగుచేసుకోవాలని తెలియజేశారు. ప్రతియేటా వేరుశనగ సాగు చేయడం నష్టపోవడంతో రైతులు ప్రత్యామ్నాయ పంట సాగుల వైపు మారాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మదిరెడ్డి రమేష్‌రెడ్డి, కోటిరెడ్డి, సాధుజయచంద్రారెడ్డి, గురిగింజకుంట, శెట్టిపల్లెల్లో దశరథ, ప్రదర్శన రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


పక్కా గృహానికి భూమిపూజ చేస్తున్న రమేష్‌కుమార్‌రెడ్డి

రుణ దరఖాస్తు దారులతో కిటకిట..

చిన్నమండెం : మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాపు కార్పొరేషన్‌ల ద్వారా ఆర్థిక సహాయానికి దరకాస్తులు చేస్తున్న లబ్ధిదారులకు మంగళవారం చిన్నమండెం ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. లబ్ధిదారులు మంగళవారం పెద్ద ఎత్తున మండల కార్యాలయానికి చేరుకున్నారు. ఉదయం 10 గంటలకు ఎంపీడీఓ వెంకటరమణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి గుణశేఖర్ పిళ్ళై కార్యాలయానికి వచ్చారు. వెంటనే చిన్నమండెం ఎస్బీఐ మేనేజర్ శ్రీనివాస శర్మ, ఎపీజీబీ మేనేజర్ నాగమునినాయక్, చాకిబండ ఎస్‌బీఐ మేనేజర్ ఆరిఫ్ బేగ్, రాయచోటి ఎస్బీఐ మేనేజర్ మహమ్మద్ రఫిలు వచ్చారు. బీసీ, కాపు కార్పొరేషన్ నుంచి ఓబులేసు అనే అధికారి వచ్చారు. ఇంటర్వ్యూలు ప్రారంభమైయ్యాయి. బీసీ కార్పొరేషన్‌లో 50 యూనిట్లు ఉండగా 145 మంది దరకాస్తులు చేసుకొని ఇంటర్వ్యూలకు వచ్చారు. ఎస్సీ కార్పొరేషన్‌లో 21 యూనిట్లకు 70 మంది, ఎస్టీ కార్పొరేషన్‌లో 2 యూనిట్లకు ఇద్దరు, కాపు కార్పొరేషన్‌లో 75 యూనిట్లకు 121 మంది ఇంటర్వ్యూలకు వచ్చారు. బ్యాంకు అధికారులు అందరనీ ఇంటర్వ్యూ చేసి తమకు కావలసిన మేరకు లబ్ధిదారులను గర్తించారు. ఈ క్యార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, మండలకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమగ్ర పారిశుధ్య పనులు చేపట్టాలి

రామాపురం: గ్రామాల్లో సమగ్ర పారిశుధ్య పనులు చేపట్టాలని ఈవోపీఆర్‌డీ శ్రీనివాసులరెడ్డి అన్నారు. మండలంలోని సరస్వతిపల్లె గ్రామ పంచాయతీలోని హ్యాబిటేషన్‌లో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో మురికినీటి కాల్వల పరిశుభ్రత, ఓవర్‌హెడ్ ట్యాంక్ క్లీనింగ్, పిచ్చిమొక్కల తొలగింపు, పైపులైన్ లీకేజీ, దిబ్బల తొలగింపు లాంటి పనులు గ్రామ పంచాయతీలో సమగ్రంగా తొలగించాలన్నారు. ఇందుకోసం గ్రామంలో ఎక్కడెక్కడ ఉన్నాయి వాటిని గుర్తించాల్సి ఉందన్నారు. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజలు స్వచ్ఛంధంగా తమ పరిసరాలను తొలగించుకోవాలని పిలుపునిచ్చారు.

వైభవంగా వీరభద్రుడి పల్లకీ ఉత్సవం

రాయచోటిటౌన్: పట్టణంలోని భద్రకాళీ సమేత వీరభద్రాలయంలో మంగళవారం పల్లకీ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సోమవారం చంద్రగ్రహణం ఆలయం మూసివేయడంతో ఈ ఉత్సవాన్ని మరుసటి రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరభద్రుడికి, భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్య, క్రిష్ణయ్య స్వాములు స్వామి వారికి వివిధ ర కాల పుష్పాలతో అలంకరించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసినట్లు ఆలయ ఈవో మంజుల తెలిపారు.


పల్లకీ ఉత్సవం నిర్వహిస్తున్న దృశ్యం.

రాయచోటి వీరభద్రాయంలో
అనంతపురం
జిల్లా దివ్యదర్శనం భక్తులు

రాయచోటిటౌన్: అనంతపురం జిల్లా గార్లదిన్నె మండలానికి చెందిన దివ్యదర్శనం భక్తులు మంగళవారం రాయచోటి పట్టణంలోని భద్రకాళీ సమేత వీరభద్రాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గార్లదిన్నె మండలం నుంచి నాలుగు బస్సుల్లో బయలుదేరిన 200 మంది దివ్యదర్శనం భక్తులు వీరభద్రాలయానికి చేరుకోగా ఆలయ ఈవో మంజుల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు క్రిష్ణయ్య, శంకరయ్యస్వాములు వారిని ఆహ్వానించి భద్రకాళీ అమ్మవారికి, వీరభద్రుడిని ప్రత్యేక దర్శనం చేయించి పూజలు నిర్వహించారు.

నేడు కలెక్టర్ రాక

సంబేపల్లె: సంబేపల్లె ప్రాంత రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఏర్పాటు చేసిన ఎన్‌టీఆర్ వారాంతపు సంత మార్కెట్ సముదాయ భవన నిర్మాణాలను నేడు కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంబేపల్లె సర్పంచ్ నాగేశ్వర్‌నాయుడు తెలిపారు. దీంతో పాటు పాడి రైతులకు కలెక్టర్ ప్రత్యేక నిధుల కింద మంజూరు చేసిన పాడి ఆవులను పరిశీలించి సంబంధిత రైతులతో మాట్లాడనున్నట్లు తెలిపారు. పాడి రైతులకు అందుబాటులో ఉండే విధంగా పాలడైరీ కేంద్రం ప్రారంభోత్సవం చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం పరిశీలన నల్లగంగమ్మ ఆలయ ఆవరణలో మొక్కల పెంపకం కార్యక్రమం చేపట్టనున్నారు. అనంతరం ప్రభుత్వ కార్యలయాల్లో అధికారులతో అభివృద్ధి చర్చలు జరపనున్నట్లు తెలియజేశారు. కలెక్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజలు, రైతులు హారుకావాలని కోరారు.

ముర్రిపాలే బిడ్డకు శ్రేయస్కరం

లక్కిరెడ్డిపల్లె: ముర్రిపాలు బిడ్డకు శ్రేయస్కరమని సీడీపీవో రెడ్డిరవణమ్మ పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు అంగన్వాడీ వర్కర్లతో ర్యాలీ నిర్వహించారు. పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాపితే బిడ్డకు ఆరోగ్యకరంగా ఉంటుందని ప్రతి తల్లి బిడ్డకు ముర్రుపాలు తాపించాలన్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని బాలింతలు, గర్భవతులు, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి సెంటర్‌లో ప్రభుత్వం ఇస్తున్న పాలు, గుడ్లు, పప్పు కూరలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సినిమా గైడ్

రాయచోటి	
ప్రసాద్	: ఫిదా
గౌతమ్	: గౌతమ్‌నంద
సాయి	: దర్శకుడు
సోనీరాజ్	: ట్యూబ్‌లైట్
గాలివీడు	
పావని	: బాహుబలి-2

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు
తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం
ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని
ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

రాయచోటి	9985411187
రాయచోటి టౌన్	9441794427
రాయచోటిరూరల్	9676860131
సంబేపల్లె	9703163108
గాలివీడు	9441049010
చిన్నమండెం	8886297090
లక్కిరెడ్డిపల్లె	8897095884
రామాపురం	9441079032

వైవీయూ పాలక మండలి సభ్యురాలికి వినతి



వైవీయూ పాలకమండలి సభ్యురాలికి వినతిపత్రం ఇస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

కలసపాడు : మండల కేంద్రమైన కలసపాడులోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో ఆంగ్లమాధ్యమం ఉండాలని వైవీయూ పాలక మండలి సభ్యురాలు ఎన్‌డీ విజయజ్యోతికి మంగళవారం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లమాధ్యమం ఉండాలని ప్రభుత్వం తెలుపుతున్నా కొన్ని కారణాలతో స్థానిక ఉపాధ్యాయులు పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమం తీసివేస్తున్నారన్నారు. అలా జగరకుండా వైవీయూ పాలక మండలి సభ్యురాలికి వినతిపత్రం ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాశాఖ ఆర్‌జేడీతో మాట్లాడి 10వ తరగతిలో ఆంగ్ల మాధ్యమం ఉండేలాగున చర్యలు తీసుకోవాలని తెలిపానన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులను తొలగించాలి





ర్యాలీగా వస్తున్న మహిళలు, ఎక్సైజ్ సీఐకి వినతి పత్రం అందజేస్తున్న ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి దుర్గాభవాని

బద్వేలుటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీని వెంటనే రద్దుచేసి జనవాసాల మధ్య ఉన్న మద్యం షాపులను, బెల్టుషాపులను వెంటనే తొలగించాలని, లేని పక్షంలో ప్రత్యక్షదాడులు చేస్తామని ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి దుర్గాభవాని అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జేవీ భవన్ నుంచి ర్యాలీగా వచ్చి సిద్దవటం రోడ్డులోని జ్యోతిరావుపూలే సర్కిల్ వద్ద బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం ఎన్నికల ముందు బెల్టు షాపులు తొలగిస్తానని, అంచలంచెలుగా మద్యపానాన్ని నిషేధిస్తానని హామీ ఇచ్చి, నేడు ప్రజల ఆరోగ్యాన్ని, పేదల కుటుంబాలను రోడ్డు పాలు చేసే దిశగా అడుగులు వేస్తున్నారని ఆమె విమర్శించారు. రాష్ట్రంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని ఎందుకు అమలు చేయలేకపోతున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం ఎక్సైజ్ సీఐకి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి, క్రిష్ణవేణి, సీపీఐ ఏరియా పట్టణ కార్యదర్శులు వీరశేఖర్, చంద్రశేఖర్, జకరయ్య, చంద్రమోహన్‌రాజు, మహిళా సమాఖ్య ఏరియా అధ్యక్షురాలు విజయమ్మ, సిద్దమ్మ పాల్గొన్నారు.

జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఆర్‌సీపీ నాయకులు

పోరుమామిళ్ల: జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలని ఆర్‌సీపీ మండల కార్యదర్శి ఎం.చిన్నరంతుల్లా, గౌరవాధ్యక్షుడు మహమ్మద్ ఖాసీం, అధ్యక్షుడు సోమేశుల రామ్మోహన్‌లు పేర్కొన్నారు. కడపలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించాలని గత 32 రోజులుగా ఆర్‌సీపీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే దీక్షలకు మద్దతుగా మంగళవారం తహసీల్దార్ శేషారాంసింగ్‌కు వినతిపత్రం అందించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఉక్కు ఫ్యాక్టరీని నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రమాదాల పట్ల అవగాహన కల్పించాలి : ఎస్ఈ



నర్సాపురంలో విద్యుత్తు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఈ శివప్రసాద్‌రెడ్డి

పోరుమామిళ్ల: విద్యుత్తు వినియోగదారులకు ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండేందుకు విద్యుత్తు సిబ్బంది అవగాహన కల్పించాలని విద్యుత్తుశాఖ ఎస్ఈ శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన పోరుమామిళ్ల, నర్సాపురం విద్యుత్తు సబ్‌స్టేషన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నర్సాపురంలో విద్యుత్తు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పోరుమామిళ్లలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీలకు సంబంధించిన బకాయిలు రూ.21,83,64,000 ఉన్నాయన్నారు. పోరుమామిళ్ల మండలంలో రూ.5,54,13,000, కలసపాడులో 1,57,85,000, కాశినాయనలో 1,17,57,000, బి.కోడూరులో రూ.58,78,000 బకాయిలు వసూలు కావాల్సి ఉందన్నారు. వినియోగదారులు, రైతులు ప్రతిఒక్కరూ మీటర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్తు చౌర్యం నేరమని, కర్రలపై విద్యుత్తు తీగలను లాగడం మానుకోవాలన్నారు. దీనివల్ల ప్రమాదాలు సంభవిస్తాయన్నారు. విద్యుత్తు వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించి విద్యుత్తుశాఖ అభివృద్ధికి తోడ్పాటందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకటసుబ్బయ్య, ఏడిఓ సురేంద్రనాథ్‌లు పాల్గొన్నారు.

ఘనంగా ఎద్దుల ఈశ్వరరెడ్డి 31వ వర్ధంతి



ఎద్దుల ఈశ్వరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న సీపీఐ నాయకులు

బద్వేలు: పట్టణంలోని స్థానిక జేవీ భవన్‌లో మంగళవారం ఎద్దుల ఈశ్వరరెడ్డి 31వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వర్ధంతి సందర్భంగా సీపీఐ నాయకులు ఎద్దుల ఈశ్వరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ ఏరియా పట్టణ కార్యదర్శులు వీరశేఖర్, చంద్రశేఖర్‌లు మాట్లాడారు. ప్రతిఒక్కరూ ఎద్దుల ఈశ్వరరెడ్డిని ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు జకరయ్య, చంద్రమోహన్‌రాజు, సంజీవ్, బాబు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ మహిళా విభాగం నియామకాలు

బద్వేలుటౌన్ : స్థానిక రాచపూటి నాగభూషణం డిగ్రీ కళాశాలలో మంగళవారం 5వ ఆంధ్రా బెటాలియన్, తిరుపతివారి ఆధ్వర్యంలో ఎన్‌సీసీ మహిళా విభాగం నియామకాలు జరిగాయని కళాశాల డైరెక్టర్ సాయిక్రిష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ హవాలాదారు శ్రీనివాసులు, నాయక్‌సుబేదార్, అత్తర్‌సింగ్‌ల ఆధ్వర్యంలో రాచపూటి నాగభూషణం డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యనభ్యసిస్తున్న 30 మంది విద్యార్థినీలను ఎంపిక చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్‌సీసీఏఎన్‌ఓ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిఒక్కరూ పాటించాలి

అట్లూరు: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరూ సంస్కృతి సంప్రదాయాలను తప్పక పాటించాలని సమరసత సేవా పౌండేషన్ డివిజన్ కోఆర్డినేటర్ వెంకటేష్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన అట్లూరు అరుంధతి వాడలో సరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధర్మ రక్షాబంధన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ప్రతి పౌరుడు ఒకరిపై ఒకరు ప్రేమాభిమానాలు, బాధ్యతలు కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ క్రిష్ణయ్య, మండల ధర్మ ప్రచారకర్త నాగసుబ్బయ్య, పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోండి

గోపవరం: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు వర్గాల వారికి ప్రభుత్వం అందజేస్తున్న సబ్సిడీ రుణాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధిని సాధించాలని ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కార్యాలయ సభాభవనంలో సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. బ్యాంకు అధికారులు మాట్లాడుతూ తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించేందుకు కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు మధన్‌మోహన్‌రెడ్డి, విజయకుమార్, విజయకుమార్‌రెడ్డి, టీడీపీ నేత ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

బ్రహ్మంగారిమఠం: ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ సమావేశాల్లో చట్టబద్ధత వెంటనే కల్పించాలని మంగళవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్ నేతలు ముట్టడించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రాజా మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి వారికి కావాల్సిన సదుపాయాలను కల్పిస్తామని ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందని, ప్రస్తుతం ఆ మాటే మరచి దళితులను పట్టించుకోవడం లేదని వారు దుయ్యబట్టారు. అలాగే రాబోయే ఎన్నికల్లో దళితుల సత్తా ఏమిటో చూపిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చెన్నయ్య, చెండ్రాయుడు, మండలాధ్యక్షుడు చెన్నయ్య, నారాయణ, సుభాష్, ఆంజనేయులు, మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఎమ్మార్పీఎస్ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రేపు కార్పొరేషన్ ఇంటర్వ్యూలకు హాజరు కావాలి

బ్రహ్మంగారిమఠం: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీలకు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు గురువారం జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి తెలిపారు.

కాలనీ సమస్యలు పరిష్కరించాలి

ఎర్రగుంట్ల: ఎర్రగుంట్లలోని ప్రకాష్‌నగర్, ఎస్బీఐ వెనుక వీదుల్లో ఉన్నసమస్యలను పరిష్కరించాలని సీపీఐ నాయకులు ఓబుళరెడ్డి, భవానిశంకర్, రాధాక్రిష్ణలు నగరపంచాయతి ఛైర్మన్ ముసలయ్యకు మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. ఇక్కడ వీధు లు కంపచెట్లతో నిండివున్నాయని, విద్యుత్ సౌఖర్యం లేనందున విషపురుగులు సంచారిస్తున్నాయని వీటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఎర్రగుంట్ల: ఆదిజాంబవ ధర్మరక్షాసమితి ఆధ్వర్యంలో షడ్చక్రదర్శన మహా భక్తాగ్రేశ్వరుడు కక్కయ్యమత్తమ్మ స్వాముల ద్వితీయ ఆరాధన కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను మంగళవారం ఎర్రగుంగ్లలో విడుదల చేశారు. ఈసందర్భంగా సమితి రాష్ట్ర సంయోజక్ నూకలరవీంద్ర మాట్లాడుతూ ఆగస్టు 17వ తేదీ నుంచి 19వ తేదీ వరకు జరిగే ఆరాధన కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సమితి నాయకులు కే.సహదేవుడు, కత్తిగంగాధర, అంకన్న, వై.చంద్రశేఖర్, శాంతకుమార్, కే.బాలు, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ పోస్టర్ విడుదల



మైలవరంలో పోస్టర్లను విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మైలవరం: ఈనెల 10వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు సంబందించిన పోస్టర్లను ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు వినయ్‌కుమార్ మంగళవారం మైలవరంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వినయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యా సమస్యల పరిష్కారానికి ఈ బంద్‌కు పిలునివ్వడం జరిగిందన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయంబర్స్‌మెంట్లను విడుదల చేసి పెంచేటట్లు చూడాలని తదితర సమస్యలు పరిష్కారానికి ఈ నెల 10న విద్యాసంస్థల బంద్‌ను నిర్వహించడం జరుగుతుందన్నారు.

నేరాల నివారణకు పటిష్ట చర్యలు- సీఐ



పాత బస్టాండులో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థలాలను పరిశీలిస్తున్న సీఐ ప్రవీణ్

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగులో నేరాల నివారణకు గట్టి చర్యలు తీసుకుంటున్నట్లు అర్బన్ సీఐ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు పట్టణంలోని ముద్దనూరు రోడ్డు, ప్రొద్దుటూరు రోడ్డు తదితర చోట్ల పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ జరిగిందని, వాహనదారులు ఎక్కువ సమయం ఆపకుండా వెంటనే వెళుతుండాలన్నారు. పట్టణంలో చోరీలు జరిగినా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరస్థులను తొందరగా పట్టుకోవచ్చన్నారు. లేకపోతే నేర స్తులను పట్టుకోవడం కష్టంగా ఉంటుందన్నారు. రాత్రి సమయంలో ప్రధాన రోడ్లపై మద్యం సేవించిన వారు, ఇతరులు ఉండకుండా వెళ్లిపోవాలన్నారు. ప్రయాణికులు అయితే అవసరాన్ని బట్టి ఉండాలని చెప్పారు. మద్యం షాపుల యజమానులు నిబందనలు పాటించాలని, తమ సిబ్బంది వచ్చేంతవరకు ఉండరాదని, లేనిచో చర్యలు తప్పవన్నారు. హెడ్ కానిస్టేబుల్ నూర్‌బాష, పాస్‌పోర్టు అధికారి దేవదాసు పాల్గొన్నారు.

శిథిలావస్థలో సరస్వతీ నిలయం

దెబ్బతింటున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలు

జమ్మలమడుగు రూరల్ : ఎందరినీ ప్రయోజకులను చేసిన చదువులమ్మ శిథిలావస్థకు చేరుకుంది. పట్టించుకునే వారు లేక వెలవెలబోతోం. జమ్మలమడుగు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల దుస్థితి ఇదీ... 1969లో కళాశాల భవనాలు నిర్మించారు. ప్రభుత్వం కళాశాలకు చెందిన భవనాలు శిథిలావస్థకు చేరాయి. కళాశాలలో విద్యార్థులు చదువుకోవాలన్నా పైకప్పు నుంచి పెచ్చులూడి పడుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. గతంలో ఓ విద్యార్థికి గాయాలయ్యాయి.సుమారు 10 తరగతి గదులకు నిధులు మంజూరైనట్లు కళాశాల అధ్యాపకులు తెలిపారు. మంత్రి ఆదినారాయణరెడ్డి రూ.1కోటి 40లక్షలు మంజూరయ్యాయని, శిథిలావస్థకు చేరిన భవనాలు పడగొట్టి నిర్మించేందుకు ఇంటర్ బోర్డు అధికారులు అనుమతి ఇవ్వాలని విద్యార్థులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఇంటర్‌బోర్డు అధికారులు తమ కళాశాలకు కొత్త భవనాల నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని వారు విన్నవిస్తున్నారు.



నెర్రెలు చీలిన కళాశాల గోడలు



పెచ్చులూడిన దృశ్యం



బయటపడిన పైకప్పులోని కడ్డీలు

ఘనంగా ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి వర్ధంతి

జమ్మలమడుగు రూరల్: కామ్రేడ్ ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి 31 వర్ధంతి సందర్భంగా పట్టణం లో మంగళవారం సీపీఐ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చా రు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు ప్రసాద్ మాట్లాడుతూ పెద్దపసుపుల గ్రామంలో భూస్వామి కుటుంబంలో జన్మిం చిన ఈశ్వరరెడ్డి ఆయనకున్న 600 ఎకరాల భూమిని సీపీఐ పార్టీ కోసం కార్మిక, రైతు, స్వాతంత్ర్య ఉత్సవాల్లో ఖర్చు చేసిన ఘనత ఆయనకు ఉందన్నారు. నాలుగుసార్లు ఎంపీ గాను, ఒకసారి ఎమ్మెల్సీగా పదవులు అలంకరించారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు దండు రవి, రంజిత్, వినోద్, పీరా, కేశవరెడ్డి, ఎఐవైఎఫ్ నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో...కామ్రేడ్ ఎద్దుల ఈశ్వరరెడ్డికి 31వ వర్దంతి సందర్భంగా సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఎర్రగుంట్ల నాలుగురోడ్ల కూడలిలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎంవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈశ్వరరెడ్డి నాలుగుసార్లు ఎంపీగాను, ఒక సారి ఎమ్మెల్సీగా ఎంపికై ప్రజాసేవకు అంకితమైయ్యారన్నారు. కడవరకు కమ్యునిస్టుపారీటలో ఉండి కార్యాలయంలోనే తుదిశ్వాశ విడిచారని గుర్తుచేశారు. ఈకార్యక్రమంలో భవానిశంకర్, మల్లుగోపాల్‌రెడ్డి, నరసింహులు, నారాయణ, రాదాక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

- మీ సమస్యలుంటే ఈ కింది నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.
- ఎర్రగుంట్ల - 9441112349
- ముద్దనూరు - 8099575259
- జమ్మలమడుగుటౌన్ - 9948300003
- జమ్మలమడుగురూరల్- 9848855313
- మైలవరం - 9912265711
- పెద్దముడియం - 9494835608
- కొండాపురం- 9440941345

సినిమా గైడ్

జమ్మలమడుగు

టీపీఆర్:	గౌతమ్ నంద
టీఎన్ఆర్:	ఫిదా
సాయిరాం :	దువ్వాడ జగన్నాథమ్

సాంఘిక దురాచారాలపై కఠినచర్యలు-డీఎస్పీ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

ఎర్రగుంట్ల: సాంఘిక దురాచారాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కడప డీయస్పీ షేక్ మాసమ్‌బాషా తెలిపారు. నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఆయన మంగళవారం సాయంత్రం ఎర్రగుంట్ల సీఐ కార్యాలయాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్కా నిర్వహించినా, గుట్కాలు అమ్మినా కేసులు పెట్టమేకాకుండా కఠినచర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బెల్టుషాపులేని రాష్ట్రంగా ప్రకటించినందున ఎక్కడా బెల్టుషాపులు నిర్వహించకూడదని హెచ్చరించారు. కడపకు మంచి పేరుందని దాన్ని కపాడేందుకు బక్రీద్, వినాయకచవతి, ఇతర పండుగల సందర్భంగా నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పోలీసు 30యాక్టు ఉన్న దృష్ట్యా ఎక్కడా ఆందోళనలు చేయరాదన్నారు. పోలీసుల అనుమతి తప్పని సరిగా ఉండాలన్నారు. పోలీసుస్టేషన్‌లో సివిల్ పంచాయతిలు చేయరాదని, ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి ఎఫ్ఐఆర్‌ను నమెదు చేయాలన్నారు. పోలీసులు ప్రజల నమ్మకాన్ని కోల్పోకూడదన్నారు. ఈకార్యక్రమంలో సీఐ పి.శ్రీనివాసరెడ్డి, ఎస్ఐలు వెంకటనాయుడు, వీరబ్రహ్మాంలు పాల్గొన్నారు.

యువతకు మార్గదర్శి - ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి

కడప, ప్రకాష్‌నగర్ : ప్రజా సేవలో అంకితభావంతో పని చేసే యువతకు మార్గదర్శిగా నిలిచిన వ్యక్తి ఎద్దుల ఈశ్వర్‌రెడ్డిని సీపీఐ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య తెలిపారు. మంగళవారం స్థానిక హోచ్‌మెన్ భవన్‌లో ఎద్దుట ఈశ్వర్‌రెడ్డి 31వ వర్ధంతి సభను జరిపారు. కార్యక్రమంలో నగర సమితి అధ్యక్షుడు జి.క్రిష్ణమూర్తి, చెన్నకేశవరెడ్డి, నగర కార్యదర్శి వెంకటశివ పాల్గొన్నారు.

ఆ స్థల వివాదంలో... మాజీ కార్పొరేటర్‌కు సంబంధం లేదు

కడప, మారుతీనగర్

నగర బీడీకాలనీకి చెందిన ఓస్థల వివాదంలో వైసీపీ మాజీ కార్పొరేటర్‌కు ఎటువంటి సంబంధం లేదని బీడీ కాలనీ వాసులు పేర్కొన్నారు. ఆ మేరకు మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. 10 సంవత్సరాలుగా తిరుపతి వెంకటేశ్ అనే వ్యక్తి బీడీకాలనీలో బాడుగకు నివాసం ఉండేవారన్నారు. ఎక్కడైనా కాసింత జాగా ఇస్తే ఇల్లు వేసుకుంటూనని మాజీ కార్పొరేటర్‌ను కోరగా ఆ ప్రాంత నివాసి వీరభద్రకు చెందిన ఖాళీ జాగాలో ఇల్లు వేసుకోమని చెప్పారన్నారు. ఆ మేరకు వెంకటేశ్ ఆ స్థలంలో ఇంటిని నిర్మించుకుంటుండగా వీరభద్ర ఇంటికి వెనుకవైపున్న నివాసం ఉన్న డేరంగుల సుబ్బరాయుడు, అతని అనుచరులు వెంకటేశ్‌పై దాడి చేయడం జరిగిందన్నారు. ఇదిలావుండగా దాడి చేసిన డేరంగుల సుబ్బరాయుడు రిమ్స్ పోలీసు స్టేషన్‌లో బాధితుడైన వెంకటేశ్‌పై కేసు నమోదు చేయించారన్నారు. పోలీసులు వెంకటేశ్‌ను అరెస్టు చేయగా చూడడానికి స్టేషన్‌కు వెళ్ళిన వీరభద్రను కూడా పోలీసు స్టేషన్‌లో ఉంచడం జరిగిందన్నారు. దాడి విషయంగా పూర్తి విచారణ జరిపించి వెంకటేశ్‌ను, వీరభద్రను స్టేషన్ నుంచి బయటకు పంపాలన్నారు.

కొండలా... కల్వర్టులా..?

ఇబ్బందులు పడుతున్న వాహనచోదకులు, పాదచారులు

● ప్రణాళికబద్ధంగా నిర్మించని కల్వర్టులు


గోకుల్‌లాడ్జి దగ్గర..


మోచంపేటకు వెళ్లే మార్గంలో


చిలకలబావి వద్ద..


మస్తాన్‌వలి వీధిలో...

కడప, అర్బన్ : నగరంలో నిర్మిస్తున్న కల్వర్టులు కొండలను తలదన్నేలా వున్నాయి. నగరంలోని ముఖ్య ప్రదేశాలలోనే కాదు లోతట్టు ప్రాంతాల్లో గల్లీల్లో నిర్మించిన కల్వర్టుల పరిస్థితి అలాగే వుంది. ఒక ప్రణాళికా బద్ధంగా నిర్మించని కారణంగా అవి అందరికీ ఇబ్బందులు కలిగిస్తున్నాయి. రోడ్డుకు మూడు,నాలుగు అడుగుల ఎత్తులో నిర్మించడం వల్ల వాహనచోదకులు, పాదచారులు, తోపుడుబండ్ల వారు, లాగుడు రిక్షా వారు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక వృద్ధులు, మహిళలు, చిన్నపిల్లలు చాలా జాగ్రత్తగా ఈ కల్వర్టులపై నుంచి పోవాల్సి వస్తోంది. లేకుంటే జారిపడి గాయాలపాలైన సంఘటనలు ఎన్నో వున్నాయి. ఈ విషయమై సంబంధిత అధికారులను అడిగితే భవిష్యత్‌లో రోడ్లుఎత్తుగా నిర్మించినప్పుడుసరిపోతుందిలేనని నిర్లక్ష్యపు సమాధానంతో సరిపుచ్చుకుంటున్నారు. గోకుల్‌లాడ్జి నుంచి క్రిష్ణసర్కిల్ వైపువెళ్లే మార్గంలోని కల్వర్టు, రెండో గాంధీ బొమ్మ నుంచి మోచంపేట మార్గమధ్యలో వున్న కల్వర్టు, చిలకలబావి సమీపంలో, అల్మాస్‌పేట సమీపంలో వున్న కల్వర్టులు దాటాలంటే అందరూ అప్రమత్తంగా వుండాల్సిందే. ఇక గల్లీలో మస్తాన్‌వల్లివీధి, అగాడి ఎర్రబడి, సాలెనాగయ్య వీధి, ఉర్దూ స్కూలువద్ద కల్వర్టులు ప్రమాదకరంగా వున్నాయి. మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా వుంది.


అల్మాస్‌పేట వద్ద...


అగాడివీధిలో...

సిబ్బంది సంక్షేమానికి కృషి : ఎస్పీ బాబూజీ


హెడ్‌కానిస్టేబుల్ సతీమణికి చెక్ అందజేస్తున్న ఎస్పీ బాబూజీ

కడప, క్రైం : పోలీసు సిబ్బంది సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీ పేర్కొన్నారు. ఇటీవల ఆనారోగ్యంతో మరణించిన దువ్వూరు హెడ్‌కానిస్టేబుల్ జయచంద్ర కుమార్ సతీమణి శాంతికుమారికి రూ. 4 లక్షల చెక్‌ను మంగళవారం ఎస్పీ తన చాంబర్‌లో అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

33వ రోజుకు చేరిన ఉక్కు దీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు,తదితరులు

కడప, ప్రకాష్‌నగర్ : జిల్లాలో ఉక్కు పరిశ్రమ నెలకొల్పాలని ఉక్కు పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్షలు 33వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను ప్రముఖ విద్యా సంస్థ బాలవికాస్ కరస్పాండెంట్ గంగయ్య పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కర్మాగారం ఏర్పాటు చేయడం జరుగుతుందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు పరిశ్రమపై ఎలాంటి సానుకూలత ఇవ్వలేదన్నారు. రాయలసీమ జిల్లాలు కరువు కాటకాలతో అల్లాడుతున్నయని అన్నారు. విశాఖలో స్టీల్‌ప్లాంటు ఏర్పాటు చేశాకే ఆ ప్రాంతం అభివృద్ధి చెందిందని అన్నారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసే నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత వస్తుందని అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శేఖర్, నాగరాజు, బాలదాసు, బాబు, శివ, మోహన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలకు 11న ఇంటర్వ్యూలు

తొండూరు: వివిధ కార్పొరేషన్ల కింద సబ్సీడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్నవారికి 11వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ మల్లీశ్వరి తెలిపారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ రుణాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. 11వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎంపీడీఓ కార్యాలయ సభాభవనంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. అభ్యర్థులు సర్టిఫికెట్లు, ఆధార్, రేషన్‌కార్డులు దరఖాస్తుతో హాజరు కావాలన్నారు.

ఉద్యోగికి బదిలీ సాధారణమే

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం





వీరన్నగట్టుపల్లెలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ ప్రభావతమ్మ, రామిరెడ్డిపల్లె జడ్పీ హైస్కూలులో...

వేంపల్లె: రామిరెడ్డిపల్లె జిల్లా పరిషత్ హైస్కూలులో బదిలీ అయిన ఉపాధ్యాయులను సత్కరించారు. హైస్కూలు హెడ్మాస్టర్ రామాంజనేయులరెడ్డి ఆధ్వర్యంలో 11 మంది ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలతో సత్కరించారు. గ్రామ సర్పంచ్ శివరామిరెడ్డి మాట్లాడుతూ హైస్కూలు అభివృద్ధికి బదిలీ అయిన ఉపాధ్యాయులు కృషి చేశారన్నారు. ఉపాధ్యాయులు ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

● వీరన్నగట్టుపల్లెలో...

వీరన్నగట్టుపల్లె ప్రాథమిక పాఠశాలలో బదిలీ అయిన ఇద్దరు ఉపాధ్యాయులను సత్కరించారు. ప్రధానోపాధ్యాయులు ప్రసాద్‌గుప్త, ఉపాధ్యాయులు స్వర్ణలతను ఎంఈఓ ప్రభావతమ్మ శాలువా, పూలమాలలతో సత్కరించారు. సీఆర్‌పీ ప్రకాష్‌రెడ్డి, ఉపాధ్యాయురాలు భరతలక్ష్మి, స్కూల్ కమిటీ ఛైర్మన్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న సర్పంచ్

తుమ్మలపల్లెలో....

తొండూరు: ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికీ బదిలీ తప్పనిసరి అని ఎంఈఓ వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుమ్మలపల్లె టీచర్ సూర్యనారాయణరెడ్డి ఐదేళ్లగా గ్రామంలో మంచిగా పేరొందిన వ్యక్తి అని ఆయన కొనియాడారు. సర్పంచ్ గంగిరెడ్డి మాట్లాడుతూ సూర్యనారాయణరెడ్డి పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించి అందరితో బాగా మెలిగేవారని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



హిమకుంట్ల పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ విధానాన్ని పరిశీలిస్తున్న జడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణయ్య

సింహాద్రిపురం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య పథకాలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ పొరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం హిమకుంట్ల ఉన్నత పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్‌ను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకోసం చిన్నారులు వ్యాధుల భారిన పడకుండా ఎంఆర్ వ్యాక్సిన్ అందజేస్తోందన్నారు. ఈ వ్యాక్సిన్‌ను ప్రతి చిన్నారి సద్వినియోగం చేసుకుని ప్రాణాంతకర వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు. ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిన ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయడంలో డాక్టర్ మల్లికార్జునయ్య మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు వారికి ఈ టీకా అందేలా అందరి సహకారం అవసరమన్నారు. ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డ ఆరోగ్యం శ్రేయస్కరం



గర్భిణులకు, బాలింతలకు అవగాహన కల్పిస్తున్న అంగన్వాడీ సూపర్‌వైజర్

తొండూరు: బిడ్డకు పుట్టిన వెంటనే తల్లిపాలు తాపితే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని అంగన్వాడీ సూపర్‌వైజర్ వెంకటరమణమ్మ పేర్కొన్నారు. మంగళవారం ఇనగలూరు, పాలూరు గ్రామాల్లో అంగన్వాడీ సెంటర్లలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణులకు, బాలింతలకు తల్లిపాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రుపాలు ఇవ్వడంతో పోషక విలువలు పెరిగి బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందన్నారు. తల్లిపాలులో పోషక విలువలు పెరిగేందుకు ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. పోతపాలు ఇస్తే వారికి ఆరోగ్య రీత్యా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. తల్లులు ఎండలో బయటకు పోయినప్పుడు వచ్చిన వెంటనే బిడ్డకు పాలు ఇవ్వకూడదన్నారు. పది నిమిషాలు తర్వాత పాలు ఇవ్వాలన్నారు. గర్భిణులకు సీమంతం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ సిద్దేశ్వరమ్మ, రామలక్షుమ్మ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో బంగారు పతకం



విజేతను అభినందిస్తున్న కరెస్పాండెంట్

వేంపల్లె: అంతర్జాతీయ కరాటే పోటీల్లో వేంపల్లె చైతన్య హైస్కూలు విద్యార్థి బంగారు పతకం సాధించారు. కర్ణాటకలోని గంగావతిలో 5, 6 తేదీల్లో జపాన్ కరాటే దో హకుహ కాయ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మొదటి ఇండో శ్రీలంక ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ నిర్వహించారు. వేంపల్లె చైతన్య హైస్కూలు 8వ తరగతి విద్యార్థి ఆర్.రాజేష్ కరాటే పోటీల్లో కటా ఈవెంట్‌లో 13 ఏళ్ల కేటగిరిలో బంగారు పతకం సాధించారని చైతన్య కరస్పాండెంట్ చక్రపాణి తెలిపారు. విజేతను కరస్పాండెంట్, మేనేజింగ్ డైరెక్టర్ చేతన్‌రెడ్డి అభినందించారు. శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ విజయ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

దోమల నివారణకు మందు పిచికారీ



మందు పిచికారి చేస్తున్న దృశ్యం

వేంపల్లె: వేంపల్లె మేజర్ పంచాయతీలో దోమల నివారణకు మందు పిచికారిచేస్తున్నారు. ఈఓ నాగభూషనంరెడ్డి, ఉపసర్పంచ్ మునీర్ ఆయా వార్డుల్లో దగ్గరుండి మురుగు కాల్వల్లో మందును పిచికారి చేయిస్తున్నారు. ఇటీవల దోమలు అధికం కావడంతో ప్రజల అసౌకర్యాన్ని గుర్తించి వారం రోజులుగా దోమలకు మందు పిచికారి చేస్తున్నామన్నారు. పట్టణమంతా దోమల నివారణకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

అంజన్నకు ప్రత్యేక పూజలు

తొండూరు: శ్రావణ మంగళవారం పురస్కరించుకుని తొండూరు పాటిమీద ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయాన్నే ఆలయ అర్చకుడు నాగరాజు శర్మ, స్వామివారికి అభిషేక పూజలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం భక్తులు ఆకుపూజ, తదితర పూజలు నిర్వహించారు. శ్రావణ మంగళవారం పురష్కరించుకుని భక్తులు ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సింహాద్రిపురం మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	7674950740
ఎంపీడీఓ	9959558658
ఎస్ఐ	9440796978
పీఆర్ ఏఈ	9440979754
విద్యుత్ ఏఈ	9440811936
హౌసింగ్ ఏఈ	7093931133
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9100122393
ఎంఈఓ	9966452012
ఏఓ	9966438569

నాగరంగేశ్వర్‌రెడ్డి సేవలు ప్రశంసనీయం

సింహాద్రిపురం: ఉపాధ్యాయుడు నాగరంగేశ్వరరెడ్డి సేవలు ప్రశంసనీయమని సర్పంచ్ వరలక్ష్మి, వైకాపా నేత శివచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అగ్రహారం ప్రాథమిక పాఠశాలలో బదిలీపై వెళ్లిన నాగరంగేశ్వరరెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎనిమిదేళ్లు మన పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికి కృషి చేసిన నాగరంగేశ్వరరెడ్డి ప్రశంసనీయుడన్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ ప్రభావతి, ఉపాధ్యాయులు కృష్ణమూర్తిరెడ్డి, ఉమాదేవి, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



నాగరంగేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

ఇంటర్వ్యూకు 221 మంది హాజరు

చాపాడు: ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం జరిగిన సబ్సిడీ బ్యాంకు రుణాల కోసం 221 మంది నిరుద్యోగులు హాజరైనట్లు ఎంపీడీవో రామదాసు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీపీ వెంకటలక్షుమ్మ, సర్పంచులు నాయబ్ రసూల్, ఎంపీటీసీలు లక్ష్మిదేవి, వెంకటసుబ్బయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ సూపర్‌వైజర్ జాకీర్ హుస్సేన్, సూపరింటెండెంట్ గైబున్నిసా, కార్పొరేషన్, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్లు వెంకటేశ్వరరావు, పీరూ సాహెబ్, అబ్దుల్ రసూల్‌లు పాల్గొన్నారు.

మురికిని తొలగించాలంటూ ఆదేశం



మురికి కాలువను పరిశీస్తున్న ఎంపీపీ వెంకటలక్షుమ్మ, అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

చాపాడు: మండలంలోని భద్రిపల్లె గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల చుట్టూ ఉన్న మురికి కాలువను ఎంపీపీ వెంకటలక్షుమ్మ, ఎంపీడీవో రామదాసు, ఈవోపీఆర్‌డీ వెంకటసుబ్బారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ నెల 8న 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో పాఠశాల చుట్టూ మురికి - పట్టించుకోని అధికారులు అనే వార్త ప్రచురితమైంది. విజయవాడలోని ప్రిన్సిపల్ సెక్రటరి కార్యాలయం వారు ఈ వార్తకు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు. వెంటనే వారు మురికి కాలువను పరిశీలించి కాలువలోని పూడికను తొలగించి మురికినీటిని పొలాల్లోకి వెళ్లే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వారు ఆ గ్రామ సర్పంచ్ పార్వతమ్మను కోరారు. అధికారులు పాఠశాలను పరిశీలించారు. పాఠశాలకు ప్రహారీగోడను నిర్మించాలని హెడ్మాస్టర్ పుల్లయ్య ఎంపీపీని, అధికారులను కోరారు.

కక్కయ్యస్వామి ఆరాధన పోస్టర్లు విడుదల



గోడపత్రాలను విడుదల చేస్తున్న సమితి సభ్యులు

మైదుకూరు: పట్టణంలోని శివునిమాన్యం వీధిలోని వినాయక స్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం ఆదిజాంబన ధర్మ రక్షా సమితి ఆధ్వర్యంలో కక్కయ్య స్వామి ద్వితీయ ఆరాధన గోడ పత్రాలను విడుదల చేశారు. బి.మఠంలోని కక్కయ్య స్వామి మఠంలో ఈ నెల 17 నుంచి 19 వరకు మహోత్సవాలను నిర్వహిస్తున్నారు. 17న కక్కయ్య, ముత్తెమ్మల శోభయాత్ర, కలశ జలాభిషేకం, భజనలు, 18న స్వామివార్లు బ్రహ్మైక్యం పొందిన రోజు కావడంతో విశ్వశాంతి హోమం, 19న గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు సమితి రాష్ట్ర కార్యదర్శి నూకల రవీంద్ర, సభ్యులు ముస్తాపురం కొండయ్య, నాగభూషణం, పుల్లయ్య, సుబ్రమణ్యం, చంద్రశేఖర్ తదితరులు పేర్కొన్నారు. అనంతరం వారు గోడపత్రాలను విడుదల చేశారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు



పత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

చాపాడు: మండలంలోని రేపల్లె గ్రామంలో ఓ మైనర్ బాలికతో అదే గ్రామానికి చెందిన మహేష్ వివాహం చేసుకుంటుండగా ఆ వివాహాన్ని ఐసీడీఎస్ అంగన్వాడీ సూపర్‌వైజర్ నీరజ, పోలీసులు అడ్డుకున్నారు. మైనర్ బాలిక చియ్యపాడులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ఇరువురు శ్రీకాళహస్తికి వెళ్లి పెళ్లి చేసుకోవాలనే ప్రయత్నంలో ఉండగా గ్రామంలోని కొంతమంది వ్యక్తులు కడపలోని జిల్లా బాలికా సంరక్షణ సంక్షేమం వారికి సమాచారం అందించారు. దీంతో సూపర్‌వైజర్ పోలీసుల సహాయంతో వివాహాన్ని నిలుపుదల చేశారు. బాలికను తహసీల్దారు పుల్లారెడ్డి వద్దకు తీసుకొచ్చారు. ఆయన బాలికను కడపలోని బాలికా సంరక్షణ సంక్షేమ కమిటీ వారి వద్దకు పంపించారు.

అసౌకర్యాలకు నిలయం...

ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి





పంపిణీకి సిద్ధంగా ఉన్న ఆయుర్వేదిక్ మందులు, కోటవీధిలో ఉన్న ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రి

బద్వేలు టౌన్ : వేల సంవత్సరాలుగా మానవాళికి ప్రకృతి సిద్ధమైన మొక్కలు, ఆకుల ద్వారా తయారు చేసిన ఔషధాలతో వైద్యాన్ని అందించిన ఆయుర్వేద వైద్యంపై నేడు ప్రభుత్వం అశ్రద్ధ వహిస్తుంది. పట్టణంలోని కోటవీధిలో ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి అసౌకర్యాలకు నిలయంగా తయారైంది. ఏళ్ల తరబడి ఆసుపత్రిలో సిబ్బందికి, రోగులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు కానీ, ఆయుర్వేదశాఖ అధికారులుకానీ పట్టించుకున్న పాపాన పోలేదు. పట్టణంలో కాస్తో, కూస్తో ఆయుర్వేద వైద్యం అందిస్తున్న ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో కనీస మౌలిక వసతులు కూడా కల్పించడం లేదు. ఆయుర్వేద వైద్యశాలకు గ్రాస్టిక్‌ట్రబుల్, మోకాళ్లు, కీళ్లనొప్పులు, మలబద్ధకం, ఊబకాయం, నరాలకు సంబంధించి సుమారు 100 మంది వరకు రోగులు ఆయుర్వేద వైద్యశాలలో చికిత్సలు పొందుతున్నారు. ఇటీవల కోటవీధిలో ఉన్న పాత ప్రభుత్వాసుపత్రిలో ఎన్నో సంవత్సరాల నుంచి ప్రజలకు వైద్యసేవలందిస్తూ ఉండేది. గత రెండు సంవత్సరాల క్రితం కోటవీధిలో ఉన్న పాత ప్రభుత్వాసుపత్రిని సిద్దవటం రోడ్‌లోని సీమాంక్ ఆసుపత్రికి తరలించడంతో చుట్టుపక్కల గ్రామాలకు ఈ ఆయుర్వేద వైద్యశాలే దిక్కు అయింది. దీంతో వైద్యశాలకు వచ్చే రోగుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది. ఇక్కడ జూలై నెలలో ఆయుర్వేద డాక్టర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటికీ వారంలో రెండు రోజులు మాత్రమే వైద్యుడు ప్రజలకు చికిత్సలు అందిస్తున్నారు. దీంతో రోజు రోజుకు ఆయుర్వేదంపై రోగులు చికిత్స కోసం ఇక్కడకు వస్తుండటంతో రోగులంతా ఆయుర్వేద వైద్యానికి అలవాటు పడ్డారు. ప్రధానంగా వైద్యశాలలో విద్యుత్తు సదుపాయం లేకపోవడంతో సిబ్బంది తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఆసుపత్రికి ఆయుర్వేద వైద్యం కోసం ఎక్కువగా మహిళలు వస్తుండటంతో కనీసం మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో మహిళలు, వృద్ధులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్తు సరఫరా లేకపోవడంతో ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్స్ కానీ ఏవీ లేకపోవడంతో వైద్యులు, రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రోగులకు చికిత్సకు ఉపయోగపడే కొన్ని ఎలక్ట్రానిక్ పరికరాలకు కూడా విద్యుత్తు లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఆయుర్వేద ఆసుపత్రికి మౌలిక వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

కనీస మౌలిక వసతులు కల్పించాలి

పట్టణంలో ఉన్న ఒకే ఒక్క ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి కోటవీధిలో ఉంది. ఈ ఆసుపత్రిలో చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు ఆయుర్వేద చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రిలో విద్యుత్తు సరఫరా, మరుగుదొడ్లు లేకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీస మౌలిక వసతులు కల్పించాలి.

- లక్షుమ్మ, కోటవీధి

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

మైదుకూరు	9985402559
మైదుకూరు రూరల్	9966229965
ఖాజీపేట	9440925739
దువ్వూరు	9908951022
చాపాడు	8143585271
బ్రహ్మంగారిమఠం	8008965652

సినిమా గైడ్

మైదుకూరు	
విజయ్	: ఫిదా
భారత్	: నక్షత్రం
వెంకటేశ్వర	: గౌతమ్‌నంద
ఖాజీపేట	
రాజ్	: నక్షత్రం
దువ్వూరు	
రాయల్	: శతమానం భవతి

నేడు గర్భిణులకు వైద్య పరీక్షలు



విద్యార్థులకు టీకాలు వేస్తున్న దృశ్యం

దువ్వూరు: దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకు స్త్రీవ్యాధి నిపుణురాలితో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలో చేపట్టిన ఎంఆర్ వ్యాక్సిన్‌కు ప్రజలు విశేషంగా పాల్గొంటున్నారని, మంగళవారం మండల పరిధిలోని చింతకుంట, రామాపురం, మీర్జఖాన్‌పల్లె, అరుంధతీనగర్, అంబేద్కర్ నగర్, బయనపల్లె, సంగటి తిమ్మాయపల్లె గ్రామాల్లో 1025 మంది పిల్లలకు టీకాలు వేశారు.

ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 6,805 మంది పిల్లలకు టీకాలు వేశామన్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం

దువ్వూరు: దువ్వూరులోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న జోగమ్మ బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా పాఠశాలలో 8 సంవత్సరాలు ఉత్తమ సేవలు అందించారని మండల విద్యాశాఖాధికారి సుబ్బరాయుడు కొనియాడారు.

అనంతరం దుశ్శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్ టీకా తప్పక వేయించుకోండి

కొండాపురం: ఎమ్మార్ టీకా తప్పక వేయించాలని వైద్యాధికారిణి డాక్టర్ కవిత తెలిపారు. 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు ఈ టీకా తప్పక వేయించాలన్నారు. అక్షర పాఠశాలలో మంగళవారం పిల్లలకు ఆమె టీకా వేశారు. 3986 మంది పిల్లలకు టీకా వేయాల్సి ఉండగా 2000 మందికి పైగా వేశామన్నారు.

విద్యార్థులు అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

• ఆర్టీపీపీ ఎస్సీ ఎస్టీ అసోషియేషన్ విరాళం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ సీఈ కుమార్‌బాబు

ఎర్రగుంట్ల: అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకెళ్లాలని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది. ఆర్టీపీపీలోని ఏపీ ఎలక్ట్రిసిటి ఎస్సీ, ఎస్టీ అసోషియేషన్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో క్రిష్ణానగర్‌లోని ఎలిమెంటరీ స్కూల్‌కు వాటర్ ట్యాంకు, మోటార్, పైప్‌లైన్ రెండు చైర్స్ మంగళవారం విరాళంగా ఇచ్చారు. 1992లో ఏర్పడ్డ యూనియన్ సిల్వర్‌జూబ్లి సందర్భంగా పలుకార్యక్రమలను చేపట్టారు. స్థానిక అధ్యక్షుడు మనోహర్, సెక్రటరీ వై.సుధాకర్, ట్రెజర్ ఓబులేసు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు శివకుమార్, కార్యదర్శి ఏవీ కిరణ్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అలాగే మరోస్కూల్‌కు ప్లేట్లు, గ్లాసులు, వాటర్ పైప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. 125 మొక్కలు నాటారు.

ముగ్గురు సీఈలకు ఘనంగా సన్మానం: ఆర్టీపీపీలో మంగళారం నిర్వహించిన సంఘం సిల్వర్‌జూబ్లీ కార్యక్రమంలో ఆర్టీపీపీ సీఈలుగా పనిచేసి ఉద్యోగవిరమణ పొంది. కుమార్‌బాబు, కృపాసాగర్, శ్యాంసన్‌లను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

పెరిగిపోతున్న అక్రమ విద్యుత్తు వాడకం

• ప్రొద్దుటూరు డివిజన్‌లో 2016-17లో 5,582 అక్రమ విద్యుత్తు కేసులు గుర్తింపు

• వాటిలో 3,455 కేసుల నుంచి రూ.1,04,28,447 వసూళ్లు

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్: రోజురోజుకు పెరిగిపోతున్న అక్రమ విద్యుత్తు వాడకంపై విద్యుత్తు పంపిణీ సంస్థలు నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్నాయి. దీంతో నష్టాల నివారణకు యేటేటా విద్యుత్తు ఛార్జీలను పెంచుతున్నాయి. దీని వలన రెగ్యులర్‌గా విద్యుత్తు బిల్లులు చెల్లిస్తున్న వినియోగదారులకు అదనపు భారం పడుతోంది. విద్యుత్తు పంపిణీ సంస్థలకు చెందిన ఇంటి దొంగల సహాయంతోనే అక్రమ విద్యుత్తు వాడకం జరుగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నా అధికారులు అటువైపు చర్యలు తీసుకోవడంలేదు. నామమాత్రపు దాడుల్లో దొరికిన సామాన్యులపై మాత్రమే చర్యలు తీసుకుంటున్నారు. ప్రొద్దుటూరు డివిజన్‌లో 2016-17లో 5,582 అక్రమ విద్యుత్తు కేసులు గుర్తించి వాటిలో 3,455 కేసుల నుంచి రూ.1,04,28,447 వసూళ్లు చేశారు.

• విద్యుత్తు శాఖ డివిజన్‌లో 10 మండలాలు, 17 సెక్షన్లు ఉన్నాయి. ఈ డివిజన్‌లో 2007-08లో విద్యుత్తు లైన్ల నుంచి కొక్కీలు తగిలించి నేరుగా విద్యుత్తు వాడుతున్న 13 కేసులను అధికారులు గుర్తించారు. 2014-15లో 1,821 కేసులను, 2015-16లో 2,259 కేసులను, 2016-17లో 1,817 కేసులను, 2017-18లో ఇప్పటి వరకు 478 కేసులను అధికారులు గుర్తించారు. వీరి నుంచి 2014-15లో రూ.3,86,354, 2015-16లో రూ.4,44,845, 2016-17లో రూ.3,76,683, ఈ ఏడాదిలో ఇప్పటి వరకు రూ.16,983 వసూలు చేశారు. విద్యుత్తు సర్వీసులు ఉండి మీటర్లను ట్యాంపరింగ్ చేసి అక్రమ విద్యుత్తు వాడుతున్న వారిపై 2014-15లో 85, 2015-16లో 421, 2016-17లో 1,822, 2017-18ల ఇప్పటి వరకు 681 కేసులను అధికారులు గుర్తించారు. వీటిలో2014-15లో 85కేసుల్లో రూ.4,59,070, 2015-16లో 387 కేసుల్లో రూ.19,50,175, 2016-17లో 1,556 కేసుల్లో రూ.47,07,769, 2017-18లో 145 కేసుల్లో రూ.2,63036లు వసూలు చేశారు. అయితే అధికారులు గుర్తించిన, పట్టుకున్న అక్రమ విద్యుత్తు వాడకం కన్నా వినియోగం ఎక్కువగానే ఉంది.

ఇంటి దొంగలపై చర్యలు తీసుకుంటే తప్ప విద్యుత్తు శాఖలోని అక్రమ విద్యుత్తు వాడకాన్ని పూర్తిగా అరికట్టడం సాధ్యం కాదని ప్రజలు భావిస్తున్నారు. ఇంటి దొంగలపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

గ్రామాల్లో ముఠా కక్షలు వద్దు



కళాజాత కార్యక్రమంలో మాట్లాడుతున్న ఏఎస్ఐ ఓబులేసు తదితరులు

రాజుపాళెం: గ్రామాల్లో ముఠాకక్షలు మాని స్నేహ భావంతో మెలగాలని ప్రొద్దుటూరు రూరల్ సీఐ ఓబులేసు, క్రైం బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రంజిత్‌లు పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కొర్రపాడు గ్రామంలోని జడ్పీ హెచ్ హైస్కూలులో కడప కళాజాత బృందంచే పోలీసు కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలకు కక్షలు పెంచుకోకుండా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ప్రజలకు తెలిపారు. కళాజాత బృందంచే ప్రజలను ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. ఎస్ఐ శ్రీనివాసులు, ఎఎస్ఐ బాబు, హెడ్‌కానిస్టేబుళ్లపాల్గొన్నారు.

కాలువ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయండి



ధర్నా చేస్తున్న డీవైఎఫ్ఐ నాయకులు

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయం ఎదుట మంగళవారం డీవైఎఫ్ఐ నాయకులు జిల్లా కార్యదర్శి శివకుమార్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ ముద్దనూరు రోడ్డులో డ్రైనేజీ, రోడ్ల పనులు ఆలస్యంగా జరుగుతుండటంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా పూర్తి చేయాలని, అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, పీఆర్ ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థులు మురుగునీటితో, దుర్గంధతో ఇబ్బంది పడుతున్నారన్నారు. డీవైఎఫ్ఐ జమ్మలమడుగు కార్యదర్శి యల్లయ్య, రవి, నాగరాజు పాల్గొన్నారు.

అవీ.. ఇవీ

ఆర్అండ్ఆర్ పనులకు టెండర్ల దాఖలు



జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగులో మంగళవారం పంచాయతీరాజ్ కార్యాలయంలో ఆర్అండ్ఆర్ ప్రాజెక్టు కాలనీల్లో పలు అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్లు వేశారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఈఈ హరిరామకృష్ణయ్య విలేకరులతో మాట్లాడుతూ 26 పనులకు సంబంధించి 14 మంది కాంట్రాక్టర్లు తదితర పేర్లపై 133 షెడ్యూళ్లు అందజేశామన్నారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో ఓబన్నపేట, గండ్లూరు, కె.సుగుమంచిపల్లె, శెట్టివారిపల్లె, పొన్నతోట తదితర ప్రాంతాల్లో జిల్లా పరిషత్ హైస్కూలు, ఎలిమెంటరీ స్కూలు ప్రహరీగోడలు, అంగన్వాడీ కేంద్రాలు, దోబీఖానాలు, రోడ్లు, పారిశుధ్యం, తదితర పనులకు టెండర్లు పిలిచామన్నారు. రూ.10 లక్షలకు అయితే తమ కార్యాలయంలోనే టెండర్లు వేయవచ్చని అంతకు మించితే సీఈ పరిధిలో ఉంటుందన్నారు.

విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి



పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

జమ్మలమడుగు రూరల్: ఈనెల 10వ తేదీ విద్యాసంస్థల బంద్ నిర్వ హిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ కార్యదర్శులు డేవిడ్, వినయ్, రంజిత్, తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక షిరిడీసాయి జూనియర్ కళాశాలలో 10వ విద్యాసంస్థల బంద్‌కు సంబందించి పోస్టర్‌ను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను, వసతి గృహాలను మూసివేయడం దారుణమన్నారు. మెస్ ఛార్జీలు, స్కాలర్‌షిప్‌లు పెంచాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కష్టాలు ఇంకెన్నాళ్లు?



కష్టంగా దాటుతున్న వికలాంగుడు

జమ్మలమడుగు రూరల్: జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయం ప్రధాన గేటు వద్ద గ్రిల్ దెబ్బతిని ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి సోమవారం అర్జీదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. అందులో భాగంగా మంగళవారం ఉదయాన్నే ఓ వికలాంగుడు ఆర్డీవో కార్యాలయంలోకి వచ్చి సమస్య పరిష్కరించుకునేందుకు వస్తూ ప్రధాన గేటు వద్ద గ్రిల్ దెబ్బతినడంతో అతి కష్టంగా దాటుతున్నాడు. ఇప్పటికైనా మరమ్మతులు చేయించాలని ప్రజలు విన్నవిస్తున్నారు.

ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశం నిర్వహించాలి



జమ్మలమడుగు రూరల్: ఎస్సీ, ఎస్టీ డివిజనల్ విజిలెన్స్ మానిటరింగ్ సమావేశాన్ని వెంటనే నిర్వహించాలని మంగళవారం ఆర్డీవో దేవేంద్రారెడ్డికి బీజేపీ దళిత మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు మేకల ఆంజనేయులు అన్నారు. ఈ మేరకు ఆయన ఆర్డీవో దేవేంద్రరెడ్డికి వినతిపత్రం అందజేశారు.

భారీగా తరలిరండి

సికెడిన్నె : కడప మార్కెట్ యార్డులో జరిగే ప్రమాణస్వీకారానికి మండలం నుంచి భారీ సంఖ్యలో తరలిరావాలని మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ గంధం మోహన్‌బాబు తెలిపారు. ప్రమాణ స్వీకారం మధ్యహ్నం 3 గంటలకు జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.

మండలానికి చెందిన రాజారావు, రామునాయక్‌లు మార్కెట్ యార్డు డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేస్తామన్నారు. కనుక మండలం నుంచి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

మట్కాపై ఉక్కుపాదం మోపుతాం : డీఎస్పీ

వల్లూరు: అసాంఘీక కార్యకలాపాల్లో యువత మట్కాపై మోజు పెరిగి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని దానిని అరికట్టేందుకు చర్యలను తీసుకుంటున్నామని కడప సబ్ డివిజనల్ అధికారి షేక్‌మాసూమ్‌బాష అన్నారు. మంగళవారం వల్లూరు పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం సీఐ హేమసుందర్‌రావుతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని డిపార్టు మెంట్లను కలుపుకొని సమన్వయంగా మట్కాను నిర్మూలించేందుకు ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం ఎస్పీ బాబూజీ ఆధ్వర్యంలో ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మట్కా నిర్వహకులను గుర్తించి వారికి జీవనభృతి కోసం వివిధ మార్గాలను సూచిస్తామన్నారు. త్వరలో జరుగబోవు వినాయకచవితి పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో చేసుకోవాలని సూచించారు. విగ్రహాల ఏర్పాటు కోసం అనుమతిని తప్పని సరిగా తీసుకోవాలన్నారు. ఎస్సై భాస్కర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : అసాంఘీక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, నోట్ల మార్పిడికి, గ్యాబ్లింగ్, ఎర్రచందనం అక్రమ రవాణా, బెల్టుషాపుల నిర్వహణలో పోలీసు సిబ్బంది పాత్ర వున్న సిబ్బందిపై చర్యలు తప్పవని కడప డీఎస్పీ మాసూమ్‌బాష తెలిపారు. మంగళవారం డీఎస్పీ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బంది పలు సూచనలు తెలియజేశారు. ఈ సమావేశంలో కడప రూరల్ సీఐ హేమసుందర్‌రావు, ఎస్సై రోషన్‌లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సెంటర్లను తనిఖీ చేసిన తహసీల్దార్

కమలాపురం రూరల్ : మండల పరిధిలోని పెద్దచెప్పలి, జంగంపల్లె అంగన్‌వాడీ సెంటర్‌లను తహసీల్దార్ రామ్మోహన్ మంగళవారం తనిఖీ చేశారు. అ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంగన్‌వాడీ సెంటర్లను పరిశీలించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్న అమృత హస్తం కార్యక్రమం అమలు తీరు పరిశీలించామని గర్భవతులకు, బాలింతలకు అందజేస్తున్న పౌష్టికాహారం, పాలు, భోజనం పరిశీలించామని తెలిపారు.

గురువులకు సన్మానం

కమలాపురం రూరల్ : మండల పరిధి పెద్దచెప్పలి పాఠశాలలో పని చేస్తూ బదిలీ అయిన ఐదుమంది గురువులకు సన్మాన కార్యక్రమం ఎంఈవో ఇబ్రహీం హెచ్‌ఎం జాఫర్ ఉపాధ్యాయుల బృందం కలిసి నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ ప్రభుత్వ సర్వీసులో చేరిన తరువాత బదిలీ సర్వసాధారణమన్నారు. ఈ పాఠశాల నుంచి ప్రధానోపాధ్యాయుడుగా పని చేస్తూ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, రామాజంనేయులు, భాస్కర్‌రెడ్డి, శివకుమార్, నాగమునయ్య, పీఈటీ వెంకటసుబ్బన్న, పీడీ ఉమేష్‌లు బదిలీ అయ్యారని వారిని సన్మానించడం అందరి బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలంపై అనుబంధ పత్రం పొందవచ్చు

చెన్నూరు : ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎంఎస్ 135 కింద వంద చదరపు గజాల ఇంటి స్థలాలు అనుభవంలో వుంచుకున్న వ్యక్తులకు ప్రభుత్వం ద్వారా అనుబంధ పత్రాలను ప్రొఫెసర్ సర్టిఫికెట్లు పొందచవ్చని తహసీల్దార్ సత్యానందం తెలిపారు. ఈ మేరకు తహసీల్దార్ మంగళవారం మాట్లాడుతూ ఇంటి స్థలాలున్న వ్యక్తులు అందుకు సంబంధించిన ఎలాంటి పత్రాలున్నా వాటిని మీ సేవా ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. గ్రామనత్తం వున్న వ్యక్తులు లే అవుట్ లేని కాలని వాసులు ఎ లాంటి ఆధారపత్రం లేనివారైనా సరే స్థానిక గల పంచాయతీ రెవెల్యూషన్ తీసుకుని అప్లై చేస్తే రెవెన్యూ లాగింగ్‌లోకి వస్తుందన్నారు. తదనంతరం ఇంటిపై అనుబంధ పత్రం పొందవచ్చన్నారు.

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్



భవిత విద్యార్థులకు వ్యాక్సిన్ ఇస్తున్న వైద్య సిబ్బంది

చెన్నూరు : స్థానిక బస్టాండు వద్ద ప్రాథమిక పాఠశాలలోని భవిత కేంద్ర విద్యార్థులకు సీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సిన్ వేయడం జరిగింది. మానసిక, శారీరక పరిస్థితి సరిగా లేని విద్యార్థులు భవిష్యత్తులో మీజిల్స్, రూబెల్లా వ్యాధుల పడకుండా వుండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని వైద్యాధికారి అన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో భాగ్యమ్మ, హెల్త్ ఎడ్యూకేటర్ కె.జయరామ్, హెల్త్ సూపర్‌వైజర్ రామాంజులరెడ్డి, నిర్మల మాధవీలత, ఐఈఆర్‌టీ సుభద్ర, ప్రధానోపాధ్యాయుడు జగన్నాధం, వనజ సుబ్బరాయుడు, షబానా, సుబ్బలక్ష్మి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

సికెదిన్నె : మండలంలోని బుగ్గిలేటిపల్లె సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నాగరాజు నాయక్ అనే వ్యక్తికి గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. రామాపురం మండలం చాగంగట్టుపల్లెకు చెందిన నాగరాజు తన సొంత పని నిమిత్తం ఆర్‌టీవో కార్యాలయం వద్దకు వస్తుండగా తన ద్విచక్రవాహనాన్ని కారు ఢీ కొనడంతో ప్రమాదం జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో నాగరాజు తలకు గాయం కావడంతో చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సికెదిన్నె పోలీసులు తెలిపారు.

సినిమాగైడ్

కమలాపురం	
ప్రదీప్	: ఫిదా
చెన్నూరు	
కృష్ణ	: నిన్ను కోరి

పాల దిగుబడికి పచ్చిమేత ఎంతో అవసరం



పశుగ్రాస క్షేత్రాలను పరిశీలిస్తున్న అధికారులు

వల్లూరు : పశువులకు పచ్చిమేత అయితే ఎంతో మంచిదని పాలను కూడా పశులు సమృద్ధిగా అందజేస్తాయని పశువర్ధకశాఖ ఉపసంచాలకులు కడప డివిజన్ డాక్టర్ లక్ష్మీదేవి అన్నారు. మంగళవారం మండలంలో ఉపాధి కింద సాగు చేసిన పశుగ్రాస క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో మాట్లాడుతూ పశుగ్రాస క్షేత్రాలు వలన రైతులు రుణాలను తీసుకుని పశువుల మేతను పండించుకోవచ్చన్నారు. తద్వారా తమ పశువులకు తమ ద్వారానే మేత ఇచ్చి పాడిని అభివృద్ధి పరుచుకుని లాభాలతో ఆదాయాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. సి.కొత్తపల్లె, లింగాయపల్లెలో సాగు చేసిన ఉపాధి కింద సాగు చేసిన పశుగ్రాస క్షేత్రాలను అలాగే వల్లూరులో ఊరూరా పశుగ్రాస క్షేత్రాలను పరిశీలించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో సాంబశివారెడ్డి, డాక్టర్ శిరీషా ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబోవు పశువైద్యశాలకు సంబంధించిన భూమిని పరిశీలించారు. వీరి వెంట టెక్నికల్ మానిటరింగ్ అంకాల్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యంపై ట్రాన్స్‌కో దాడులు

● 63 మందిపై కేసులు ● రూ. 81 వేల జరిమానా

చెన్నూరు : మండలంలో విద్యుత్ అక్రమ చౌర్యంపై ట్రాన్స్‌కో టాస్క్‌ఫోర్సు అధికారులు దాడులు చేశారు. తిరుపతి టాస్క్‌ఫోర్స్ డీఈ జి.జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో చేసిన దాడుల్లో 63 మందిపై కేసులు నమోదు చేయడంతో పాటు వారి వద్ద నుంచి 81 వేల రూపాయలు మేర జరిమానా వేసి వసూలు చేసినట్లు డీఈ తెలిపారు. కేసులు నమోదైన వారిలో మీటరు వుండి అక్రమంగా విద్యుత్ వాడిన వారు 33 మంది మీటరు లేకుండా అక్రమంగా విద్యుత్ వాడిన వారు 22 మంది అధికలోడ్ వాడుకుంటున్న వారు 8 మంది వున్నట్లు డీఈ తెలిపారు. ఈ దాడులలో ఎడీఈ మురళీధర్‌రెడ్డి, ఎఈ ఈశ్వర్‌తోపాటు ఎడీఈ, ఎఈఈలతో పాటు మొత్తం 33 మంది సిబ్బంది పాల్గొన్నారు.

10న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు రుణాలకై ఇంటర్వ్యూలు

చెన్నూరు : కాపు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రుణాల కోసం మండల వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 10వ తేది గురువారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మహబూబ్‌బీ తెలిపారు. ఇంటర్వ్యూలకు వచ్చే దరఖాస్తుదారులు తమ వెంటన ఒరిజినల్ ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, కుల ధృవీకరణ పత్రాలు, పుట్టిన తేదీ, విద్యార్హత ధృవీకణ పత్రాలు తప్పక తీసుకు రావాలని తెలిపారు. చెన్నూరు ఎస్‌బీఐ, ఏపీజీబీ, రామనపల్లె, ఏపీజీబీలకు సంబంధించి మొత్తం 341 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో తెలిపారు.

పిడుగులతో తస్మాత్ జాగ్రత్త

వల్లూరు : ఇది వర్షా కాలం కావడంతో వర్షాలు అధికంగా కురుస్తూ పిడుగులు పడే అవకాశం ఉంటుందని కావున ప్రతి ఒక్కరూ జాగ్రత్తతో ఉండాలి. పిడుగుపాటు చాలా ప్రమాదకరంగా ఉంటుందని ఒక్కొక్క సారి ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉంది. మెరుపులతో కూడిన వర్షాలు పడేసమయంలో పిడుగులు పడే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటుంది. వర్షం కురుస్తున్న సమయంలో అత్యంత శక్తిపరమైన విద్యుత్ తరంగాలు నేలకు తాకు తుంది. దీన్నే పిడుగు పడిందంటారు. భవనాల పైన నిర్మాణుష ప్రాంతంలో ఉన్న చెట్లపైన దీని ప్రభావం అధికంగా ఉంటుంది. ఒక వేళ పిడుగు సమయంలో విద్యుత్ ప్రభావం మనిషి శరీరం ద్వారా నేలకు తాకితే ప్రాణం పోయే అవకాశం మెండుగా ఉంటుంది. మనిషి సమీపంలో పిడుగు పడితే శరీరంలో అవయవాలు దెబ్బతింటాయి. పిడుగుపాటుకు గురైన వ్యక్తి తక్షణమే సంబంధించిన దుస్తులను వదులు చేయాలి. గాలి సోకేలా చేయాలి. తక్షణం వైద్యున్ని సంప్రదించాలి. పెద్ద శబ్దాలతో ఉరుములు ఉరిమే సమయంలో సెల్‌ఫోన్‌లను దూరంగా ఉంచాలి. వాహనాల్లో వెళ్ళే వారు పిడుగులు పడే శబ్దాన్ని గమనించి సురక్షిత ప్రాంతంలో తమ వాహనాలను నిలపాలి.